# కంటి వెలుగు దేశానికే వెలుగు




**ఉమ్మడి జిల్లాలో 22 లక్షల మందికి పరీక్షలు లక్ష్యం**

**రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి**

నల్లగొండ వార్త

నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

శుక్రవారం 20, జనవరి 2023 | 16 పేజీలు



## పింఛన్ తీసుకుంటున్న భర్త మరణిస్తే.. జీవిత భాగస్వామికి ఆసరా





**15 రోజుల్లో ప్రక్రియ పూర్తికి ఆదేశాలు ఉత్తర్వులు జారీ**

నడిగూడెం, ప్రభాతవార్త

ఎంతో మంది వృద్ధులు పనులకు వెళ్లే శక్తి లేక ఇళ్ల వద్దనే కాలక్షేపం చేస్తున్నారు. రామా కృష్ణా అంటూ ఉన్న దాంట్లోనే కాలం వెళ్లదీస్తున్నారు. ఆదాయ వనరులు లేని నిరుపేద వృద్ధులకు ఆసరా పెన్షన్లు కొంత మేరకు ఉపశమనం కల్పించాయి. రాష్ట్రంలో ఇప్పటికే వేలాది మంది వృద్ధులు వృద్ధాప్య పెన్షన్లు పొందుతున్నారు. ప్రభుత్వం మరికొంత మంది వృద్ధులకు ఆసరా కల్పించాలనే ఉద్దేశ్యంతో 57 సంవత్సరాలు నిండిన వారికి కూడా వృద్ధాప్య పెన్షన్లు మంజూరు చేసి నెలవారీగా చెల్లిస్తుంది. పింఛన్లు కూడా పెంచడంతో అర్హులంతా దరఖాస్తులు చేసుకున్నారు. ప్రభుత్వం పింఛన్లు మంజూరు చేయడంతో కొంత మేరకు ఆసరా కలుగుతుంది. ఈ నేపథ్యంలో తెలంగాణ ప్రభుత్వం

2 లో..

**తెలంగాణ ప్రభుత్వం మరో అడుగు ముందుకేసి వృద్ధాప్య పెన్షన్ పొందుతున్న కుటుంబ యజమాని మృతి చెందితే భార్యకు పెన్షన్ ఇవ్వాలని ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో పెద్ద దిక్కుకోల్పోయిన కుటుంబానికి కొంత ఆసరా కలుగనుంది. 2023, జనవరి నెల నుండి జీవిత భాగస్వామికి ఆసరా ఫించన్ చెల్లింపు వర్తిస్తుందని సదరు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్‌లు, జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ నుండి ఆయా మండల పరిషత్ అభివృద్ధి అధికారులకు ఉత్తర్వులు జారీ అయ్యాయి.**



2 లో..

## బిజెపి మళ్లీ అధికారంలోకి వస్తే రావణ కాష్టమే

**సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం**

మునగాల, జనవరి 19 ప్రభాతవార్త

కేంద్రంలో, రాష్ట్రంలో బిజెపి అధికారంలోకి వస్తే రావణ కాష్టమేనని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం హెచ్చరించారు. గురువారం సీపీఎం సీనియర్ నాయకులు ఉప్పుల కాంతారెడ్డి సంస్మరణ సభకు విచ్చేసిన సందర్భంగా ఆయన దేవరం వెంకటరెడ్డి నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కేంద్రంలోని బిజెపి మత విద్వేషాలను రెచ్చగొడుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. మతాల మధ్య ఘర్షణలను పెంచుతుందని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం ప్రజా సమస్యలను విస్మరిస్తుందని దుయ్యబట్టారు. విద్యుత్ వినియోగదారులపై నెల నెలా యూనిట్‌కు 30 పైసలు పెంచి చార్జీలు పెంచి భారాలు మోపాలని చూస్తుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వానికి ఎలక్ట్రిసిటీ చట్టం ప్రకారం విద్యుత్ చార్జీలు పెంచే అధికారం లేదన్నారు. ఇప్పటికే పెట్రోల్, డీజిల్‌పై ధరలు పెంచి ప్రజల నడ్డి విరిచిందని గుర్తు చేశారు. అంతర్జాతీయ మార్కెట్‌లో ఆయిల్ ధరలు తక్కువగా ఉన్నా పలుమార్లు ఆయిల్ రేట్లను పెంచడం దారుణమన్నారు. ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేసిందని ఆరోపించారు. ప్రతిపక్షాలు అధికారంలో

## తెలంగాణ రాష్ట్రం దేశానికి ఆదర్శం



**విద్య, వైద్య రంగాల్లో గణనీయమైన అభివృద్ధి**

**శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి**

2 లో..

వేముపల్లి, జనవరి 19 ప్రభాతవార్త:

**తెలంగాణ రాష్ట్ర సారధి ముఖ్యమంత్రి కెసిఆర్ నాయకత్వంలో విద్య, వైద్య రంగాల్లో రాష్ట్ర ప్రభుత్వం గణనీయమైన అభివృద్ధిని సాధించి భారతదేశానికి ఆదర్శంగా నిలుస్తుందని తెలంగాణ శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రెండవ విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని గురువారం వేములపల్లి మండల కేంద్రంలోని రైతు వేదికలో మిర్యాలగూడ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావుతో కలిసి ప్రారంభించారు.**

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అందత్వాన్ని నివారించి అందరికి కంటి వెలుగు అందించాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి కెసిఆర్ కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర విభజన అనంతరం ఉమ్మడి



2లో...

## కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలి

**జిల్లా కలెక్టర్ వినయ్‌కృష్ణారెడ్డి**

కట్టంగూర్, జనవరి 19 ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రెండో విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ టి.వినయ్‌కృష్ణారెడ్డి కోరారు. గురువారం కట్టంగూరు గ్రామపంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు శిబిరాన్ని కలెక్టర్‌తోపాటు డిఆర్డిఏ పి.డి కాళిందిని,

## పింఛన్ తీసుకుంటున్న భర్త మరణిస్తే జీవిత భాగస్వామికి ఆసరా

(మొదటి పేజీ తరువాయి..)

మరో అడుగు ముందుకేసి వృద్ధాప్య పెన్షన్ పొందుతున్న కుటుంబ యజమాని మృతి చెందితే భార్యకు పెన్షన్ ఇవ్వాలని ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో పెద్ద దిక్కు కోల్పోయిన కుటుంబానికి కొంత ఆసరా కలుగనుంది. 2023, జనవరి నెల నుండి జీవిత భాగస్వామికి ఆసరా ఫించన్ చెల్లింపు వర్తిస్తుం దని సదరు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్‌లు, జిల్లా గ్రామీణా భివృద్ధి శాఖ నుండి ఆయా మండల పరిషత్ అభివృద్ధి అధికారులకు ఉత్తర్వులు జారీ అయ్యాయి. కేవలం వృద్ధాప్య పెన్షన్ పొందుతున్న కుటుంబ యజమాని మృతి చెందితే జీవిత భాగస్వామికి మాత్రమే ఈ వెసులుబాటు కల్పించారు. వృద్ధాప్య పెన్షన్ పొందుతున్న కుటుంబ యజమాని మృతి చెందితే వివరాలు 15 రోజుల్లోనే పోర్టల్‌లో పంచాయతీ కార్యదర్శులు నమోదు చేయాల్సి ఉంటుంది. జీవిత భాగస్వామికి పెన్షన్ మంజూరు కావాలంటే మృతి చెందిన కుటుంబ యజమాని మరణ ధృవీకరణ పత్రం, ఆధార్ కార్డు, ధరఖాస్తు ఫారాలకు జత చేసి కార్యదర్శికి అందజేయాలి. మున్సిపాలిటీల్లో అయితే బిల్ కలెక్టర్‌కు ఇవ్వాల్సి ఉంటుంది. అనంతరం సదరు ధరఖాస్తు ఫారాలను జిల్లా కలెక్టర్‌ల ఆమోదానికి పంపుతారు. ఈ ప్రక్రియను 15 రోజుల్లో పూర్తిగా వించాలని ఈ ఏడాది జనవరి నుండి పూర్థి స్థాయిలో అమలు జరిగేలా చర్యలు తీసుకోవాలని మండల పరిషత్ అభివృద్ధి అధికారులను ఆదేశిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఇదిలా ఉండగా గతంలో రూ. 75 ఉన్న పెన్షన్ తరువాత రూ. 200లకు పెంచారు. ప్రస్తుతం తెలంగాణ ప్రభుత్వం రూ. 2016 వృద్ధాప్య పెన్షన్ చెల్లిస్తుంది. వితంతువులకు నెలకు రూ. 2016, వికలాంగులకు రూ. 3016 చెల్లిస్తున్న సంగతి తెలిసిందే. వీరితో పాటు చేనేత, కల్లుగీత కార్మికులు, ఒంటరి మహిళలకు కూడా ఆసరా పథకం కింద ఫించన్లను తీసుకుంటున్నారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా ప్రభుత్వం ఫించన్లను కూడా పెంచుతూ వస్తుంది. కేవలం వృద్ధాప్య పెన్షన్ పొందుతూ మృతి చెందిన కుటుంబ యజమాని జీవిత భాగస్వామికి పెన్షన్ మంజూరు చేసేలా ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడం పట్ల వెంటనే ఆసరా పెన్షన్ జీవిత భాగస్వామికి కలగనుంది. గతంలో వితంతు పెన్షన్ పొందాలంటే జాప్యం జరిగేది. ప్రభుత్వం మంజూరు చేసినప్పుడే తీసుకోవాల్సి వచ్చేది. ప్రస్తుతం జాప్యం లేకుండా భర్త మృతి చెందిన పక్షం రోజుల్లోనే ప్రక్రియను పూర్తి చేసి ఆసరా పొందే అవకాశం ఉంటుంది.

## తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన కంటి వెలుగు దేశానికే వెలుగు

### ఉమ్మడి జిల్లాలో 22 లక్షల మందికి పరీక్షలు లక్ష్యం

### రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి

**సూర్యాపేట, జిల్లా 19 ప్రభాతవార్త**

తెలంగాణలో కెసిఆర్ ప్రారంభించిన కంటి వెలుగు కార్యక్రమం దేశం మొత్తానికి వెలుగునిస్తుందని రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి అన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని కుడకుడలోని 1వ వార్డు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు రెండవ విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని ఆయన లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భౌతికంగా చూపు కోల్పోయిన వారికి తిరిగి చూపు ప్రసాదించడానికి చేపట్టిన కార్యక్రమమే కంటి వెలుగు అని అన్నారు. సాధారణంగా పని చేసుకునే వారు తమ చూపును నిర్లక్ష్యం చేస్తున్న నేపథ్యంలో ప్రభుత్వమే వారి వద్దకు వెళ్లి పరీక్షలు చేసి వారికి చూపును ఇవ్వాలనే ఆలోచనతో ముఖ్యమంత్రి కెసిఆర్ చేపట్టిన కార్యక్రమమే కంటి వెలుగు అన్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా 22 లక్షల మందికి పరీక్షలు నిర్వహించనున్నట్లు తెలిపారు. జిల్లా కలెక్టర్ పాటిల్ హేమంత్ కేశవ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన కంటి వెలుగు కార్యక్రమం ద్వారా ఎన్నో కుటుంబాల్లో వెలుగులు నింపనుందన్నారు. జిల్లాలో 616 క్యాంపులను ఏర్పాటు చేసి 50 టీమ్‌లతో వంద రోజుల్లో కంటి వెలుగు కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు. కార్యక్రమాన్ని జిల్లా ప్రజలంతా సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో రాజ్యసభ సభ్యులు బడుగుల లింగయ్యయాదవ్, మున్సిపల్ చైర్‌పర్సన్ పెరుమాళ్ల అన్నపూర్ణ, వైస్ చైర్మన్ పుట్ట కిషోర్, డిఎంహెచ్‌వో డాక్టర్ కోట చలం, ఆర్డీవో రాజేంద్రకుమార్, డిఎస్పీ నాగభూషణం, డిప్యూటీ డిఎంహెచ్‌వో డాక్టర్ హర్షవర్ధన్, వార్డు కౌన్సిలర్ పద్మ, వైద్య సిబ్బంది, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

# మునగాల పరగణా పోరాట వీరుడు కాంతారెడ్డి





### : మంత్రి జగదీష్‌రెడ్డి

**మునగాల, జనవరి 19 ప్రభాతవార్త**

మునగాల పరగణా పోరాట వీరుడు, తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధుడు దివంగత ఉప్పుల కాంతారెడ్డి అని తెలంగాణ రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి అన్నారు. గురవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన కాంతారెడ్డి సంస్మరణ సభలో ఆయన పాల్గొని మాట్లాడారు. ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కమ్యూనిస్టు యోధుడు, కురువృద్ధుడు ఉప్పుల కాంతారెడ్డి మరణం మండల ప్రజలకు, సిపిఎం పార్టీకి తీరని లోటన్నారు. ఈ కార్యక్రమంలో రాజ్యసభ సభ్యులు బడుగుల లింగయ్యయాదవ్, ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్, ఒంటెద్దు నర్సింహారెడ్డి, జూలూరి గౌరీశంకర్, కందిబండ సత్యనారాయణ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. నల్లగొండ పార్లమెంట్ సభ్యులు నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి మండలంలో లిఫ్టు ఇరిగేషన్ నిర్మాణానికి ఉప్పుల కాంతారెడ్డి అందించిన సహకారం మరువలేనిదన్నారు. ప్రజా సమస్యల పరిష్కారంలో ఆయన ఎల్లప్పుడూ ముందుండేవాడన్నారు. ప్రస్తుతం మండలంలో ఉన్న లిఫ్టు ఇరిగేషన్ పథకాలన్నీ తాను ఎమ్మెల్యేగా, మంత్రిగా ఉన్న హయాంలో నిర్మించినవేనన్నారు. అదే విధంగా సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం మాట్లాడుతూ ఎర్ర జెండా ఉద్యమాలతోనే పేద ప్రజలకు న్యాయం జరుగుతుందన్నారు. కమ్యూనిస్టు దేశాల్లో ప్రజలకు ఉపాధి అవకాశాలు మెండుగా ఉన్నాయన్నారు. కాంతారెడ్డి ఆశయాలు, ఆదర్శాలు ముందుకు తీసుకెళ్లేందుకు ప్రతి ఒక్కరు సైనికుల్లా కృషి చేయాలన్నారు. మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి మాట్లాడుతూ కమ్యూనిస్టు పార్టీలో గొప్ప నాయకుడిగా ఎదిగిన ఉప్పుల కాంతారెడ్డితో కలిసి పనిచేసే అవకాశం తనకు లభించిందన్నారు. ఆదర్శ కమ్యూనిస్టుగా ఆయన గుర్తింపు తెచ్చుకున్నారన్నారు. మునగాల పరగణాలోని అమరవీరుల కుటుంబాలకు ఆదయన వెన్నుదన్నుగా నిలిచారన్నారు. దేవరం వెంకటరెడ్డి అధ్యక్షతన నిర్వహించిన సంస్మరణలో నాయకులు మెదరమెట్ల వెంకటేశ్వరరావు, కోట గోపి, రవినాయక్, పల్లె వెంకటరెడ్డి, ముత్యాలు, దుగ్గి బ్రహ్మం, నాగారపు పాండు, ముల్కలపల్లి రాములు, చందా చంద్రయ్య, స్టాలిన్‌రెడ్డి, జుట్టుకొండ బసవయ్య, బెల్లంకొండ వెంకటేశ్వర్లు, అందె సత్యం, బంగారు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్రం దేశానికి ఆదర్శం

(మొదటి పేజీ తరువాయి..)

నల్లగొండ జిల్లాలో మూడు మెడికల్ కళాశాలలు ఏర్పాటు చేయగా మరో ఏడు కళాశాలలు త్వరలోనే ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. వైద్యరంగంతో పాటు విద్యకు ప్రాధాన్యత కల్పిస్తూ ఒక వెయ్యి రెసిడెన్షియల్ పాఠశాలను ఏర్పాటు చేసిన ఘనత తెలంగాణ ప్రభుత్వానికే దక్కిందన్నారు. కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ వినియోగించుకుని విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు మాట్లాడుతూ నియోజకవర్గ పరిధిలో 28 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను ఏర్పాటు చేసి 27మంది వైద్యులను నియామకం చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆగ్రోస్ డెవలప్‌మెంట్ చైర్మన్ తిప్పన విజయసింహారెడ్డి, జాయింట్ కలెక్టర్ ఖుష్బూ, డిప్యూటి డిఎంహెచ్‌ఓ డా.కేస రవి, ఎంపిపి పుట్టల సునీత, జడ్పీటిసి ఇరుగు మంగమ్మ, వైస్ ఎంపిపి పాదూరు గోవర్ధని, ఎంపిడిఓ అజ్మీరా దేవిక, మండల వైద్యాధికారి డా.సుచరిత, కంటి వెలుగు శిభిరం వైద్యబృందం డా.రోహిత్, శ్రీదేవి, పద్మ, శైలజ, దివ్యభారతితో పాటు స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి మళ్లీ అధికారంలోకి వస్తే రావణ కాష్టమే

(మొదటి పేజీ తరువాయి..)

ఉన్న రాష్ట్రాలు వివక్షకు గురవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. గవర్నర్ల వ్యవస్థ అధ్వాన్నంగా మారిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. గవర్నర్లు రోజు వారీ రాజకీయాల్లో జోక్య ం చేసుకోవడం విడ్డేరంగా ఉందన్నారు. గవర్నర్ల వ్యవస్థను తొలగించాలని సిపిఎం డిమాండ్ చేశారు. రాష్ట్రంలో ఉన్న 12 లక్షల ఎకరాల పోడు భూములకు పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారరు. పోడు రైతులకు ఫిబ్రవరి నెలలో పట్టాలందిస్తామని ప్రభుత్వం హామీ ఇచ్చిందన్నారు. ధరణిలో 9 లక్షల కేసులు పెండింగ్‌లో ఉన్నాయని గుర్తు చేశారు. జూలకంటి రంగారెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ఉమ్మడి నల్లగొండ జిల్లాకు ఇచ్చిన హామీలను అమలు చేయాలన్నారు. ఎడమ కాలువపై ఉన్న ఎత్తిపోతల పథకాలు నిర్లక్ష్యానికి గురవుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఎత్తిపోతల బాధ్యత ప్రభుత్వానిదేనని ముఖ్యమంత్రి ఇచ్చిన హామీని వెంటనే అమలు చేయాలన్నారు. జిల్లాలో అసంపూర్తిగా ఉన్న ప్రాజెక్టులను వెంటనే పూర్తి చేయాలన్నారు. ఈ సమావేశంలో మేదరమెట్ల వెంకటేశ్వరరావు, కోట గోపి, రవినాయక్, దేవరం వెంకటరెడ్డి, ముత్యాలు, పల్లె వెంకటరెడ్డి, ముల్కలపల్లి రాములు, కోట రమేష్, చందా చంద్రయ్య, స్టాలిన్‌రెడ్డి, సైదా, జుట్టుకొండ బసవయ్య, ఆరె రామకృష్ణారెడ్డి, బట్టుపల్లి సుందర్‌రావు, వట్టెపు సైదులు పాల్గొన్నారు.

## కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలి

(మొదటి పేజీ తరువాయి..)

డిఎంహెచ్ఓ కొండలరావులు వేర్వేరుగా పరిశీలించి మాట్లాడారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ శిబిరాల వద్ద ప్రజలకు మౌళిక వసతులు కల్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. కంటిచూపు సమస్యతో బాధపడేవారు పరీక్షలు చేయించుకుని ప్రబుత్వం అందించే ఉచిత కంటి అద్దాలను పొందవచ్చునని తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజల ఆరోగ్యంపై దృష్టి పెట్టిన ప్రభుత్వం ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందించాలనే లక్ష్యంతో అత్యాధునిక పరికరాలను సమకూర్చి మెరుగైన వైద్యం అందిస్తున్నారని, పేద వారు తమతమ పనులలో నిమగ్నమై తమ కంటి సమస్యలను పరిష్కరించుకోవడంలో నిర్లక్ష్యం వహిస్తున్న పరిస్థితి ని గమనించిన ప్రభుత్వం ప్రజలవద్దకే వెళ్లి కంటి పరీక్షలు నిర్వహించి వారి కంటి సమస్యలను పరిష్కరించడంతో పాటు అవసరమైన మందులు, కంటి అద్దాలు అందించాలనే ఉద్దేశ్యంతో కంటి వెలుగు కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందన్నారు. 100రోజులుపాటు నిర్వహించనున్న ఈ కంటివెలుగు కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అంతకుముందు కంటి వెలుగు కార్యక్రమాన్ని కట్టంగూర్ ఎంపిపి జెల్లా ముత్తిలింగయ్య, ఆయా గ్రామాలలో ప్రజాప్రతినిధులు ప్రారంభించారు. కార్యక్రమంలో జడ్పీటిసి తరాల బలరామ్,నకిరేకల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పోగుల నర్సింహ, వైస్ ఎంపిపి గడుసు కోటిరెడ్డి, స్థాని సర్పంచి చెనగోని సతీష్, మండల తహశీల్దార్ గుగులోతు దేశ్యా నాయక్, ఎంపీడీవో పోరెళ్ల సునీత, ఎంపీఓ మహ్మద్ అథర్ ఫర్వేజ్, మండల వైద్యాధికారి డాక్టర్ బి.శ్వేత, సిబ్బంది పాల్గొన్నారు.

## జిల్లా ఎస్పీ కార్యాలయాన్ని సందర్శించిన మల్టీ జోన్ I ఐజీ చంద్రశేఖర్‌రెడ్డి

### - జిల్లా పోలీసు అధికారులతో ఎస్పీ కార్యాలయంలో సమీక్ష

*కొత్తగూడెం క్రైం, జనవరి 19 - ప్రభాతవార్త:*



జిల్లా ఎస్పీ కార్యాలయాన్ని సందర్శించిన మల్టీ జోన్ 1 ఐజీ చంద్రశేఖర్‌రెడ్డి గురువారం జిల్లాలో పర్యటించారు. ముందుగా ఎస్పీ కార్యాలయానికి చేరుకున్న ఐజీపీని ఎస్పీ డాక్టర్ వినీత్ పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలికారు. అనంతరం జిల్లా సాయుధ దళ పోలీసలు చేత గౌరవ వందనాన్ని స్వీకరించారు. అనంతరం ఎస్పీ కార్యాలయాన్ని పరిశీలించి కాన్ఫరెన్స్ హాల్‌లో సీఐ, ఆపై స్థాయి అధికారులందరితో సమీక్షా సమావేశాన్ని నిర్వహించి జిల్లాలోని స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు. ఈ సమావేశంలో అడిషనల్ ఎస్పీ ఆపరేషన్స్ సాయిమనోహర్, భద్రాచల ంఎఎస్పీ రోహిత్‌రాజు, ఏఎస్పీ అక్షాంశ్ యాదవ్, కొత్తగూడెం డీఎస్పీ వెంకటేశ్వరబాబు, ఇల్లెందు డీఎస్పీ రమణమూర్తి, మణుగూరు డీఎస్పీ రాఘవేంద్రరావు, పాల్వంచ డీఎస్పీ సత్యనారాయణ, డీసీఆర్‌బీ డీఎస్పీ నందీరాం, ఏఆర్ డీఎస్పీ విజయ్‌బాబు, సీఐలు పాల్గొన్నారు.

## ఉత్సవ విగ్రహానికి రూ. 61 వేలు విరాళం

నడిగూడెం, జనవరి 19 (ప్రభాతవార్త)



మండలంలోని రత్నవరం గ్రామ హరిహర క్షేత్రంలో శివుడు ఉత్సవ విగ్రహ ఏర్పాటుకు దాత ముందుకు వచ్చి రూ. 61,116 విరాళంగా అందజేసి నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. కుక్కడపు ఉపేందర్ నాగజ్యోతి దంపతులు ఉత్సవ విగ్రహానికి విరాళం అందించారు. ఈ సందర్భంగా దాతలను ఆలయ కమిటీ సభ్యులు అభినందించారు. ఆలయ అభివృద్ధికి దాతలు ముందుకు వచ్చి సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో పోలంపల్లి వెంకటేశ్వర్లు, శ్రీరాంరెడ్డి, సోమా వీరయ్య, పసుపులేటి వినయవర్ధన్, కాసాని శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## గర్భకోశ వ్యాధుల నివారణ శిబిరం

నడిగూడెం, జనవరి 19 (ప్రభాతవార్త)



మండలంలోని రామాపురం గ్రామంలో పశు సంవర్ధకశాఖ ఆధ్వర్యంలో పశువులకు ఉచిత గర్భకోశ వ్యాధి నివారణ చికిత్స శిబిరాన్ని గురువారం సర్పంచ్ అనసూయమ్మ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామాల్లో నిర్వహించే శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. పశువులకు ఉచిత గర్భకోశ వ్యాధి నివారణ చికిత్సలు నిర్వహిస్తున్నందున రైతులు ముందుకు రావాలన్నారు. 171 పశువులకు చికిత్సలు చేశారు. ఈ కార్యక్రమంలో పశు వైద్యాధికారులు బి. అఖిల, ఎం. రవి కుమార్, హరిత, సిబ్బంది నర్సింహరావు, రాహుల్, కరుణాకర్‌రెడ్డి, రమణ, రామకృష్ణ, నర్సింహరావు, నరేష్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## పేదలకు ఇళ్ల స్థలాలు పంపిణీ చేయాలి

చిట్యాల రూరల్, జనవరి 19 (ప్రభాతవార్త)



నేరడ గ్రామంలో పెండింగ్‌లో ఉన్న ఇళ్ల స్థలాలను వెంటనే పంపిణీ చేయాలని కెవిపిఎస్ రాష్ట్ర కమిటీ సభ్యులు జిట్ట నగేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం మండలంలోని నేరడ గ్రామంలో ప్రజా సంఘాల సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. నిరుపేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వడానికి రైతుల నుండి భూములను ప్రభుత్వం కొనుగోలు చేసినా సమస్య పరిష్కారం కాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇళ్ల స్థలాల పంపిణీ కోసం పేదలు ఎన్ని పోరాటాలు, ఆందోళనలు చేసినా సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు పట్టించుకోకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. ఇళ్ల స్థలాలను పంపిణీ చేయకపోతే పేదలను సమీకరించి ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఐతరాజు నర్సింహ, జిట్ట సరోజ, కత్తుల లింగస్వామి, కల్లూరి కుమారస్వామి, కందగట్ల గణేష్, వడ్డెగాని మహేష్, కందుల అనిత, కల్లూరి రామానుజమ్మ, నర్సింహచారి, భిక్షం, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

# అంధత్వ రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దాలి: ఎమ్మెల్యే

నడిగూడెం, జనవరి 19 (ప్రభాతవార్త)

మండలంలోని వల్లాపురం గ్రామంలో గురువారం కంటి వెలుగు కార్యక్రమాన్ని కోదాడ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంధత్వ రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరు కంటి వెలుగు కార్యక్రమంలో భాగస్వామ్యం కావాలన్నారు. ఈ కార్యక్రమాన్ని 18 సంవత్సరాలు నిండిన వారంతా ఉపయోగించుకోవాలన్నారు. తెలంగాణ ప్రభుత్వం పల్లె దవాఖానాలు, బస్తీ దవాఖానాలు ఏర్పాటు చేసి వైద్య సేవలు ప్రతి ఒక్కరికీ అందుబాటులో ఉంచిందన్నారు. ఆరోగ్య రంగంలో విప్లవాత్మక మార్పులు తెస్తున్నట్లు పేర్కొన్నారు. కళ్లద్దాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి యాతాకుల జ్యోతి మధుబాబు, జడ్పీటీసి బాణాల కవిత నాగరాజు, సర్పంచ్ చంద్రయ్య, వైద్యాధికారులు కళ్యాణ్ చక్రవర్తి, లక్ష్మీప్రసన్న, అనిత, పరిశీలకులు వాసు, ఎంపీడీవో యర్రయ్య, ఎంపీవో లింగారెడ్డి, విజయ్‌కుమార్, మధుబాబు తదితరులు పాల్గొన్నారు.



## అంధత్వ రహిత తెలంగాణగా మార్చేందుకు సీఎం కెసిఆర్ కృషి

అనంతగిరి, జనవరి 19 (ప్రభాతవార్త)

తెలంగాణ రాష్ట్రాన్ని అంధత్వ రహిత తెలంగాణగా మార్చేందుకు ముఖ్యమంత్రి కెసిఆర్ విశేష కృషి చేస్తున్నారని ఎంపిపి చుండూరు వెంకటేశ్వర్లు అన్నారు. గురువారం మండల కేంద్రమైన అనంతగిరి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో, చనుపల్లి గ్రామంలో రెండవ విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రెండవ విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. 18 సంవత్సరాలు నిండిన వారంతా పరీక్షలు చేయించుకోవాలన్నారు. పరీక్షలు చేసిన వైద్యులు అవసరమైన వారికి ఉచితంగా మందులు, అద్దాలు పంపిణీ చేయడంతో పాటు అవసరమైన వారికి శస్త్ర చికిత్సలు సైతం చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ వేనేపల్లి వెంకటేశ్వరరావు, ఎంపిటిసి మాదాసు రాంబాబు, టీం స్పెషల్ ఆఫీసర్, డిఎల్‌పివో శ్రీరాములు, తహసీల్దార్ సంతోష్‌కిరణ్, ఎంపీడీవో జగదీష్‌కుమార్, వైద్యాధికారులు, సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.



## వీధి వ్యాపారస్తులకు సహకరించాలి

కోదాడ టౌన్, జనవరి 19 (ప్రభాతవార్త)



వీధి వ్యాపారస్తుల పట్ల పోలీసు వారు సహృదయంతో సహకరించాలని టిఆర్ఎస్‌కెవి జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ నయీం కోరారు. కోదాడ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌కు నూతనంగా వచ్చిన ఎస్ఐ రాంబాబుగౌడ్‌ను మర్యాద పూర్వకంగా కలిసి శాలువా, పూలబొకే అందించి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పండ్ల వ్యాపారస్తులంతా దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న వారేనని, వారి పట్ల దయాగుణంతో అర్థం చేసు కుని వీధి వ్యాపారస్తులకు సహకరించాలని కోరారు. అనంతరం ట్రాఫిక్ ఎస్ఐ రాంబాబు మాట్లాడుతూ ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా వ్యాపారాలు నిర్వహించుకోవాలని సూచించారు. రోడ్డుపైకి వచ్చి ట్రాఫిక్‌కు అంతరాయం కలిగించే వారి పట్ల కఠినంగా వ్యవహరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పండ్ల వ్యాపారస్తుల సంఘం కార్యదర్శి షేక్ బాబు, కోశాధికారి బషీర్, శేషు, ఉపాధ్యక్షులు సలీమా, మున్ని, కరుణ, నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

## భాదిత కుటుంబానికి ఆర్థిక సహాయం

అనంతగిరి, జనవరి 19 (ప్రభాతవార్త)



మండల పరిధిలోని చనుపల్లి గ్రామానికి చెందిన చెన్నకేశ సైదులు యాదవ్ మృతి చెందడంతో విషయాన్ని తెలుసుకున్న తెలంగాణ బీసీ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మల్లెబోయిన అంజి యాదవ్ గురువారం భాదిత కుటుంబాన్ని పరామర్శించి రూ. 5 వేలు ఆర్థిక సహాయం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సైదులు యాదవ్ మరణం బాధాకరమని, ఆయన మృతి కుటుంబానికి తీరని లోటన్నారు. నిరుపేద కుటుంబాన్ని ఆదుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులను పరామర్శించి మనోధైర్యం కల్పించారు. భాదిత కుటుంబానికి అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కతిమాల వెంకన్న, చింత కుంట సతీష్, మల్లేష్, నవీన్, ఏలేటి వెంకటేశ్వర్లరెడ్డి, సోమిరెడ్డి కొండారెడ్డి, దామోదరరెడ్డి, గోపాల్‌రెడ్డి, వీరప్రసాద్, రమేష్, లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఆడపిల్లలకు అండగా ఉందాం

చిట్యాల రూరల్, జనవరి 19 (ప్రభాతవార్త)

ఆడపిల్లలపై చిన్న చూపు వద్దని, వారికి అండగా ఉందామని సర్పంచ్ బుర్రి రవీందర్‌రెడ్డి పిలుపునిచ్చారు. మండలంలోని వట్టిమర్తి గ్రామంలో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన బేటీ బచావో - బేటీ పడావో కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆడపిల్లలను పుట్టనిద్దాం, ఎదగనిద్దాం, చదవనిద్దాం అనే అంశంపై తల్లిదండ్రులు, చిన్నారులు, గ్రామస్తులకు నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఆడపిల్లలపై ఇప్పటికీ వివక్ష కొనసాగుతుందని, అవకాశాలు కల్పిస్తే అన్ని రంగాల్లో రాణించగలరని తెలిపారు. పుట్టబోయేది ఆడపిల్ల అని తెలిస్తే చాలు కడుపులోనే చంపేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆడపిల్లలపై గుడ్ టచ్ - బ్యాడ్ టచ్ గురించి కుటుంబ సభ్యులు, ఇతరులు ఎవరైనా ముట్టుకునే విధానాన్ని గమనించి అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని అంగన్‌వాడీ సిబ్బంది వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ చైల్డ్ ప్రొటెక్షన్ కమిటీ సభ్యులు, ఉపసర్పంచ్ సాగర్ల నరేష్ యాదవ్, కార్యదర్శి ఉప్పునూతల నర్సింహ, ఎఎన్ఎం నాగరాణి, అంగన్‌వాడీ టీచర్లు ఇందిర, అరుణ తదితరులు పాల్గొన్నారు.



## అంధత్వ నివారణే ప్రభుత్వ లక్ష్యం

*చిట్యాల రూరల్, జనవరి 19 ప్రభాతవార్త*



తెలంగాణలో అంధత్వాన్ని నివారించడమే ప్రభుత్వ సంకల్పమని చిట్యాల ఎంపిపి కొలను సునీత వెంకటేష్‌గౌడ్ తెలిపారు. మండలంలోని వెలిమినేడు గ్రామంలోని పంచాయితీ కార్యాలయంలో గురువారం రాష్ట్ర ప్రభుత్వం ప్రతి ష్టాత్మకంగా చేపట్టిన కంటి వెలుగు కార్యక్రమాన్ని ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె కంటి పరీక్షలు చేయించుకుని మాట్లాడుతూ జ్ఞానేంద్రి యాలలో కళ్లు ప్రధానమైనవని పేర్కొన్నారు. అంతటి ముఖ్యమైన కళ్లు జాగ్రత్తగా ఉండడం కోసం రాష్ట్ర ప్రభుత్వం కంటి వెలుగు కార్యక్రమాన్ని నిర్వ హిస్తుందని, ఈ శిబిరాలలో ప్రతి ఒక్కరు కంటి పరీక్షలు చేయించు కోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ దేశబోయిన మల్లమ్మ పాపయ్య, ఎంపిటిసి సభ్యులు దేశబోయిన స్వరూపా నర్సింహ, దేవరపల్లి సత్తిరెడ్డి, ఎంపీవో పద్మ, ఉపసర్పంచ్ మహంకాళి మచ్చేందర్, వైద్యాధికారి ఉబ్బు నర్సింహ, ప్రజాప్రతినిధులు, నాయకులు, అధికారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## పంటలను రక్షించుకోవాలి

*నాంపల్లి, జనవరి 19 ప్రభాతవార్త*



వేసవి కాలంలో వరి పంటలను చలి నుండి కాపాడుకోవడానికి పలు జాగ్రత్తలు పాటించాలని మునుగోడు డివిజన్ వ్యవసాయశాఖ ఎడి ఎల్లయ్య రైతులకు సూచించారు. గురువారం నాంపల్లిలో వేసవి కాలంలో వేసి వరి పంట లను పరిశీలించి మాట్లాడారు. చలి తీవ్రతతో వరి నారు, ఆకులు ఎర్ర పడితే నీటిని మొత్తం తీసేసి కొత్తగా నీటిని పెట్టి ఫార్మాలా - 4 మందును రెండు గ్రాములు లీటర్ నీటిలో కలిపి పిచికారీ చేయాలన్నారు. ప్రతి రైతు వేసవిలో వేసిన పంటలను వ్యవసాయ విస్తరణాధికారి వద్ద నమోదు చేసు కోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎఈవోలు సాయికుమార్, అనూష, రైతు లు నీలకంఠం వెంకటయ్య, వడకొండ జంగయ్య తదితరులు పాల్గొన్నారు.

## కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలి

*నాంపల్లి, జనవరి 19 ప్రభాతవార్త*



రాష్ట్ర ప్రభుత వ్ం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపిపి ఏడుదొడ్ల శ్వేతా రవీందర్‌రెడ్డి, జడ్పీటీసి ఎలుగోటి వెంకటేశ్వరరెడ్డిలు పేర్కొన్నారు. గురువారం మండల కేంద్రంలోని గ్రామపంచాయితీ ఆవరణలో కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. పేద ప్రజలు కంటి పరీక్షల కొరకు ప్రైవేట్ ఆసుపత్రులకు వెళ్లకుండా పల్లెల్లోనే వైద్యం అందించే దిశగా ప్రభుత్వం ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కుంభం విజయ, తహసీల్దార్ ఎల్‌బి శాస్త్రి, ఎ ంపిడివో శేషుకుమార్, వైద్యాధికారి ఇక్బాల్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## రాములమ్మకు ప్రముఖుల ఘన నివాళి

*చిట్యాల రూరల్, జనవరి 19 ప్రభాతవార్త*



మండలంలోని వట్టిమర్తి గ్రామానికి చెందిన మాజీ సింగిల్‌విండో చైర్మన్ నర్రా మోహన్‌రెడ్డి మాతృమూర్తి నర్రా రాములమ్మ ప్రధమ వర్ధంతిని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, నల్లగొండ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి, నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే వేముల వీరేశం, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కంచర్ల కృష్ణారెడ్డిలు వేర్వేరుగా గ్రామంలోని రాములమ్మ నివాసానికి వెళ్లి చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు. వారి వెంట జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ రేగట్టె మల్లిఖార్జున్‌రెడ్డి, సర్పంచ్ బుర్రి రవీందర్‌రెడ్డి, ఉపసర్పంచ్ సాగర్ల నరేష్‌యాదవ్, నాయకులు సుంకరి యాదగిరి, పాటి నర్సిరెడ్డి, వనమా వెంకటేశ్వర్లు, తేరటుపల్లి హనుమంతు తదితరులు ఉన్నారు.


## కంటి వెలుగు కేంద్రాన్ని పరిశీలించిన డిఎంహెచ్‌వో

*శాలిగౌరారం, జనవరి 19 ప్రభాతవార్త*

అధికారులు, ప్రజాప్రతినిధులు కలిసి కంటి వెలుగు కార్యక్రమాన్ని విజయ వంతం చేయాలని జిల్లా వైద్యాధికారి కొండల్‌రావు అన్నారు. గురువారం మండలంలోని ఆకారం గ్రామంలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు కార్య క్రమాన్ని జడ్పీటీసి ఎర్ర రణీలతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జడ్పీటీసి ఎర్ర రణీల మాట్లాడుతూ ముఖ్యమంత్రి కెసిఆర్ ఏ కార్యక్రమం తల పెట్టినా ప్రజలకు మేలు జరిగేలా ఉంటుందన్నారు. అంధత్వరహిత తెలంగాణ లక్ష్యంగా కంటి వెలుగు దేశంలోనే గొప్పదన్నారు. ఈ కార్య క్రమంలో డిప్యూటీ డిఎంహెచ్‌వో వేణుగోపాల్‌రెడ్డి, సర్పంచ్ కందాల సమరం రెడ్డి, ఎంపిటిసి వల్లిపెట్టె చంద్రకళ, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ శేఖర్ బాబు, జాలోరిగూడెం సర్పంచ్ ఖాసింబీ, అయితగోని వెంకన్నగౌడ్, ఎంఎ డీవో రేఖల లక్ష్మయ్య, మండల వైద్యాధికారి వెంకన్న, ఎంపీవో సుధాకర్, ఎస్ఐ సతీష్, ఎపిఎం జానకి తదితరులు పాల్గొన్నారు.

## కంటివెలుగు పథకాన్ని ప్రారంభించిన జెడ్‌పిటిసి, ఎంపిటిసి

*దేవరకొండ,19జనవరి,ప్రభాతవార్త:*



తెలంగాణ రాష్ట్రంలో సంపూర్ణ అంధత్వం నిర్మూలన కోసం ముఖ్యమంత్రి కెసిఆర్ కంటివెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు, దేశంలో ఆదర్శ వంతమైన కార్యక్రమం అని జెడ్‌పిటిసి మారుపాకుల అరుణ సురేష్‌గౌడ్, ఎంపిపి నల్లగాసు జాన్ యాదవ్ అన్నారు. గురువారం రెండవవిడత కంటి వెలుగు కార్యక్రమాన్ని స్థానిక సర్పంచ్ మునుకుంట్ల విద్యావతి వెంకట్‌రెడ్డితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజలం దరికి కంటి పరీక్షలు , ఉచితంగా అద్దాలు, మందులు అందజేస్తారని అన్నారు. కంటివెలుగు కార్యక్రమంలో భాగంగా కంటి చూపు సమస్యతో బాధపడుతున్నవారికి వైద్యసేవలు అందించాలన్న ఉద్దేశ్యంతో ప్రభుత్వం ఈ వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని తెలిపారు. ఈ అవకాశాన్ని గ్రామ ప్రజలంతా సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి చింతపల్లి సుభాష్‌గౌడ్, స్థానిక గ్రామ సర్పంచ్ మునుకుంట్ల విద్యావతి వెంకట్‌రెడ్డి, ఎంపిడివో ఆర్‌కె శర్మ, ఎంపివో నరసింహారావు, మండల సమాఖ్య ఎపిఎం యాదయ్య, ఐసిడిఎస్ , మెడికల్ సిబ్బంది, పంచాయితీ కార్యదర్శి సిసి పర్మ నాయక్, గ్రామ సంఘం వివోఏలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలను చైతన్యపరచాలి

### ...... ఎంపిపి, జెడ్‌పిటిసి

*చింతపల్లి,19జనవరి,ప్రభాతవార్త:*



చింతపల్లి మండలం ఉమంతాలపల్లి గ్రామంలో నిర్వహిస్తున్న రెండవ విదత కంటి వెలుగు కార్యక్రమాన్ని ఎంపిపి కొండూరు భవాని పవన్‌కుమార్ గురువారం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా నల్లగొండజిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ స్టాండింగ్ కమిటి చైర్మన్, చింతపల్లి జెడ్‌పిటిసి కంకణాల ప్రవీణ వెంకట్‌రెడ్డి హాజరయ్యారు. అనంతరం వారు మాట్లాడుతూ కంటిచూపును నిర్లక్ష్యం చేస్తున్నవారిని చైతన్యపరచాలని అన్నారు. ముఖ్యమంత్రి కెసిఆర్ ఆలోచన నుండి పుట్టిందే కంటివెలుగు అని, ఇది తెలంగాణలో మినహా ప్రపంచంలో ఎక్కడా లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అన్నారు. కంటి ఊపు పట్ల నిర్లక్ష్యం వహిస్తూ శాశ్వతంగా చూపుకోల్పోతున్న లక్షలాదిమందిని చైతన్యపరిచి ఆదుకోవాలని ముఖ్యమంత్రి కెసిఆర్ కంటివెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించారని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి శ్రీదేవి, స్థానిక సర్పంచ్ ముదిగొండ పెద్దిరాజు,వైద్య సిబ్బంది ,గ్రామ ప్రజలు , తదితరులు పాల్గొన్నారు.

## ఆయుష్మాన్ భారత్‌ను సద్వినియోగం చేసుకోవాలి

### .......సర్పంచ్ సుశీల లక్ష్మణ్

*దేవరకొండ,19జనవరి,ప్రభాతవార్త:*



ఆయుష్మాన్ భారత్ యోజన కార్డులు గ్రామ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ సుశీల లక్ష్మణ్ అన్నారు. గురువారం మండలంలోని జటావత్ తండాలో సిఎస్సీ సెంటర్ నిర్వాహకురాలతో ఆయుష్మాన్ భారత్ యోజన కార్డుల దరఖాస్తు చేయించి ప్రజలకు అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ఈ పథకం ద్వారా ఉచితంగా 5లక్షల రూపాయల ఆరోగ్య భీమా వర్తిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి వెంకటేశ్,గణేష్, ఉప సర్పంచ్ మాత్రు, రమేష్, శంకర్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## వైద్యం విద్యకోసమే ఫౌండేషన్

### ఫౌండేషన్ చైర్మన్ ముత్తు

*చింతపల్లి,19జనవరి,ప్రభాతవార్త:*

వైద్యం, విద్యకోసం మా ఫౌండేషన్ సేవలు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటాయని ఫౌండేషన్ చైర్మన్ ముత్తు అన్నారు. గురువారం చింతపల్లి మండల కేంద్రానికి చెందిన జి. స్వప్న కొంతకాలంగా గర్భసంచి సమస్యతో బాధపడుతూ ఆర్థిక ఇబ్బందులవల్ల వైద్యం చేయించుకోలేక బాధపడుతూ పగడాల కనకయ్య మెమోరియల్ ఫౌండేషన్ చైర్మన్ ముత్తును ఆశ్రయించగా 35వేల రూపాయలతో జీవన్ ఆసుపత్రిలో ఆపరేషన్ చేయించారు. ఈ సందర్భంగా బాధితురాలు ఫౌండేషన్ చైర్మన్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు మాడుగుల శిరీష, మొగిలి కిషన్, పుప్పాల పాపయ్య, బాస లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.



# అంధత్వం లేని సమాజం కోసం కంటి వెలుగు

నార్కట్‌పల్లి, జనవరి 19 ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ అంధత్వం లేని సమాజం కోసం కంటి వెలుగు కార్యక్రమాన్ని అమలు చేస్తున్నారని నల్లగొండ జిల్లా ప్రజాపరిషత్ చైర్మన్ బండ నరేందర్ రెడ్డి అన్నారు.తెలంగాణ ప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న కంటి వెలుగు రెండవ విడత కార్యక్రమంలో భాగంగా మండలంలోని అక్కెనపల్లి గ్రామ పంచాయితీ కార్యాలయంలో ఆయన ప్రారంభించి మాట్లాడారు.ఈ కార్యక్రమంలో ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా కోటి యాభై లక్షల మందికి కంటి పరీక్షలు చేయాలని ప్రభుత్వం దృఢ సంకల్పంతో అన్ని సౌకర్యాలతో నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు.ప్రజాప్రతినిధులు సమన్వయంతో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సూచించారు.వివిధ కరాల పాయింట్ గ్లాసులు బార్‌కోడ్‌తో అందుబాటులో ఉంచారని, ఇటువంటి మహత్తర కార్యక్రమాన్ని ప్రజలందరూ సద్వినియోగం పరుచుకోవాలని, అద్దాలు కాకుండా శస్త్రచికిత్స అవసరమయిన వారికి ప్రత్యేక క్యాంపు నిర్వహిస్తామని అన్నారు.కార్యక్రమంలో నార్కట్‌పల్లి ఎంపిపి సూదిరెడ్డి నరేందర్ రెడ్డి, వైస్ ఎంపిపి కల్లూరి యాదగిరి, పిఏసిఎస్ చైర్మన్ మధుసూధన్ రెడ్డి, స్థానిక సర్పంచ్ చంద్రశేఖర్, ఎంపిటిసి కనుకు అంజయ్య, సర్పంచ్‌లు ఈద మాధవి నర్సింహ్మా, దాసరి రాజు, ఎడమ



శేఖర్ రెడ్డి, మండల నాయకులు కుమార స్వామి, మండల స్పెషల్ ఆఫీసర్ వెంకయ్య, మండల అభివృద్ధి అధికారి యాదగిరి, ఇంచార్జ్ తహశీల్దార్ మురళి మోహన్,మెడికల్ ఆఫీసర్ అరుంధతి, వినయ్ కుమార్, ఎంపిఓ సత్యనారాయణ, నక్కలపల్లి ఉపసర్పంచ్ శ్రీపతి సైదులు,సత్యనారాయణ, భాషపాక రవి కుమార్,నాయకులు మరియు వైద్య సిబ్బంది, ఏఎన్ఎమ్‌లు, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కంటి వెలుగును ప్రతీ ఒక్కరూ సద్వినియోగపరుచుకోవాలి

నార్కట్‌పల్లి, జనవరి 19 ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా ప్రారంభించిన కంటి వెలుగు కార్యక్రమం తొలివిడత విజయవంతంగా ఉత్తమ ఫలితాలను ఇవ్వడంతో రెండో విడతలో అందరికీ దృష్టి లోపాలను గుర్తించి వారికి తగిన అద్దాలను అందించడానికి అన్ని ఏర్పాట్లు చేసింది, దీనిని ప్రజలు సద్వినియోగ పరుచుకోవాలని నార్కట్‌పల్లి మండల ప్రజా పరిషత్ అధ్యక్షుడు సూదిరెడ్డి నరేందర్ రెడ్డి అన్నారు.గురువారం మండలంలోని ఎల్లారెడ్డిగూడెం గ్రామంలో కంటి వెలుగు కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు.మండల అధికారులు, ప్రజాప్రతినిధులు, ఆరోగ్య సిబ్బంది అందరూ సమన్వయంతో అర్హులైన ప్రతీ ఒక్కరిని గుర్తించి వారికి లబ్ధి చేకూర్చాలని అన్నారు.కార్యక్రమంలో వైస్ ఎంపిపి కల్లూరి యాదగిరి, ఎంపిటిసి మూకల రాజిరెడ్డి, స్థానిక సర్పంచ్ మేడి పుష్పలత శంకర్, జిల్లా



వైద్య స్పెషల్ ఆఫీసర్ వెంకయ్య, డిప్యూటీ డిఎమ్‌హెచ్ఓ అరుంధతి, మండల తహశీల్దార్ మురళీమోహన్, ఎంపిడిఓ యాదగిరి, మార్కెట్ వైస్ చైర్మన్ కొండూరు శంకరయ్య, ఉపసర్పంచ్ వడ్డె భూపాల్ రెడ్డి, మండల వైద్యాధికారి , వార్డు సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత కంటి వెలుగు శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

## : మున్సిపల్ చైర్మన్ రాజు

చౌటుప్పల్, జనవరి 19 ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటి వెలుగు-2 కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు అన్నారు. చౌటుప్పల్ మున్సిపాలిటీలోని 1వ వార్డు లింగారెడ్డిగూడెంలో జివిఎన్.గార్డెన్స్‌లో ఏర్పాటు చేసిన ఉచిత కంటి వెలుగు శిబిరాన్ని ఆయన గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిఎం కేసీఆర్ పేదలకు ఇంటి ముంగిటనే కార్పోరేట్ స్థాయి కంటి వైద్యంను అందించేందుకు ప్రతిష్టాత్మకంగా ఈ కార్యక్రమాన్ని ప్రవేశపెట్టి అమలు చేస్తున్నారన్నారు. కంటి వెలుగు శిబిరాలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం శిబిరాన్ని స్థానిక పోలీస్ ఇన్స్‌పెక్టర్ మల్లికార్జున్‌రెడ్డి సందర్శించారు. ఈ కార్యక్రమంలో సింగిల్‌విండో చైర్మన్ చింతల దామోదర్‌రెడ్డి, కౌన్సిలర్లు కొరగోని లింగస్వామి, పోలోజు శ్రీధర్‌బాబు, తాడూరి శిరీష పరమేష్, విజయలక్ష్మీ స్వామిగౌడ్, సందగళ్ల విజయ సతీష్, మెడికల్ ఆఫీసర్ డా॥కాటం రాజు, మున్సిపల్ మేనేజర్ వి.వెంకటేశ్వర్లు, ఎస్ఐ హనుమాన్ ప్రసాద్, మెస్మా టిఎంసి కవిత, తోర్పునూరి మల్లేశంగౌడ్, వార్డు అధికారులు, వైద్య సిబ్బంది



తదితరులున్నారు. అదే విధంగా మండలంలోని మల్కాపురం గ్రామంలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు శిబిరాన్ని సర్పంచు యాదగిరి, ఎంపిటిసి శ్రీనివాస్‌రావుల ప్రారంభించారు. కార్యక్రమంలో మండల స్పెషల్ ఆఫీసర్ శ్రీలక్ష్మీ, డిఎల్‌పిఓ సాధన, డా॥కళ్యాణ్ చక్రవర్తి, బాలాజీ, ఉప సర్పంచు మల్కాజిగిరి కృష్ణ, విజయ్‌కుమార్, శ్యామ్‌సుందర్, సాయికిరణ్, భారతి వరమ్మ, వెంకటేశం, కృష్ణ తదితరులున్నారు.

# వృద్ధుల జీవితాల్లో వెలుగులు నింపింది కేసిఆర్ మాత్రమే : ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి

బీబీనగర్, జనవరి 19 ప్రభాతవార్త

బీబీనగర్ మండలంలోని ఫేమస్ పంక్షన్ హాల్‌లో తెలంగాణ రాష్ట్ర సినియర్ సిటిజెన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జిల్లా సినియర్ సిటిజెన్ జిల్లా ఉపాధ్యక్షులు నూలి విజయ మనోహర్‌రావు సారధ్యంలో ఏర్పాటు చేసిన జిల్లా వయోధికుల సమావేశంకు ఆయన ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడుతూ వయోజనుల జీవితాల్లో వెలుగులు నింపింది సిఎం కేసిఆర్ అన్నారు. వయో వృద్దులు పడుతున్న ఇబ్బందులు, ఆర్ధికంగా, మానసికంగా, కుటుంబ పరంగా, సమాజ పరంగా వారి పట్ల చూపిస్తున్న వివక్షతను, సమాజంలో పెరిగిపోతున్న వృద్ధాశ్రమాల సంస్కృతికి చరమగీతం పాడాలని కోరారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత బిడ్డల మీద ఆధారపడకుండా ఎంతో మంది వృద్దులకు ఆసరా పెన్షన్ అందించి





వారి జీవితాల్లో వెలుగులు నింపాడన్నారు. భువనగిరి నియోజకవర్గంలోని వృద్దులందరికీ ఎళ్లవేళలా అందుబాటులో ఉంటూ వారి సమస్యలను పరిష్క రించేందుకు అండగా ఉంటానన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ చైర్మన్ ఎలిమినేటి సందీప్‌రెడ్డి, జెడ్పీటిసి గోలి ప్రణీత పింగల్‌రెడ్డి, ఎంపిపి యర్కల సుదాకర్‌గౌడ్, సింగిల్‌విండో చైర్మన్ మెట్టు శ్రీనివాస్‌రెడ్డి, సర్పంచు మల్లగారి భాగ్యలక్ష్మీ శ్రీనివాస్‌గుప్తా, శెట్టి బాలయ్య, వెంకటేశ్వర్లు, కాసుల సత్యనారాయణ, బొర్ర లింగారెడ్డి, సత్యనారాయణరెడ్డి, డా॥ సత్య నారాయణ, రవీందర్‌రెడ్డి, జోగయ్య, సోమయ్య తదితరులున్నారు.

# కంటివెలుగు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి

## ...... మున్సిపల్ చైర్మన్



చిట్యాల,19జనవరి,ప్రభాతవార్త:

తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన కంటివెలుగు కార్యక్రమాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన వెంకటరెడ్డి అన్నారు. గురువారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో కంటివెలుగు కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో ఏ ముఖ్యమంత్రి చేపట్టని సంక్షేమ పథకాలు కేవలం తెలంగాణ ప్రభుత్వం చేపట్టిందని ప్రజలందరూ సంక్షేమ పథకాలకోసం చూస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ జడల ఆది మల్లయ్య యాదవ్, కమీషనర్ రామ్ దుర్గారెడ్డి, మండల వైద్యాధికారి డాక్టర్ కిరణ్‌కుమార్, వైస్ చైర్మన్ కూరెళ్ల లింగస్వామి, కౌన్సిలర్లు వందిరి గీతా రమేష్; జిట్ట పద్మ బొందయ్య, సిలువేరు మౌనిక శేఖర్, జామండ్ల జయమ్మ శ్రీనివాస్‌రెడ్డి, బెల్లి సత్తయ్య, కోనేటి కృష్ణ, పాటి మాధవరెడ్డి, మున్సిపల్ కార్యాలయ , వైద్యఆరోగ్య శాఖ సిబ్బంది,టిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బేటి బచావో,బేటి పడావో

చింతపల్లి,19జనవరి,ప్రభాతవార్త:



అంగాన్వాడీ కేంద్రాలను బలోపేతం చేయాలని సూపర్వైజర్ జ్ఞానేశ్వరి అన్నారు.గురువారం చింతపల్లి మండలంలోని గోడుకొండ్ల వీటి నగర్ అంగన్వాడీ కేంద్రాలలో ఆడపిల్లను రక్షిద్దాం, ఆడపిల్లను చదివిద్దాంపై తల్లు లకు అవగాహన కల్పించారు. అదేవిధంగా చిన్నారులకు అన్నప్రాసన , అక్షరా భ్యాసం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్స్ స్వప్న, యాదమ్మ తదితరులు పాల్గొన్నారు. అదేవిదంగా క్రిష్టరాంపల్లి అంగన్వాడీ కేంద్రాలలోని చిన్నారులకు సూపర్వైజర్ సుగుణ ఆధ్వర్యంలో అక్షరాభ్యాసం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు వనమాల రాములమ్మ తదితరులు పాల్గొన్నారు.

# మంద క్రిష్ణ మాదిగను కలిసిన కాంగ్రెస్ నాయకులు

చిట్యాల,19జనవరి,ప్రభాతవార్త:

చిట్యాలకు విచ్చేసిన మంద క్రిష్ణ మాదిగను కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి పోకల దేవదాస్ మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో పోకల ఏసురత్నం, గగారం గణేష్, జిట్ట మల్లేష్, తదితరులు పాల్గొన్నారు.



# మాజీ మంత్రి జువ్వాడిపై ఎమ్మెల్యే వాఖ్యలు అవాస్తవం

**-నిరసనగా ఎమ్మెల్యే దిష్టిబొమ్మ దహనం**

*మల్లాపూర్ - ప్రభాతవార్త :*



మాజీ మంత్రి జువ్వాడి రత్నాకర్‌రావుపై ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు చేసిన వాఖ్యలు అవాస్తవమని తెలుపుతూ నిరసనగా కాంగ్రెస్ శ్రేణులు పట్టణంలోని మల్లాపూర్‌లో ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావు దిష్టిబొమ్మను కాంగ్రెస్ శ్రేణులు గురువారం దహనం చేశారు. ఈ మేరకు కాంగ్రెస్ శ్రేణులు మాట్లాడుతూ అనుచరుల అవినీతిని నిరంతరం నీలదీస్తున్న జువ్వాడి కృష్ణారావుని సహించలేక విచక్షణ జ్ఞానం కొల్పొయి బిపి, షుగర్‌లు పెంచుకుని పిచ్చి పిచ్చిగా రత్నాకర్‌రావు పట్ల అనుచితంగా మాట్లాడితే ఎమ్మెల్యే కబడ్దార్ అని హెచ్చరించారు. మాజీ మంత్రి రత్నాకర్ రావు స్వతంత్ర్య పోరాటంలో పాల్గొన్న వ్యక్తి నిరంతరం బడుగు బలహీన వర్గాల కొరకు పోరాడిన వ్యక్తి అని అటువంటి వ్యక్తిపై ఇలాంటి వాక్యలు చేయడం హాస్యాస్పదం గతంలో రత్నాకర్ రావు మంత్రిగా ఉన్నప్పుడు మీరు కాంట్రాక్ట్ సోమ్ములు డబ్బుల కొరకు ఎన్ని సార్లు వారి వెంట తిరిగి వారి కాళ్ళు మొక్కిన విషం మార్చిపోయావా పైడిమడుగు బ్రిడ్జి శాంక్షన్ కొరకు ఎన్ని సార్లు రత్నాకర్ రావు వెంట పడి కాళ్ళు మొక్కినప్పుడు దీనికి మీ బావ వెంకటేశ్వర్‌రావుతో సిఫారసు చేయించిన విషయం వాస్తవం కాదా అని ప్రశ్నించారు. ఖాదీ బోర్డులో, కోరుట్ల, మెట్‌పల్లి మున్సిపాలిటిలలో మీరు, మీ అనుచరుల చేసు _న్న అవినీతి అరాచాకాలపై నిరంతరం నిలదీస్తూ కాంగ్రెస్ పోరాటం చేస్తుందని తెలిపారు. ఆయా మున్సిపాలిటిలలో ఇళ్ళు కడుతున్న భవన యాజమానుల నుండి మీరు, మీ అనుచరులు కోట్లాది రూ.లు లూటీ చేస్తున్న విషయం నిజం కాదా, కోరుట్ల పట్టణంలో వేర్వేరు సర్వే నెంబర్‌లు చూపిస్తూ మీరు మీ అనుచరులు ప్రభుత్వ భూములు అమ్ముకున్న విషయాలు నిజం కాదా? మీరు ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఏడు కోట్ల రూ.లకు అమ్ముడు పోయిన విషయం నిజం కాదా? మిమ్మల్ని అప్పటి టిఆర్ఎస్ పార్టీ అధినేత సిఎం కెసిఆర్ సస్పెండ్ చేసిన విషయం నిజం కాదా? అతి సామాన్య సారా కాంట్రాక్టర్ నుండి వచ్చిన మీకు వేల కోట్ల ఆస్తులు ఎక్కడివి? వచ్చే ఎన్నికల్లో ఓటమి తప్పదని గ్రహించి విచక్షణ జ్ఞానం కొల్పొయి ఏం మాట్లాడుతున్నావో మొదలు తెలుసుకో మొదట అని తెలిపారు. ఎమ్మెల్యేగా నీపై, నీ అనుచరుల అవినీతి అక్రమాలపై బహిరంగ చర్చకు రావాలని సవాల్ విసిరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండలాధ్యక్షుడు పుంద్ర శ్రీనివాస్, నాయకులు యాలాల సోమరెడ్డి, లింగారెడ్డి, మరిపెల్లి మల్లయ్య, కోటగిరి ఆనంద్‌గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## కంటి చూపు సమస్యలు లేని తెలంగాణ కోసం ప్రతి ఒక్కరు పాటుపాడాలి

**-- కంటి వెలుగు దేశానికి ఆదర్శం**

**-- ఎంపిపి ముసిపట్ల రేణుక - తిరుపతి రెడ్డి**

*వీణవంక, ప్రభాత వార్త:*



కంటి చూపు సమస్యలు లేని తెలంగాణ కోసం ప్రతి ఒక్కరు పాటుపాడాలని ఎంపిపి ముసిపట్ల రేణుక - తిరుపతి రెడ్డి పేర్కొన్నారు. గురువారం వీణవంక, చల్లూరు గ్రామాల్లో తెలంగాణ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న రెండో విడత కంటి వెలుగు కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపిపి ముసిపట్ల రేణుక తిరుపతి రెడ్డి, సర్పంచ్ నీల కుమారస్వామి లు మాట్లాడుతూ.... ప్రతి గ్రామాల్లో ఉన్న ప్రతి ఒక్కరికి కంటి పరీక్ష జరిగేలా అధికారులు బాధ్యత తీసుకోవాలని అన్నారు. నేతలు అందరూ ప్రతి ఒక్కరి ఇంటికి వెళ్ళి ఈ కార్యక్రమం దగ్గరకు తీసుకువచ్చి పరీక్షలు చేయాలని అన్నారు. ప్రజలకు కంటి పరీక్షలు నిర్వహించి కళ్ళద్దాలు, అవసరమైన వారికి శస్త్ర చికిత్సలు, కళ్ళజోడు ఉచితంగా, అలాగే అవసరమైన వారికి ఉచితంగా ఆపరేషన్ కూడా చేస్తారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి రాయిశెట్టి లత శ్రీనివాస్, సర్పంచ్ పోదుల జ్యోతి రమేష్, మాజీ మార్కెట్ చైర్మన్ వాలా బాలకిషన్ రావు, ఎంపిడివో శ్రీనివాస్, ఎంపివో ప్రభాకర్, డాక్టర్ వరుణ, ఉప సర్పంచ్ భానుచందర్, మాజీ జడ్‌పిటిసి దాసరపు ప్రభాకర్, నాయకులు నీల పూర్ణం చందర్, సంపత్, ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎంపీపీ స్రవంతి

*ఎలిగేడు,ప్రభాతవార్త :*

వృద్ధుల కళ్ళల్లో వెలుతురులు నింపే అందుకే కంటివెలుగు కార్యక్రమాన్ని తెలంగాణ ప్రభుత్వం రెండో విడత ప్రారంభించిందని ఎలిగేడు ఎంపీపీ తానుపర్తి స్రవంతి మోహన్‌రావు,జడ్పివైస్ చైర్మన్ మండిగ రేణుక ఎలిగేడు సర్పంచి బూర్ల సింధుజలు అన్నారు. గురవారం గ్రామపంచాయతీ ఆవరణంలో కంటివెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కంటి సమస్యలతో బాధపడుతున్న ప్రతి ఒక్కరు కంటి వెలుగు కార్యక్రమంలో చికిత్సలు చేయించుకుని ఉచితంగా మందులను కళ్లద్దాలను తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో వైద్యాధికారి నిస్సి క్రిస్టియన్, ఉపసర్పంచి కె.వెంకటేశ్వరరావు, ఏఎంఎంలు, ఆశాలు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం ప్రతి కార్యకర్త కృషి చేయాలి

*వీణవంక, ప్రభాత వార్త:*



కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం ప్రతి ఒక్క కార్యకర్త కృషి చేయాలని జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు వీణవంక మండల సమన్వయ కర్తలు వన్నె రాజ మల్లయ్య, కల్వల రామచందర్‌లు తెలిపారు. వీణవంక మండల కేంద్రంలో వినాయక ఫంక్షన్ హాల్ లో ముఖ్య కార్యకర్తల సమావేశం మండల కాంగ్రెస్ పార్టీ కార్యనిర్వహక అధ్యక్షులు ఎండి. సాహెబ్ హుస్సేన్ అధ్యక్షతన జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు వీణవంక మండల సమన్వయ కర్తలు వన్నె రాజ మల్లయ్య, కల్వల రామచందర్‌లు ముఖ్య అతిధిగా హాజరయ్యారు. వీణవంక మండలంలోని అన్ని గ్రామాల గ్రామ కమీటీలను ప్రకటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... వీణవంక మండలంలో ఉత్సాహంగా ఉన్న వారికి పార్టీ అనుబంధ సంఘ అధ్యక్షులుగా అవకాశం వినియోగించుకోవాలని, ప్రతి ఒక్క కార్యకర్త కృషి చేయాలని వారు అన్నారు. టిపిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రంలో పార్టీ బలోపేతం అవుతుందని, 2023లో పార్టీ అధికారంలోకి రావడానికి అందరం కలిసి కట్టుగా పనిచేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి సభ్యులు కర్ర భగవన్ రెడ్డి, గంగాడి రాజిరెడ్డి, చదువు జైపాల్ రెడ్డి, జున్నుతుల మధుకర్ రెడ్డి, పైడి కుమార్, సుఖాసి యాదగిరి, పర్లపల్లి ప్రసాద్, కల్వల సదాశివ రెడ్డి, కామిడి శ్రీపాల్ రెడ్డి, ఎండి. రజాక్, అనిల్ రెడ్డి, మహేష్, దిలీప్, వీరయ్య, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి

*వీణవంక, ప్రభాత వార్త:*



వీణవంక మండలం కోర్కల్ ఎంపిటిసి నర్సింహు లపల్లి గ్రామ స్థులురాలైన సంగ స్వరూప సమ్మయ్య కుమారుడు సంగ అజయ్ మంగళవారం మృతి చెందగా సమాచారం అందుకున్న ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి నర్సింహులపల్లిలోని మృతుని తల్లి తండ్రులైన స్వరూప సమ్మయ్యలను పరామర్శించి మృతికి గల కారణాలను తెలుసుకుని ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన వెంట ఎంపిపి ముసిపట్ల రేణుక తిరుపతి రెడ్డి, జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ రాజేశ్వర్ రావు, విండో చైర్మన్ భాస్కర్ రెడ్డి, గ్రామ సర్పంచ్ మర్రి వరలక్ష్మి, స్వామి, నాయకులు దేశిని కోటి తో పాటు వివిధ గ్రామాల ప్రజా ప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

## 'ఎసిడి' చార్జీలు రద్దు చేస్తేనే బిల్లులు చెల్లిస్తాం

**-విద్యుత్ బిల్లులు చెల్లించమని జగ్గాసాగర్ గ్రామస్థుల నిర్ణయం...!**

*మెట్‌పల్లి రూరల్ - ప్రభాతవార్త :*



విద్యుత్ బిల్లుల్లో అదనంగా విధించిన ఏసిడి చార్జీలు రద్దు చేస్తేనే బిల్లులు చెల్లిస్తామని జగ్గాసాగర్ గ్రామస్థులు ఏకగ్రీవ నిర్ణయం తీసుకున్నారు. వివరాళ్ళోకి వెళితే...మండలంలోని జగ్గాసాగర్ గ్రామంలో సుమారు రూ.నాలుగు లక్షల విద్యుత్ బిల్లులు రావాల్సి ఉండగా...అట్టి బిల్లులు చెల్లించమని గ్రామస్థులు నిర్ణయం తీసుకున్నట్లు తెలుపడంతో...ఈ విషయమై విద్యుత్ శాఖ ఇంచార్జి ఏఈ రాకేష్ కుమార్ గురువారం జగ్గాసాగర్ గ్రామంలో గ్రామస్థులు, ప్రజా ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ప్రస్తుతం నెలవారీ సాధారణ బిల్లులు చెల్లించాలని ఏఈ కోరగా గ్రామస్థులు ససేమిరా అనడంతో...సమస్యను ఉన్నతాధికారులకు విన్నవిస్తామని గ్రామస్థులకు ఏఈ తెలిపారు.

## కంటి వెలుగు కార్యక్రమంను ప్రారంభించిన ఎంపిపి

*మెట్‌పల్లి రూరల్ - ప్రభాతవార్త :*



మండలంలోని కొనరావుపేటలో రెండవ విడత కంటి వెలుగు కార్యక్రమంను ఎంపిపి మారు సాయిరెడ్డి గురువారం ప్రారంభించారు. ఈ మేరకు ఎంపిపి మాట్లాడుతూ పేద, మధ్య తరగతి ప్రజల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం కంటి వెలుగు కార్యక్రమంను ప్రవేపెట్టిందని కంటి సమస్యలున్న ప్రతి ఒక్కరూ కంటి పరీక్షలు చేయించుకుని తగిన మందులను, అవసరమైన వారు అద్దాలను పొందాలన్నారు. కంటి ఆపరేషన్ అవసరమైన వారికి ఉచితంగా కంటి ఆపరేషన్ చేయబడునని ఇట్టి అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని ఎమ్మెల్సీ ప్రసాద్‌కు వినతి

*ఓదెల, ప్రభాత వార్త:*



తెలంగాణ సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు గుండేటి ఐలయ్య యాదవ్ ఎమ్మెల్సీ తానుపర్తి భాను ప్రసాద్ రావుకు వినతి పత్రం అందజేశారు. గురువారం ఓదెల మండలం పోత్కపల్లి ప్రెస్‌క్లబ్ కు ఎమ్మెల్సీ భాను ప్రసాద్ రావు విచ్చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... ఎమ్మెల్సీ సిఎం దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చినట్లు తెలిపారు. వెంటనే తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి ఉద్యమకారులకు రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉండాలని అన్నారు. అందులో భాగంగా తెలంగాణ ఉద్యమకారులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని, ఉద్యమకారులకు సంక్షేమ పథకాలలో 20 శాతం వాటాలు కేటాయించాలని, ఉచిత బస్సు పాస్ సౌకర్యం, ఆరోగ్య భద్రత కార్డు కల్పించాలని, జార్ఖండ్ రాష్ట్రంలో ఉద్యమకారుల కోసం అమలు చేస్తున్న విధంగా ఇక్కడ కల్పించాలని, డబుల్ బెడ్ రూంలు, ప్రతి నెల 5నెల పింఛన్లు ప్రకటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంతాల సమ్మిరెడ్డి, జున్నుతుల రవీందర్ రెడ్డి, ఆవుల ముత్తయ్య, పెద్దిరెడ్డి, రాజిరెడ్డి, భగవాన్ రెడ్డి, రమణయ్య, సర్వే ఓదెలు, పదాల స్వామి తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేదలకు లేగదూడెల పంపిణీ : మహేష్ ఆగర్వాల్

నర్సింహులపేట, జనవరి 19, ప్రభాతవార్త



నిరుపేదలకు లేగదూడెలను పంపిణీ చేస్తూ రైతులకు అండగా నిలుస్తున్నట్లు తెలంగాణ గోశాల ఫెడరేషన్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు మహేష్ ఆగర్వాల్ అన్నారు. గురువారం మండలానికి చెందిన శివపార్వతి గోశాల ఆధ్వర్యంలో మండలంలోని రూప్లా తండా గ్రామపంచాయతీ శివారు మద్దు తండాకు చెందిన పదిమంది రైతులకు ఇరువై లేగదూడలను ఉచితంగా ఆగర్వాల్ చేతుల మీదుగా అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.....రైతులు లేగదూడలను పెంపకం చేసుకోవడం వలన రసాయన ఎరువుల వాడకం తగ్గి, సేంద్రీయ ఎరువుల వాడకం చేసుకోవచ్చునన్నారు. దీనితో కలుషితం లేని పంటలను రైతులు పండించి పలువురికి కలుషితం లేని ఆహార పదార్ధాలను అందచేయాలన్నదే తమ లక్ష్యం అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ లక్ష్మిలక్ష్మన్, తెలంగాణ గోశాల రాష్ట్ర అధ్యక్షులు గాడిపెల్లి రాజేశ్వర్‌రావు, రైతులు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కమలాకర్, గోశాల ప్రతినిధులు సుధాకర్ నాయక్, గ్రామరైతులు తదితరులు పాల్గొన్నారు.

## తహాశీల్దార్ కార్యాలయం ముందు ఆందోళన

నర్సింహులపేట, జనవరి 19, ప్రభాతవార్త



మండల కేంద్రంలోని తహాశీల్దార్ కార్యాలయం ముందు ఐకేపి సెంటర్ ద్వార రైతుల నుండి వరిధాన్యం కొనుగోలు చేసి నెలలు గడుస్తున్నప్పటికి తమకు సంబందిత డబ్బులు రాలేదని నిరసిస్తూ రైతులు ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా కాంగ్రేస్ పార్టీ మండల అధ్యక్షులు రమేష్ మాట్లాడుతూ....కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలు రైతులకు ఏలాంటి ఇబ్బందులు తలెత్తకుండా రైతులు పండించిన దాన్యాన్ని మద్దతు ధరకు కొనుగోలు చేయడంతోపాటు 24గంటల్లో రైతుల ఎకౌంట్లలలో సంబందిత డబ్బులు వేస్తామని మాటల్లోచెప్పడం తప్ప ఆచరణలో సాద్యం కావడం లేదన్నారు. తక్షణమే రైతులకు రావల్సిన డబ్బులు ఇప్పటికే వెంటనే వారివారి ఖాతాల్లో జమచేయాలని లేనిపక్షంలో రైతు పోరాటాలు చేయాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రైతులు రఘుపతి, ఉపేందర్, వీరన్న, వెంకట్రాం నర్సయ్య, శంకర్, సత్యం తదితరులు పాల్గొన్నారు.

## కంటి వెలుగు పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి

తిరుమలగిరి సాగర్, జనవరి 19, ప్రభాతవార్త:

కంటి వెలుగు పథకాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ భగవాన్‌నాయక్ అన్నారు. గురువారం తిరుమలగిరి మండలంలోని శీతలతండా గ్రామంలో కంటి వెలుగు పథకాన్ని ప్రారంభించారు. అనంతరం అయన మాట్లాడుతూ మండలంలోని ప్రజలకు ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించి అవసరం ఉన్న వారికి మందులు, కళ్ల అద్దాలు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని మండలంలోని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని అయన సూచించారు. రెండో విడత కంటి వెలుగును చక్కగా నిర్వహించేందుకు వైద్యాధికారులు, సూపర్ వైజర్లు, డేటా ఎంట్రీ అపరేటర్లు, ఏఎన్‌ఎంలు, అశా కార్యకర్తలకు ట్రైనింగ్ ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

## సిసి రోడ్లకు అధిక ప్రాధాన్యత

డిండి, జనవరి 19 ప్రభాతవార్త



డిండి పట్టణంలో అంతర్గతరోడ్ల నిర్మాణానికి(సి సి రోడ్లు )అధిక ప్రాధాన్యతనిస్తున్నట్లు డిండి గ్రామ సర్పంచ్ మేకల సాయమ్మకాశన్న అన్నారు. పట్టణంలోని 10,13వ వార్డ్‌లలో 15లక్షలతో ఎమ్మెల్యే గారి నిధులతో చేపడుతున్న సీసీ రోడ్డు నిర్మాణపనులను ప్రారంబించారు. డిండి పట్టణాన్ని ఆదర్శ గ్రామ పంచాయతీగా మారుస్తానన్నారు. గ్రామ పంచాయతీ అభివృద్ధికి బిఆర్ఎస్ ప్రబుత్వం కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో డిండి మత్స్య శాఖ చైర్మన్ మేకల కాశన్న,డిండి బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు గిరామోని శ్రీనివాస్, డిండి మండల పార్టీ ఉపాధ్యక్షులు బాధమోని శ్రీనివాస్ గౌడ్, డిండి మండల పార్టీ సహాయ కార్యదర్శి బలముల తిరుపతయ్య, డిండి మండల బిఆర్ఎస్ మైనారిటీ అధ్యక్షులు ఎం.ఏ.కలీం, డిండి మండల బిఆర్‌ఎస్‌వి అధ్యక్షులు గుర్రం సురేష్, వార్డ్ మెంబర్లు ఎం.డి.నిరంజన్, గడ్డమిది సాయి, భూషిపాక బాలయ్య బిఆర్ఎస్ నాయకులు పొలం ఈశ్వర్, వంగాల శేఖర్ రెడ్డి, నూకం సాయి, చింతపల్లి నరేష్, కటికర్ల కరుణాకర్,మేకల శివ పాల్గొన్నారు.

## ఓపెన్ ఐస్ సొసైటి ఆధ్వర్యంలో పేద కుటుంబానికి చేయూత

హుజూర్‌నగర్ జనవరి 19 ప్రభాతవార్త



మున్సిపాల్టీపరిధిలోని గోవిందపురంకు చెందిన చింతమళ్ల నారమ్మ ఇటీవల కాలంలో మృతి చెందటంతో వారి కుటుంబానికి ఓపెన్ ఐస్ సొసైటి తరపున 50 కేజీల బియ్యంను అందజేయడం జరిగింది. గోవిందపురం గ్రామానికి చెందిన సందీప్, రాంశెట్టి శ్రీనివాస్‌లు నారమ్మ కుటుంబానికి చేయూతనివ్వాలని ఓపెన్ ఐస్ సొసైటిని ఆశ్రయిచండంతో వెంటనే స్పందించి సొసైటి సభ్యులు సులువ శ్రీను, రవీందర్, చందు, లక్ష్మణ్, శివ, రమేష్, సందీప్‌లు కలిసి అందించారు.

## వలస కార్మికుల పిల్లలకు విద్యబోధించాలి

### -ఎఎంఓ రాంచందర్‌నాయక్

కట్టంగూర్, జనవరి 19 ప్రభాతవార్త



ఇటుకబట్టీలలో పనిచేస్తున్న వలస కార్మికుల పిల్లలకు ప్రత్యేకంగా ఒక విద్యావాలంటీర్‌ను నియమించి వారికి విద్యాబోధనను అందించాలని జిల్లా అకాడమిక్ మానిటరింగ్ అధికారి రాంచందర్‌నాయక్ పేర్కొన్నారు. గురువారం ఆయన రాంనగర్‌లోని వర్క్‌సైడ్ స్కూల్‌ను సందర్శించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇతర రాష్ట్రాల నుంచి వచ్చి ఇటుక బట్టీలలో పనిచేస్తున్న వలస కార్మికుల పిల్లలకు విద్యాబోధన అందించాలని, చిన్నపిల్లల చేత పనిచేయించడం ఎంతో నేరమన్నారు. ఈ సందర్భంగా ఆయన వెంట సిఆర్‌పిలు అంబర్ల సత్యనారాయణ, పోలగోని రవికుమార్, పోలగోని లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో రెండు వాహనాలు ఢీ

పాలకుర్తి, ప్రభాతవార్త.

బసంతనగర్ పెట్రోల్ బంక్ వద్ద రాజీవ్ రహదారిపై ఉన్నటువంటి మొక్కలకు నీరు పోస్తున్న టోల్ ప్లాజా వాటర్ ట్యాంకర్‌ను ఓ మినీ వ్యాన్ గురువారం ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో మినీ వ్యాన్ డ్రైవర్‌కు స్వల్ప గాయాలు అయ్యాయి. రోజూ వారీలాగే టోల్ ప్లాజా వాటర్ ట్యాంకర్ మొక్కలకు నీరు పోస్తుండగా, వెనుక నుంచి వచ్చినటువంటి మినీ వ్యాన్ అదుపు తప్పి ట్యాంకర్‌ను ఢీకొట్టింది.

## అనాథ శవానికి పోలీసుల అంత్యక్రియలు

కట్టంగూర్, జనవరి 19 ప్రభాతవార్త

తెలిసినవారికి సాయం చేయడం మంచితనం..తెలియని వారికి సాయం చేయడం మానవత్వం.. మరి మరణించినది ఎవరైనా మనవాళ్లే అనుకొని అంతిమ సంస్కారం ఆత్మీయంగా చేయడం కచ్చితంగా కరుణా తత్వం. అలాంటి కరుణనే చూపించి దేహం విడిచిన జీవిని అక్కున చేర్చుకుని ఆ అనాథ శవానికి అంత్యక్రియలు నిర్వహించారు కట్టంగూర్ పోలీసులు, నకిరేకల్ మున్సిపాలిటీ సిబ్బంది. వివరాల్లోకి వెళితే కట్టంగూర్ పోలీసులు అందించిన వివరాల ప్రకారం కామారెడ్డి పట్టణం షబ్బీరాబ్ వీధికి చెందిన రాకేష్ (28) ఈ నెల నెల 18న తన స్నేహితుడైన వలిశెట్టి సాయిసందీప్తో కలిసి ద్విచక్ర వాహనంపై హైదరాబాద్ నుండి విజయవాడకు బయల్దేరారు. కట్టంగూర్ గ్రామ శివారులో జరిగిన రోడ్డు ప్రమాదంలో రాకేష్ అక్కడికక్కడే మృతిచెందాడు. మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం నకిరేకల్ ప్రబుత్వం దవాఖానకు తరలించారు. మృతుడికి కుటుంబ సబ్యులు, బంధువులు లేకపోవడంతో మూడు రోజులుగా మార్చురీ గదిలో ఉంచారు. గురువారం కట్టంగూర్ ఎస్ఐ దాచేపల్లి విజయకుమార్ ఆదేశాలమేరకు గురువారం కట్టంగూర్ పోలీసులు నకిరేకల్ మున్సిపాలిటీ సిబ్బంది సహకారంతో నకిరేకల్ స్మశాన వాటికలో అంతక్రియలు నిర్వహించి మానవత్వం చాటుకున్నారు.

## కంటి వెలుగు కార్యక్రమం ప్రారంభం

డిండి, జనవరి 19 ప్రభాతవార్త



మండల కేంద్రంలోని ఉపాధి హామీ కార్యాలయం భవనం వద్ద ఏర్పాటు చేసిన రెండో విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని గురువారం రోజున ఎంపీపీ మాధవరం సునీత జనార్ధన్‌రావు ఆధ్వర్యంలో ప్రారంభించారు సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ కంటి సంబంధ వ్యాధులు ఉన్నవారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మండల వ్యాప్తంగా సుమారు వంద రోజులపాటు ఈ కార్యక్రమం కొనసాగుతుందని షెడ్యూల్ ప్రకారం ఆయా గ్రామాల్లో కంటి వెలుగు శిబిరాలు ఏర్పాటు చేస్తామని, అవసరమైన వారికి కంటి అద్దాలను ఇవ్వడంతోపాటు శస్త్ర చికిత్సలకు రిఫర్ చేస్తారని ఈ సందర్భంగా తెలిపారు. కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ మేకల సాయమ్మ కాశన్న, ఎంపీటీసీలు ఏటి రాధిక కృష్ణ, బుషిపాక వెంకటయ్య, ఎస్సై సురేష్, ఏడిప బీరప్ప, ఎంపీడీవో గిరిబాబు, ఇన్చార్జి ఎంపిఓ శ్రావణ్ కుమార్, మండల వైద్యాధికారి శైలి, వైద్య సిబ్బంది ఆశా కార్యకర్తలు అంగన్వాడి టీచర్స్ తదితరులు పాల్గొన్నారు.

## నారమ్మ కుటుంబానికి ఆర్థిక సహాయం

హుజూర్‌నగర్‌టౌన్ జనవరి 19 ప్రభాతవార్త

పట్టణంలోని గోవిందపురం 8వ వార్డుకు చెందిన చింతమళ్ల నారమ్మ



ఇటీవల అనారోగ్యంతో చనిపోయారు. గురువారం నారమ్మ కుటుంబానికి మున్సిపల్ చైర్‌పర్సన్ గెల్లి అర్చన రవి, వార్డు కౌన్సిలర్ చిలకబత్తిని సౌజన్యలుకలిరూ.8 వేలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో చిలకబత్తిని ధనుంజయ్, పాలడుగు నాగరాజు,బండి భాస్కర్, ఆసోదు శ్రీను, దార్ల వెంకటేశ్వర్లు, చుట్టుగుళ్ల నాగయ్య, ఉండేటి బెనర్జీ, బాపనపల్లి వేణు,పి.వెంకటేశ్వర్లు, చెన్నకేశవులు, బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## నూతన క్యాలెండర్ ఆవిష్కరణ

చౌటుప్పల్, జనవరి 19 ప్రభాతవార్త



చౌటుప్పల్ మండల ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సం.ర క్యాలెండర్‌ను స్థానిక వ్యవసాయ మార్కెట్ యార్డులో గురువారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఫోటో, వీడియో గ్రాఫీ రాష్ట్ర ఉపాధ్యక్షులు తంబరేని రవీందర్, మండల అధ్యక్షులు సాయిలు, చింతల గణేష్, మెట్టు రామచంద్రారెడ్డి, కందగట్ల కీష్ణ, కత్తుల రవి, నందగిరి పరమేష్, జక్క చలమందారెడ్డి, బాల నర్సింహా, సుక్క స్వామి, మధు, లక్కు సత్తి, ఎర్ర శివ, వనం రుషి, నాని, రాజేష్, చికూరి నవీన్, మహేష్, రామకృష్ణ, రాజు, మహేష్, తదితరులున్నారు.

## ఆర్థిక సహాయం అందజేత

చౌటుప్పల్, జనవరి 19 ప్రభాతవార్త



కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు రాజీవ్ ట్రస్టు భవన్ అండగా ఉంటుందని ట్రస్టు ప్రదాన కార్యదర్శి ఎం.ఎ.ఖయ్యూం, డిసిసి ప్రధాన కార్యదర్శి ఆకుల ఇంద్రసేనా రెడ్డిలు అన్నారు. స్థానిక లక్కారంలోని 8వ వార్డుకు చెందిన సీనియర్ మహిళా కాంగ్రెస్ నాయకురాలు దంతూరి రమణమ్మ అనారోగ్యంతో ఆర్థికంగా ఇబ్బందులకు గురి కాగా రాజీవ్ ట్రస్టు చైర్మన్ డా॥రావుల మాధవరెడ్డి సహకారంతో రమణమ్మకు సమకూర్చిన రూ.15 వేల ఆర్థిక సహాయంను గురువారం ఆమెకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచు పాశం బీమయ్య, ట్రస్టు కోశాధికారి నల్ల నర్సింహా, లందగిరి బీమయ్య, పాశం కృష్ణ, ప్రభాకర్, బాలమోని చంద్రయ్య, గోపన బోయిన వెంకటేశం, పాశం శ్రీను, చక్రవర్తి, కిరణ్, విజయ్ తదితరులున్నారు.

## వికారాబాద్ ఎస్పీ కోటిరెడ్డిని పరామర్శించిన మంత్రి జగదీష్‌రెడ్డి

మునగాల, జనవరి 19 ప్రభాతవార్త

వికారాబాద్ జిల్లా ఎస్పీ నంద్యాల కోటిరెడ్డి తండ్రి హనుమారెడ్డి మృతి చెందారు. విషయాన్ని తెలుసుకున్న రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి గుంతకండ్ల జగదీష్‌రెడ్డి గురువారం మండల పరిధిలోని మాధవరం గ్రామంలో వారి నివాసంలో ఎస్పీ కోటిరెడ్డిని కలిసి పరామర్శించారు. ముందుగా హనుమారెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. మంత్రి వెంట ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ ఉన్నారు.

## కంటి వెలుగు కార్యక్రమాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే

అనంతగిరి, జనవరి 19 ప్రభాతవార్త

మండల కేంద్రమైన అనంతగిరి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నిర్వహిసు_్తన్న కంటి వెలుగు కార్యక్రమాన్ని ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ గురువారం పరిశీలించారు. వైద్యులు, సిబ్బందితో మాట్లాడి వివరాలను తెలుసుకున్నారు. అనంతరం పరీక్షలు చేయించుకోవడానికి వచ్చిన వారిని ఆప్యాయంగా పలకరించారు. వారికి కావాల్సిన పరీక్షలు నిర్వహించాలని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి చుండూరు వెంకటేశ్వర్లు, డాక్టర్లు కళ్యాణ్ చక్రవర్తి, రంజిత్‌రెడ్డి, యాతాకుల మధుబాబు, ఉపేందర్, వాణి తదితరులు పాల్గొన్నారు.

## అనాథ పిల్లల సంరక్షణ ఉద్యమానికి విరాళం

చిట్యాల,19జనవరి,ప్రభాతవార్త:

మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అనాథ పిల్లల సంరక్షణ ఉద్యమానికి కాంగ్రెస్ పార్టీ నాయకుడు దైద సుందరయ్య, ఫౌండేషన్ చైర్మన్ దైద రవీందర్ 10వేల 116 రూపాయల విరాళం అందజేశారు. గురువారం మండల కేంద్రంలోని శ్రీలక్ష్మి గార్డెన్స్‌లో మంద క్రిష్ణ మాదిగ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అనాథ పిల్లల సంరక్షణ ఉద్యమానికి తమవంతు పూర్తి మద్దతు తెలుపుతూ ఈ విరాళం మంద క్రిష్ణ మాదిగకు అందజేశారు.

## ఉచిత కంటి వెలుగు రెండో విడత వైద్య శిబిరాలను ప్రారంబించిన ఎమ్మెల్యే

సంస్థాన్‌నారాయణపురం, జనవరి 19 ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు అమలు చేస్తున్న కంటి వెలుగు శిబిరాలు దేశంలోని ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలుస్తున్నాయని మునుగోడు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి అన్నారు. ఉచిత కంటి వెలుగు రెండో విడత వైద్య శిబిరాలను ఆయన గురువారం మండలంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిఎం కేసిఆర్ దూర చూపుతోనే ఉచిత కంటి వెలుగు, రైతు బీమా, రైతు బంధు, కల్యాణ లక్ష్మీ, కేసిఆర్ కిట్లు, ఉచిత విద్యుత్ తదితర అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి సమర్థవంతంగా అమలు చేస్తున్న ఘతన సిఎం కేసిఆర్‌కే దక్కిందన్నారు. ఇటీవల ఖమ్మంలో నిర్వహించిన బిఆర్ఎస్ ఆవిర్భావ సభకు వచ్చిన ఇతర రాష్ట్రాల ముఖ్యమంత్రులు సైతం పథకం అమలు తీరును అభినందిస్తూ తమ రాష్ట్రాల్లో సైతం అమలు చేస్తామన్నారన్నారు. పేదలందరికి ఇంటి ముంగిటనే కంటి పరీక్షలను నిర్వహించి వారికి కంటి చూపు అందించేందుకు అవసరమైన ఆపరేషన్లు, అద్దాలు సైతం అందించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి గుత్తా ఉమాదేవి ప్రేమ్‌చందర్‌రెడ్డి, జెడ్పీటిసి వీరమల్ల భానుమతి వెంకటేశంగౌడ్, సింగిల్‌విండో చైర్మన్ జక్కిడి జంగారెడ్డి, స్పెషల్ ఆఫీసర్ మాన్యా నాయక్, ఎంపిడిఓ రాములు, మెడికల్ ఆఫీసర్ జ్యోస్న్న, ఎంపిఓ నరసింహారావు, సర్పంచు సికిలమెట్ల శ్రీహరి, ఎంపిటిసి గాలయ్య, వైద్య సిబ్బంది, గ్రామస్తులు తదితరులున్నారు.

## గూడూరు హేమలతరెడ్డికి ఘన సన్మానం

బీబీనగర్, జనవరి 19 ప్రభాతవార్త



యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్ మండలం గూడూరు గ్రామానికి చెందిన గూడూరు హేమలతారెడ్డి రవీంద్ర భారతి సాంస్కృతిక సేవా విభాగంలో ఉద్యోగినిగా విధులు నిర్వహిస్తూ సమాజ సేవలో సేవలందిస్తున్నారు. ఎందరికో ఆదర్శంగా నిల్చిన హేమలతారెడ్డి తెంగాణ సారస్వత పరిషత్‌లో తెలంగాణ భాష సాంస్కృతిక మండలి ఆద్వర్యంలో నిర్వహించిన తెలంగాణ దారి దీపాల పుస్తకావిష్కరణ సందర్భంగా వ్యవస్థాపక అధ్యక్షులు గంట జలందర్‌రెడ్డి ముఖ్య అతిధిలుగా, తెలంగాణ సాహిత్య అకాడమి పూర్వ అధ్యక్షులు నందిని సిద్దారెడ్డి, ప్రముఖ కవి, పూర్వ కార్యదర్శి, మేడ్చెల్ అదనపు కలెక్టర్ డా॥ఏనుగు నర్సింహారెడ్డిల చేతుల మీదుగా సర్టిఫికేట్, మెమెంటో అందించి శాలువా వేసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా నందిని సిద్దారెడ్డి మాట్లాడుతూ హేమలతారెడ్డి విధి నిర్వాహణలో బాధ్యత నెరవేరుస్తూ సామాజిక సేవలో శేష కృషి చేస్తూనే, మహిళా అభ్యున్నతికి నిరంతరం పాటుపడుతున్నారన్నారు. ప్రపంచ తెలుగు మహాసబల్లో అలుపెరుగని సేవలతో ప్రతి కవి, కవయిత్రిలందరికి సేవలందించి మంచి పేరు సంపాదించారన్నారు. తెలంగాణ సాహిత్య కార్యక్రమంలో ప్రముఖుల చేతుల మీదుగా తెలంగాణ ఆణిముత్యం అవార్డు కూడా అందుకున్నారన్నారు. ఇదే స్పూర్తితో మరింత ముందు కెళ్లాలని అభినందించారు. ఈ సందర్భంగా హేమలతారెడ్డి మాట్లాడుతూ సన్మానం అనేది బాధ్యతను మరింత పెంచిందని, మరింత శక్తితో సేవలందిస్తామన్నారు. అధ్యక్షులు జలందర్ రెడ్డికి, అతిధులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆత్మీయ భారతి సాహిత్య సేవా సంస్థ అధ్యక్షులు వాకిటి రాంరెడ్డి, సామాజిక సేవకురాలు ప్రమీలారెడ్డి, శారద, రవీంద్రభారతి సాంస్కృతిక సేవా ఉద్యోగులు, కవులు, కళాకారులు తదితరులున్నారు.

## మాకు విషం మీకు మందులా... ఫార్మా కంపెనీ వద్దే వద్దు

### పార్టీలకతీతంగా ఫార్మా కంపెనీని అడ్డుకుందాం

### గ్రామసభలో కంపెనీ నిర్మాణానికి వ్యతిరేకంగా తీర్మానం

మునుగోడు, జనవరి 19 ప్రభాతవార్త

మా బతుకుల్లో విషం చిమ్మి మీ జీవితాల కోసం మందులు తయారు చేసుకుంటారా అని కంపెనీలు వచ్చినాక మేము బతుకుతామా మా ఇండ్లు, పొలాలు వదిలి మేము ఎక్కడికి పోవాలే మంది ఎంగిలి చిప్పలు కడుక్కుంటూ మేం రోడ్డు పాలు కావాల్నా కిష్టాపురం గ్రామ రెవిన్యూ పరిధిలో ఏర్పాటు చేయబోతున్న ఫార్మా కంపెనీపై స్థానికుల స్పందన ఫార్మా కంపెనీలకు వ్యతిరేకంగా ప్రజలు చేపట్టిన ఆందోళన ఉధృతమవుతుంది. తమ ప్రాంతంలో పరిశ్రమ వద్దే వద్దంటూ స్థానికులు గ్రామ సభ ఏర్పాటు చేసి తీర్మానం చేశారు. పార్టీలకతీతంగా కిష్టాపురం గ్రామ రెవిన్యూ పరిధిలో ఏర్పాటు చేసే ఫార్మా కంపెనీని పార్టీలకతీతంగా గ్రామ ప్రజలు ప్రతి ఒక్కరు కంపెనీ ఏరా ్పటును బహిష్కరించేందుకు నడుం బిగించాలని ఎంపిటిసి భీమనపల్లి సైదులు అన్నారు. గ్రామపంచాయితీ కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన గ్రామసభలో ఫార్మా కంపెనీ నిర్మాణాన్ని అడ్డుకుని పూర్తిగా ఇక్కడి నుండి బహిష ్కరించేందుకు అందరూ పోరాడాలని గ్రామ ప్రజల ఆధ్వర్యంలో తీర్మానం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ నేటి వరకు ఫార్మా కంపెనీ అనుమతులను రద్దు చేయాలని, మండల పరిధిలోని ప్రభుత్వ కార్యాలయాల్లో, కలెక్టరేట్‌లో వినతులు ఇవ్వడం జరిగిందన్నారు. టీఎస్ బైపాస్ ద్వారా జారీ చేసిన అనుమతులను తక్షణమే రద్దు చేయాలని, ఫార్మా కంపెనీ నిర్మాణం జరిగే చోట చుట్టుపక్కల గ్రామాల ప్రజాప్రతినిధులతో కలిసి ఆందోళన కార్యక్రమం చేపట్టి నిర్మాణ పనులు నిలిపివేయడం జరుగుతుందన్నారు. ఇప్పటికే ఫార్మా కంపెనీలు ఉన్న చౌటుప్పల్, గుండ్రాంపల్లి, ఆరెగూడెం వంటి గ్రామాల్లో వాస్తవంగానే పరిస్థితి ఇబ్బందికరంగా ఉందన్నారు. కాలుష్య కోరల్లో చిక్కుకుని అల్లాడుతున్నామని స్థానికులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఫార్మా కంపెనీల ఏర్పాటుకు అనుమతిసూ_్త స్వచ్ఛంధంగా ముందుకు వచ్చామని, కంపెనీలు వస్తే మా గ్రామాలు బాగుపడతాయని ఆశతో ఏర్పాటుకు అంగీకరించామని, కాలుష్యం ఈ స్థాయిలో ఉంటుందని అనుకోలేదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నందిపాటి రాధ రమేష్, ఉపసర్పంచ్ ఆకుల అనిల్, గ్రామ పాలకవర్గం మారెమ్మ, రవి, భూపాల్, బోయ సతీష్, బిజెపి నాయకులు బోయ సురేష్, గ్రామ ప్రజలు, మహిళలు పాల్గొన్నారు.

## కంటివెలుగు నిర్వహణ సమావేశం

అడవిదేవులపల్లి,19జనవరి, ప్రభాతవార్త:

మండల పరిధిలోని బంగారికుంట తండా గ్రామ పంచాయితి కార్యాలయంలో గురువారం గ్రామ సర్పంచ్ కుర్ర సుజాత అధ్యక్షతన 2వ విడత కంటివెలుగు కార్యక్రమం నిర్వహణపై సమావేశం జరిగింది. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ఫ్రిభవరి 28నుండి మార్చి 4వరకు గ్రామంలో కంటివెలుగు కార్యక్రమం జరుగుతుందని గ్రామ ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ సమావేశంలో బిఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి కుర్ర శ్రీను, మొల్కచెర్ల ఎంపిటిసి కుర్ర కాంతి, కృష్ణకాంత్, పంచాయితీ కార్యదర్శి నరేష్, టీచర్ శేఖర్, మండల నాయకులు కరంటోతు రవి, రాజు, మోతీలాల్, ఫీల్డ్ అసిస్టెంట్ హరి, నరేష్ , శంకర్, వీర,వాసు,చిన్ని ,గణేష్, చందు.తదితరులు పాల్గొన్నారు.



# కంటి వెలుగును పకడ్బందీగా నిర్వహించాలి:ఎంపీపీ వంగాల ప్రతాప్‌రెడ్డి

పెద్దఅడిశర్లపల్లి,జనవరి19,ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న కంటి వెలుగు కార్యక్రమాన్ని అధికారులు పకడ్బందీగా నిర్వహించాలని ఎంపీపీ వంగాల ప్రతాప్‌రెడ్డి అన్నారు.గురువారం నాడు మండలంలోని అన్ని గ్రామపంచాయతి కార్యలయంలో కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రా రం బి ం చా రు.మండల కే ం ద్రం లోని గ్రా మ పం చాయతి కార్యలయంలో స్ధానిక ఎంపీపీ వంగాల ప్రతాప్‌రెడ్డి చేతుల మీదగా,గుడిపల్లి గ్రామంలో వైస్ ఎంపీపీ అర్వపల్లి సరితనర్సింహ్మా లు ప్రారంభించి అనంతరం కంటి వెలుగు శిభిరంలోని ఏర్పాట్లును పరిశీలించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశపెట్టిన కంటి వెలుగు కార్యక్రమాన్ని మండలంలోని ప్రజలందరు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు,కంటి వెలుగు పరీక్షలకు వచ్చేటప్పుడు ప్రతిఒక్కరు తమ యొక్క ఆధార్ కార్డును తప్పనిసరిగా తీసుకురావాలని కో రారు,ఈ కార్యక్రమంలో పిఏసీఎస్ చైర్మన్,బిఆర్‌ఎస్ పార్టీ మండల అద్యక్షులు యల్గూరి వల్లపురెడ్డి,ఎంపిడివో మో హన్‌రెడ్డి, సర్పంచ్ గోర్ల సైదమ్మశ్రీనివాస్,శీలం శేఖర్‌రెడ్డి, పిఏసీఎస్ వైస్ చైర్మన్ శ్రీను,బీసీసెల్ మండల అద్యక్షులు బోడ్డుపల్లి మహేందర్,జానారెడ్డి,కొండల్,కోటేష్,బోయ సుదాకర్‌రెడ్డి,పంచాయతీ కార్యదర్శులు వినోద్,మహేందర్,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# ప్రజాప్రతినిధులు,అధికారులు సమన్వయంతో పని చేయాలి

పెద్దఅడిశర్లపల్లి,జనవరి19,ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమా పథకాలను ప్రజలకు అందేలా చూడవలసిన బాద్యత ప్రతి ఒక్కరిపైన ఉన్నందని ఎంపీపీ వంగాల ప్రతాప్ రెడ్డి అన్నారు.గురువారం నాడు మండల కేంద్రంలోని మండల పరిషత్ అభివృద్ది కార్యలయంలో మండల సర్వసభ్య సమావేశం ఎంపీపీ వంగాల ప్రతాప్‌రెడ్డి అధ్యక్షతన నిర్వహించడం జరిగింది,ఈ సందర్భంగా మండలంలోని అధికారులు శాఖలవారిగా గ్రామాలలో జరిగిన అభివృద్ది పనుల గురించి సమావేశంలో వెల్లడించడం జరిగింది,ప్రజాప్రతినిధులు గ్రామాలలో ఉన్న సమస్యలను అధికారుల దృష్టికి తీసుపోవడం జరిగింది,ఈ సందర్భంగా ఎంపీపీ వంగాల ప్రతాప్‌రెడ్డి మాట్లాడుతూ ప్రజాప్రతినిధులు,అధికారులు గ్రామాలలో సమన్వయంతో పనిచేసినప్పడే మండల అభివృద్ది జరుగుతుందని అన్నారు.మండలంలో కొనసాగుతున్న కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రజలందరు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.మండలంలో నెలకొన్న ఉన్న సమస్యలను అధికారులు త్వరగతిన



పూర్తి చేయాలని అధికారులను ఆయన ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ అర్వపల్లి సరితనర్సింహ్మా, పిఏసీఎస్ చైర్మన్ యల్గూరి వల్లపురెడ్డి,ఎంపిడివో మోహన్‌రెడ్డి,అన్ని గ్రామాలప్రజాప్రతినిధులు,అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్రం దేశానికి ఆదర్శం

వేముపల్లి, జనవరి 19 ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్ర సారధి ముఖ్యమంత్రి కెసిఆర్ నాయకత ్వంలో విద్య, వైద్య రంగాల్లో రాష్ట్ర ప్రభుత్వం గణనీయమైన అభివృద్ధిని సాధించి భారతదేశానికి ఆదర ్శంగా నిలుస్తుందని తెలంగాణ శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రెండవ విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని గురువారం వేములపల్లి మండల కేంద్రంలోని రైతు వేదికలో మిర్యాలగూడ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావుతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అందత్వాన్ని నివారించి అందరికి కంటి వెలుగు అందించాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి కెసిఆర్ కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర విభజన అనంతరం ఉమ్మడి నల్లగొండ జిల్లాలో మూడు మెడికల్ కళశాలలు ఏర్పాటు చేయగా మరో ఏడు కళాశాలలు త్వరలోనే ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. వైద్యరంగంతో పాటు విద్యకు ప్రాధాన్యత కల్పిస్తూ ఒక వెయ్యి రెసిడెన్షియల్ పాఠశాలను ఏర్పాటు చేసిన ఘనత తెలంగాణ ప్రభుత్వానికే దక్కిందన్నారు. కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ వినియోగించుకుని విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఎమె ్మల్యే నల్లమోతు భాస్కర్‌రావు



మాట్లాడుతూ నియోజకవర్గ పరిధిలో 28 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను ఏర్పాటు చేసి 27మంది వైద్యులను నియామకం చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆగ్రోస్ డెవలప్‌మెంట్ చైర్మన్ తిప్పన విజయసింహారెడ్డి, జాయింట్ కలెక్టర్ ఖుష్బూ, డిప్యూటి డిఎంహెచ్‌ఓ డా.కేస రవి, ఎంపిపి పుట్టల సునీత, జడ్పీటిసి ఇరుగు మంగమ్మ, వైస్ ఎంపిపి పాదూరు గోవర్ధని, ఎంపిడిఓ అజ్మీరా దేవిక, మండల వైద్యాధికారి డా.సుచరిత, కంటి వెలుగు శిభిరం వైద్యబృందం డా.రోహిత్, శ్రీదేవి, పద్మ, శైలజ, దివ్యభారతితో పాటు స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలి

## -ఎంపిపి పోకల శ్రీవిద్య

మాడ్గులపల్లి, జనవరి 19 ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న కంటి వెలుగు కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములై సద్వినియోగం చేసుకోవాలని ఎంపిపి పోకల శ్రీవిద్య అన్నారు. గురువారం మాడ్గులపల్లి మండలం పాములపాడు గ్రామంలోని ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రంలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు రెండవ విడత కార్యక్రమాన్ని జడ్పీ కోఆప్షన్ సభ్యుడు మహమ్మద్ మోసిన్‌ఆలీతో కలిసి ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా మండల వైద్యాధికారి డా.సంజయ్ మాట్లాడుతూ పాములపాడు గ్రామపంచాయతీలో 2615 మంది జనాభాకు గాను ఈనెల 19 నుంచి ఫిబ్రవరి 2వ తేదీ వరకు కంటి వెలుగు వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి కళ్ళజోళ్లు, మందులు ఉచితంగా అందించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ యాతం



లక్ష్మినరేందర్‌రెడ్డి, ఎంపిటిసి యాతం కళింగరెడ్డి, ఎంపిపి సలహాదారు పోకల రాజు, పోరెడ్డి కోటిరెడ్డి, చింతకాయల సైదులుయాదవ్, కర్ర ఇంద్రారెడ్డి, ఎంపిడిఓ దండ జితేందర్‌రెడ్డి, ఎంపిఓ రవికుమార్, ఎపిఎం నిజామొద్దీన్, ఆర్ఐ అక్తర్‌ఆలీ, కంటి వెలుగు వైద్య బృందం డా.సత్యనారాయణ, జానయ్య, రాణి, జినాత్, జహన్, జ్యోతితో పాటు స్థానిక ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలి

హాలియా, ప్రభాతవార్త. డిసెంబర్ 19:



ప్రభుత్వం ప్రతిష్టాత్మాకంగా చేపట్టిన రెండవ విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ ఇరిగి పెద్దులు, జిల్లా స్పెషల్ అఫీసర్ రాజ్‌కుమార్ అన్నారు. గురువారం అన్నారం గ్రామంలో కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడుతూ రాష్ట్రంలోని పేద ధనిక కులమతాల తేడా లేకుండా అవసరం ఉన్న ప్రతి ఒక్కరికి ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించడం రాష్ట్రానికే కాదు భారతదేశానికి గొప్ప నిదర్శనమన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఅర్ అలోచన రాష్ట్ర అభివృద్ది , ప్రజల సంక్షేమం కొరకే ఇలాంటి మహోన్నత కార్యక్రమాలు చేపడుతున్నారన్నారు. అదే విధంగా పులిమామిడి గ్రామంలో అనుముల మండల ఎంపీపీ పేర్ల సుమతిపురుషోత్తం కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు కూరాకుల వెంకటేశ్వర్లు, సర్పంచ్ సత్యనారాయణరెడ్డి, రాములు, సింగారం మహేష్, గుంజ రామకృష్ణ, డాక్టర్లు, అశా వర్కర్‌స, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# వైద్య సిబ్బంది శ్రద్ధగా పని చేయాలి

## - ఎంపిపి కొట్టె పద్మసైదేశ్వరరావు

మేళ్ళచెరువు జనవరి 19 ప్రభాతవార్త



స్థానిక గ్రామపంచాయితీ కార్యాలయంలో గురువారం కంటి వెలుగు పథకంను ఎంపిపి కొట్టె పద్మ సైదేశ్వరరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రారంభ సభలో ఎంపిపి మాట్లాడుతూ కంటి వెలుగు పథకం పట్ల వైద్య సిబ్బంది శ్రద్ధగా, బాధ్యతగా పని చేయాలని, మండల ప్రజలందరికీ మేలు జరగాలని కోరారు. కంటి వెలుగు పథకంప్రజలకు చాలా మంచిగా ఉపయోగపడే పథకమని, మండల ప్రజలందరికీ శ్రద్ధతో కంటి పరీక్షలు నిర్వహించి కంటి అద్దాలు ఇవ్వాలని, అవసరం ఉన్న వారికి కంటి ఆపరేషన్లు నిర్వహించాలని కోరారు. గ్రామాలలోని సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, అన్ని వార్డుల సభ్యులు, సహకార సంఘాల సభ్యులు, రైతుసంఘాల సభ్యులు ఈ పథకంనుప్రజలకు అందేవిధంగా ప్రజా ప్రతినిధులంతా శ్రద్ధ పెట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో మహ్మద్ ఇసాక్‌హుస్సేన్, జడ్‌పిటిసి శాగంరెడ్డి పద్మగోవిందరెడ్డి, ఎస్ఐ సురేష్ యాదవ్, సర్పంచ్ పందిళ్లపల్లి శంకరరెడ్డి, కార్యదర్శి ఇర్ల నారాయణరెడ్డి, స్పెషల్ ఆఫీసర్ విజయేందర్‌రెడ్డితోపాటు ప్రజాప్రతినిధులు, వైద్యసిబ్బంది,ఆశా కార్యకర్తలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# ఉచిత పశువైద్య శిబిరాలు రైతులు వినియోగించుకోవాలి

తిరుమలగిరి జనవరి 19 ప్రభాతవార్త



పాడి పశువులు గ్రామీణాభివృద్ధి కోసం ప్రభుత్వం నిర్వహిస్తున్న ఉచిత పశు వైద్య శిబిరాలను వినియోగించుకోవాలని ఏడి డాక్టర్ రవిప్రసాద్ కోరారు. గురువారం మండలంలోని తాటిపాముల గ్రామంలో ఉచిత పశువైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పశు వైద్యశాఖ ఆధ్వర ్యంలో ప్రతి గ్రామంలో పశువులకు వైద్య పరీక్షలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వెటర్నరీ డాక్టర్ రజిత, డా.మమత, గోపాలమిత్ర, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# చెరువులపై రజకులకు హక్కు కల్పించాలి

*తిరుమలగిరి జనవరి 19 ప్రభాతవార్త*

343 జివో అమలు చేసి రజకులకు చెరువులపై హక్కులు కల్పించాలని చాకలి అయిలమ్మ విజ్ఞానకేంద్రం వ్యవస్థాపక అధ్యక్షులు అమరగాని సైదులు కోరారు. గురువారం తిరుమలగిరి మండలంలోని రెవిన్యూ కార్యాలయంలో అదనపు కలెక్టర్ మోహన్‌రావుకు రజకసంఘం ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపల్‌కేంద్రంలో ఉన్న రజకులకు జివో.నెం.343 అమలు పరుస్తూ ఉపాధి కల్పించే విధంగా చెరువులపైన రజకులకు హక్కులు కల్పిస్తూ జివోను అమలు పరచాలని కోరారు. సూర్యపేట అదనపు కలెక్టర్ మోహన్‌రావు, సూర్యపేట జిల్లా ఫిషర్‌మాన్ ఆఫీస్‌కు పంపిస్తామని తెలిపారు. అలాగే కార్తిక్ గేటు ఎదురుగా అయిలమ్మవిగ్రహం ఏర్పాటుకు స్థలాన్ని పరిశీలించారు. ఈ కార్య క్రమంలో రాష్ట్ర కోశాధికారి ఆంజనేయులు,రాష్ట్ర సోషల్ మీ డియా ఇంఛార్జ్ రామచంద్రరాజు, తిరుమలగిరి రజక యూత్ అధ్యక్షులు పులిమామిడి నాగరాజు, సహాయ కార్యద ర్శి మరిపెల్లి సైదులు, ప్రచార కార్యదర్శి ప్రవీణ్, నలుగూరి ఉప్పలయ్య, రజకకులపెద్దలు అమరగంటి సోమయ్య, నలుగూరి రమేష్, రెడ్డిరాజుల అర్వపల్లి, పులిమామిడి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## కంటి వెలుగు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి

### - డిసిఎంఎస్ వైస్ చైర్మన్ దుర్గంపూడి

*దామరచర్ల జనవరి 19 ప్రభాతవార్త*

అంధత్వ నివారణ కోసం తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రెండవ విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని డిసిఎంఎస్ ఉమ్మడి జిల్లాల వైస్ చైర్మన్ దుర్గంపూడి నారాయణరెడ్డి అన్నారు.గు రువారం మండలంలోని బాలాజీనగర్, బెట్టెతండాలలో కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ పేద ప్రజల అభివృద్ధే ధ్యేయంగా ముందుకు దూసుకుపోతున్న తెలంగాణ ప్రభుత్వం అంధత్వ నివారణ కోసం ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించడంతోపాటు అవసరమైన వారికి ఆపరేషన్లు, కళ్ల ద్దాలను ఉచితంగా అందజేస్తుందని ఇటువంటి మంచి కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని కో రారు. షెడ్యూల్ ప్రకారం అన్ని గ్రామపంచాయితీలలో రెండు బృందాలు శిబిరాలు నిర్వహిస్తారని అన్నారు.



ఈ కా ర్యక్రమంలో మండల ప్రత్యేక అధికారిణి పోరెడ్డి నాగమణి, ఎండివో క్రిష్టమూర్తి, ఇంఛార్జ్ తహసిల్దార్ ఖాదర్, వాడపల్లి ఎస్ఐ ఎం.రవికుమార్, వైద్యాధికారి శ్రీనాధ్, నాగేశ్వరరావు, రైతు సమన్వయ సమితి మండల నాయకులు కుందూరు వీరకోటిరెడ్డి, ఎంపిపి నందిని, జడ్‌పిటిసి ఆంగోతు లలిత, ఎంపివో మోసిన్, ఆయా గ్రామాల సర్పం చ్‌లు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## కంటి వెలుగు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి

### -శాసనమండలి చైర్మన్ గుత్తా

*మిర్యాలగూడ క్రైం, జనవరి 19 ప్రభాతవార్త*

అందత్వ నివారణ కొరకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటివెలుగు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి అన్నారు. కంటివెలుగు 2వ విడత కార్యక్రమాన్ని గురువారం పట్టణంలోని బాపూజీనగర్, షాబునగర్ రైతువేదిక, వడ్డెర కమ్యూనిటిహాల్‌తో పాటు వెంకటాద్రిపాలెంలో నిర్వహించిన కంటి వెలుగు కార్యక్రమాన్ని ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు, అదనపు కలెక్టర్ కుష్బుగుప్త, మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్, రాష్ట్ర అగ్రోస్ కార్పోరేషన్ చైర్మన్ తిప్పన విజయసింహారెడ్డితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఈనెల 19 నుండి జూన్ 15 వరకు నిర్వహించే కంటి వెలుగు కార్యక్రమంలో 18 ఏళ్లు పైబడిన వారందరు కంటి సమస్యలపై పరీక్షలు చేయించుకోవడంతో ఉచితంగా కంటి అద్దాలు పొందవచ్చునన్నారు. ఈ కార్యక్రమంలో అర్డీఓ బి.చెన్నయ్య, ఎంపిపి నూకల సరళహన్మంతరెడ్డి, వైస్‌చైర్మన్ కుర్రా



కోటేశ్వర్‌రావు, మున్సిపల్‌మాజీ చైర్‌పర్సన్ తిరునగరు నాగలక్ష్మి, వైస్‌ఎంపిపి అమరావతి సైదులు, డిప్యూటి డిఎంహెచ్‌ఓ కేసా రవి, మున్సిపల్ కమిషనర్ రవీంద్రసాగర్, కౌన్సిలర్ ఉదయ్‌భాస్కర్‌తోపాటు పత్తిపాటి నవాబ్, ఉబ్బపల్లి మధు, బాబా, ఎస్‌అర్‌పి బక్కయ్య, సర్పంచులు చిర్ర మల్లయ్యయాదవ్, బారెడ్డి అశోక్‌రెడ్డి, రవీందర్, రైతుబంధు మండల సమితి అధ్యక్షుడు ఏడుకొండల్, చిట్టిబాబునాయక్, పెద్ది శ్రీనివాస్‌గౌడ్, పిన్నబోయిన శ్రీనివాస్‌యాదవ్, ఒగ్గు జానయ్య, అంజన్‌రాజు తదితరులు పాల్గొన్నారు.

## అందత్వ నివారణకే కంటి వెలుగు: ఎంపిపి సరళహన్మంతరెడ్డి

*కొత్తగూడెం(మిర్యాలగూడరూరల్), జనవరి 19 ప్రభాతవార్త*

అందత్వ నివారణకే కంటి వెలుగు కార్యక్రమమని మిర్యాలగూడ ఎంపిపి నూకల సరళహన్మంతరెడ్డి అన్నారు. గురువారం మండలంలోని కొత్తగూడెంలో కంటివెలుగు 2వ కార్యక్రమాన్ని సర్పంచ్ మద్దెల శ్రీలతో కలిసి అమె ప్రారంభించారు. ఈ సందర్భంగా అమె మాటాడుతూ మండలంలోని వైద్యఅరోగ్య సిబ్బంది, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారుల సమన్వయంతో వంద రోజుల పనిదినాల్లో నిర్వహించే ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. కంటి వెలుగు పరీక్ష కేంద్రాల వద్ద సిబ్బందికి అవసరమైన వసతులను స్థానిక పంచాయతీ కార్యదర్శులు, సర్పంచులు ఏరాప్టు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి గురవయ్య(ఇజ్రాయిల్), వైద్యాధికారి మోయిజ్, హెచ్ఇఓ ప్రభాకర్, కంటి వెలుగు వైద్యులు పూర్ణచంద్రుడు, బిఅర్ఎస్ సీనియర్ నాయకులు నూకల హన్మంతరెడ్డి , పంచాయతీ కార్యదర్శి నవీన్‌కుమార్, ఎన్ఎంలు, అశావర్కర్లు, అంగన్‌వాడీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించిన మున్సిపల్ చైర్మన్

*తిరుమలగిరి జనవరి 19 ప్రభాతవార్త*



రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన కంటి వెలుగు కార్యక్రమాన్ని మున్సిపల్ చైర్‌పర్సన్ పోతరాజు రజిని రాజశేఖర్ ప్రారంభించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ గ్రామంలోనిప్రతి ఒక రుకంటి పరీక్షలు నిర్వహించుకొని అవసరమైన వారు కంటి అద్దాలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ రఘునందన్‌రెడ్డి, మునిస్పల్ కమీషనర్ దండు శ్రీను, మారెకెట్ కమిటి చైర్మన్ స్రవంతి సతీష్‌కుమార్, వార్డు కౌన్సిలర్ భాస్కర్, 6వ వార్డు కౌన్సిలర్ శ్రీలత, 13వ వార్డు కౌన్సిలర్ సరిత, 15వ వార్డు కౌన్సి లర్ శ్రీలతరాముగౌడ్, వైద్యాధికారులు తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగుడికి లయన్స్‌క్లబ్ చేయూత

*దామరచర్ల జనవరి 19 ప్రభాతవార్త*



దామరచర్ల మండలకేంద్రానికి చెందిన దివ్యాంగ బాలుడు పోకబత్తిని కరుణాసాగర్‌కు గురువారం మిర్యాలగూడ లయన్స్‌క్లబ్ వారు వీల్ చైర్‌లను అందజేశారు. నిరుపేద దళిత కుటుంబమైన దేవకుమార్, మణెమ్మల సంతానమైనకరుణాసాగర్ పుట్టుకతోనే వైకల్యం సంభవించినప్పటికీ తల్లిదండ్రులు కూలి పనులు చేసుకుంటూనే ఆప్యాయంగా పెంచుకుంటున్నారు. వీరి పరిస్థితిని చూసిన లయన్స్‌క్లబ్ మిర్యాలగూడ సభ్యులు సామాజిక సేవలో భాగంగా వీల్ చైర్ అందించారు. స్థానిక ఎమ్మెల్యే భాస్కర్‌రావు మాట్లాడుతూ దివ్యాంగుల కోసం ప్రభుత్వంఅనేక పథకాలు అమలు చేస్తుందని దానితోపాటు స్వచ్ఛంద సంస్థలు కూడా ముందుకు వచ్చి తమ వంతు సహాయం చేయడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో దామరచర్ల టిఆర్ఎస్ యువజన సంఘం అధ్యక్షులుబైరం గోపి తదితరులున్నారు. వైద్య సిబ్బంది శ్రద్ధగా పని చేయాలి

## కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించిన మున్సిపల్ చైర్మన్



*తిరుమలగిరి జనవరి 19 ప్రభాతవార్త*

రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన కంటి వెలుగు కార్యక్రమాన్ని మున్సిపల్ చైర్‌పర్సన్ పోతరాజు రజిని రాజశేఖర్ ప్రారంభించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ గ్రామంలోనిప్రతి ఒక రుకంటి పరీక్షలు నిర్వహించుకొని అవసరమైన వారు కంటి అద్దాలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ రఘునందన్‌రెడ్డి, మునిస్పల్ కమీషనర్ దండు శ్రీను, మారెకెట్ కమిటి చైర్మన్ స్రవంతి సతీష్‌కుమార్, వార్డు కౌన్సిలర్ భాస్కర్, 6వ వార్డు కౌన్సిలర్ శ్రీలత, 13వ వార్డు కౌన్సిలర్ సరిత, 15వ వార్డు కౌన్సి లర్ శ్రీలతరాముగౌడ్, వైద్యాధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం అందజేత



త్రిపురారం, జనవరి 19 (ప్రభాతవార్త)

మండలకేంద్రానికి చెందిన యువజన కాంగ్రెస్ నాయకుడు కొసిరెడ్డి నరేష్ అనారోగ్యంతో బాధపడుతుండగా 1997 బ్యాచ్‌కి చెందిన పూర్వ విద్యార్థులు రూ.52వేలు అర్థిక సహాయాన్ని గురువారం అయనకు అందజేశారు. స్నేహమేరా జీవితం..స్నేహమేరా శాశ్వతం అనే పదానికి వాస్తవ రూపాన్ని ఇస్తూ 1996-97 పదవ తరగతి విద్యార్థులు అయనకు అర్థిక సహాయాన్ని అందజేశారు.

## సదరానికి దరఖాస్తుల అహ్వానం

త్రిపురారం,జనవరి 19 (ప్రభాతవార్త)

వికలాంగులు వికలత్వ నిర్ధారణ కొరకు అవసరమైన దృవీకరణ పొందేందుకు జిల్లా కేంద్ర అసుపత్రిలో ఈనెల 19 నుండి 24,31వ తేది వరకు అవకాశం ఉందని, అభ్యర్థులు అన్‌లైన్‌లో అదార్‌కార్డులో నిర్ణీత సమయంలో స్లాట్‌బుక్ చేసుకోవాలని ఎంపిడిఓ అలివేలుమంగమ్మ తెలిపారు. గురువారం అమె మాట్లాడుతూ సదరం కార్యాలయం వద్ద నిర్వహించే వైద్య నిర్ధారణ పరీక్షలకు మీ-సేవా రశీదులో తెలుపబడిన తేదీల్లో హాజరుకావాలన్నారు. అమె వెంట కలకొండ శివలున్నారు.

## ఎంపిడిఓకు ఫిర్యాదు

త్రిపురారం, జనవరి 19 (ప్రభాతవార్త)

మండల పరిషత్ అధ్యక్షురాలు గౌరవ సలహాదారుడు అనుముల శ్రీనివాస్‌రెడ్డి, జడ్‌పిటిసి ధనావత్ భారతీ భర్త ధనావత్ భాస క్ర్‌రనాయక్ ప్రభుత్వ అధికార కార్యక్రమాల్లో వేదికలపై కూర్చోడం సరైంది కాదని టిఎంఆర్‌పిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు అవిరెండ్ల సైదులు అధ్వర్యంలో గురువారం ఎంపిడిఓ అలివేలుమంగమ్మకు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ మండల సర్వసభ్య సమావేశంలో ఎన్నికైన ప్రజాప్రతినిధులు, అధికారులతో పాటు గౌరవ సలహాదారుడు హోదాలో అయన వేదికపై కూర్చోడం, ధనావత్ భాస క్ర్‌రనాయక్ సర్వసభ్య సమావేశాలకు హాజరుకావడంతో పాటు అధికారులను ప్రశ్నించడం, అధికారిక సమావేశాలు, సమీక్షా సమావేశాల్లో వారు మాట్లాడుతూ శోచనీయమన్నారు. వెంటనే అయా కార్యక్రమాల్లో వారిని పాల్గొనకుండా చూడాలని వినతిపత్రంలో కోరారు. అయన వెంట విజయ్, బైరం నర్సింహ్మా, జేరిపోతుల నాగయ్యలున్నారు.

## అనుమతి లేని వెంచర్లపై చర్యలు తీసుకుంటామం: డిపిఓ

మిర్యాలగూడ రూరల్, జనవరి 19 (ప్రభాతవార్త)



అనుమతి లేని వెంచర్లపై చర్యలు తీసుకుంటామని డిపిఓ విష్ణువర్ధన్‌రెడ్డి అన్నారు. గురువారం మిర్యాలగూడ మండలం జప్తీవీరప్పగూడెం గ్రామంలో ఏర్పాటు చేస్తున్న వెంచర్ని అయన తహశీల్దార్ అనిల్‌తో కలిసి పరిశీలించారు. అనంతరం అయన మాట్లాడుతూ వెంచర్ ఏర్పాటు అనవాళ్లు లేవని, అనుమతుల మేరకు ఏర్పాటు చేయాలని అదేశించారు. నిబంధనల మేరకు గ్రామపంచాయతీకి రిజిస్ట్రేషన్ చేయాలని అదేశలిచ్చారు. అదే విధంగా తహశీల్దార్ అనిల్ మాట్లాడుతూ ప్రభుత్వ భూమిని లబ్దిదారులు సాగు చేసుకోవాలని లేదంటే హద్దుల గురించి పెన్సింగ్ ఏర్పాటు చేస్తామన్నారు. వారి వెంట ఎంపిఓ వీరారెడ్డి, అర్ఐ శ్యామ్‌లున్నారు.

# దేశంలోనే ఆదర్శవంతమైన పథకం కంటి వెలుగు

తుర్కపల్లి (ప్రభాతవార్త):



తెలంగాణ రాష్ట్రంలో సంపూర్ణ అందత్వ నిర్మూలన కోసం ముఖ్యమంత్రి కేసీఆర్ కంటి వెలుగు పథకాన్ని ప్రారంభించినట్లు దేశంలోనే ఆదర్శవంతమైన పథకమని ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్‌రెడ్డి, కలెక్టర్ ప్రమేలసత్పతిలు అన్నారు. గురువారం తుర్కపల్లి మండలం ములకలపల్లి గ్రామంలో రెండో విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రాష్ట్రంలో పౌరులందరికీ కంటి పరీక్షలు, ఉచితంగా అద్దాలను, మందులను అందజేస్తారని, తీవ్రమైన వ్యాధుల నివరణపై ప్రజలకు అవగాహన




కల్పిస్తారని అన్నారు. కంటి వెలుగు కార్యక్రమంలో భాగంగా కంటిచూపు సమస్యలతో బాధపడుతున్న ప్రజలకు వైద్య సేవలు అందించాలన్న ఉద్దేశంతో ప్రభుత్వం ఈ వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని అన్నారు. ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ గుణాంకాల ప్రకారం రాష్ట్రంలో 25% మంది ప్రజలు కంటి సమస్యలతో బాధపడుతున్నారని, శుక్లాలు 43%, బాల్యం అందత్వం నాలుగు శాతం, నెలలు నిండని శిశువులకు నాలుగు శాతం, డయాబెటిస్ రేటినోపతి ఏడు శాతం, చూపు మందగించడం మూడు శాతం, నీటి కాసులు ఏడు శాతంతో బాధపడుతున్నారని, దేశంలో ఎక్కడిలేని విధంగా అనేక సంక్షేమ పథకాల్లో భాగంగా కంటి వెలుగు పథకం ఒకటని, ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకొని సంపూర్ణ అందత్వ నిర్మూలన రాష్ట్రంగా తీర్చిదిద్దాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ భూక్యా సుశీల రవీందర్‌నాయక్, జెడ్పివైస్ చైర్మన్ బిక్కు నాయక్, మండల స్పెషల్ ఆఫీసర్ జి.శ్యాంసుందర్, ఎంపీడీవో నూనె ఉమాదేవి, పిహెచ్సి డాక్టర్ సుధీర్‌రెడ్డి, సర్పంచ్ ఇమ్మడి మల్లప్ప, కంటి వెలుగు ప్రోగ్రాం ఆఫీసర్ వినోద్, పిఎసిఎస్ చైర్మన్ సింగిరెడ్డి నరసింహారెడ్డి, టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు పిన్నపురెడ్డి నరేందర్‌రెడ్డి, వైస్ ఎంపీపీ మహాదేవుని శ్రీనివాస్, ఎంపిటీసీ పలుగుల నవీన్ కుమార్, సర్పంచులు పోగుల ఆంజనేయులు, వెన్నుకుచ్చి రామ్మోహన్ శర్మ, కో ఆప్షన్ సభ్యుడు రహమత్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, పిఏసిఎస్ డైరెక్టర్లు ఆరోగ్య కేంద్రం సిబ్బంది, ప్రజాప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అంధత్వం లేని సమాజం కోసం కంటి వెలుగు

నార్కట్‌పల్లి, జనవరి 19 (ప్రభాతవార్త)



తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ అంధత్వం లేని సమాజం కోసం కంటి వెలుగు కార్యక్రమాన్ని అమలు చేస్తున్నారని నల్లగొండ జిల్లా ప్రజాపరిషత్ చైర్మన్ బండ నరేందర్ రెడ్డి అన్నారు.తెలంగాణ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న కంటి వెలుగు రెండవ విడత కార్యక్రమంలో భాగంగా మండలంలోని అక్కెనపల్లి గ్రామ పంచాయితీ కార్యాలయంలో అయన ప్రారంభించి మాట్లాడారు.ఈ కార్యక్రమంలో ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా కోటి యాభై లక్షల మందికి కంటి పరీక్షలు చేయాలని ప్రభుత్వం దృఢ సంకల్పంతో అన్ని సౌకర్యాలతో నిర్వహిస్తున్నట్లు అయన



తెలిపారు.ప్రజాప్రతినిధులు సమన్వయంతో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సూచించారు.వివిధ కరాల పాయింట్ గ్లాసులు బార్‌కోడ్‌తో అందుబాటులో ఉంచారని, ఇటువంటి మహత్తర కార్యక్రమాన్ని ప్రజలందరూ సద్వినియోగ పరుచుకోవాలని, అద్దాలు కాకుండా శస్త్రచికిత్స అవసరమయిన వారికి ప్రత్యేక క్యాంపు నిర్వహిస్తామని అన్నారు.కార్యక్రమంలో నార్కట్‌పల్లి ఎంపిపి సూదిరెడ్డి నరేందర్ రెడ్డి, వైస్ ఎంపిపి కల్లూరి యాదగిరి, పిఎసిఎస్ చైర్మన్ మధుసూధన్ రెడ్డి, స్థానిక సర్పంచ్ చంద్రశేఖర్, ఎంపిటిసి కనుకు అంజయ్య, సర్పంచ్‌లు ఈద మాధవి నర్సింహ్మా, దాసరి రాజు, ఎడమ శేఖర్ రెడ్డి, మండల నాయకులు కుమార స్వామి, మండల స్పెషల్ ఆఫీసర్ వెంకయ్య, మండల అభివృద్ధి అధికారి యాదగిరి, ఇంచార్జ్ తహశిల్దార్ మురళి మోహన్,మెడికల్ ఆఫీసర్ అరుంధతి, వినయ్ కుమార్, ఎంపిఓ సత్యనారాయణ, నక్కలపల్లి ఉపసర్పంచ్ శ్రీపతి సైదులు,సత్యనారాయణ, భాషపాక రవి కుమార్,నాయకులు మరియు వైద్య సిబ్బంది, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కంటి వెలుగును ప్రతీ ఒక్కరూ సద్వినియోగపరుచుకోవాలి

నార్కట్‌పల్లి, జనవరి 19 (ప్రభాతవార్త)



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన కంటి వెలుగు కార్యక్రమం తొలివిడత విజయవంతంగా ఉత్తమ ఫలితాలను ఇవ్వడంతో రెండో విడతలో అందరికీ దృష్టి లోపాలను గుర్తించి వారికి తగిన అద్దాలను అందించడానికి అన్ని ఏర్పాట్లు చేసింది, దీనిని ప్రజలు సద్వినియోగ పరుచుకోవాలని నార్కట్‌పల్లి మండల ప్రజా పరిషత్ అధ్యక్షుడు సూదిరెడ్డి నరేందర్ రెడ్డి అన్నారు.గురువారం మండలంలోని ఎల్లారెడ్డిగూడెం గ్రామంలో కంటి వెలుగు కార్యక్రమాన్ని అయన ప్రారంభించి మాట్లాడారు.మండల అధికారులు, ప్రజాప్రతినిధులు, ఆరోగ్య సిబ్బంది అందరూ సమన్వయంతో అర్హులైన ప్రతీ ఒక్కరిని గుర్తించి వారికి లబ్ది చేకూర్చాలని అన్నారు.కార్యక్రమంలో వైస్ ఎంపిపి కల్లూరి యాదగిరి, ఎంపిటిసి మూకల రాజిరెడ్డి, స్థానిక సర్పంచ్ మేడి పుష్పలత శంకర్, జిల్లా వైద్య స్పెషల్ ఆఫీసర్ వెంకయ్య, డిప్యూటీ డిఎమ్‌హెచ్ఓ అరుంధతి, మండల తహశిల్దార్ మురళిమోహన్, ఎంపిడిఓ యాదగిరి, మార్కెట్ వైస్ చైర్మన్ కొండూరు శంకరయ్య, ఉపసర్పంచ్ వద్దె భూపాల్ రెడ్డి, మండల వైద్యాధికారి , వార్డు సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## కంటి వెలుగు పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి

*తిరుమలగిరి సాగర్, జనవరి 19, ప్రభాతవార్త:*



కంటి వెలుగు పథకాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ భగవాన్‌నాయక్ అన్నారు. గురువారం తిరుమలగిరి మండలంలోని శీతలతండా గ్రామంలో కంటి వెలుగు పథకాన్ని ప్రారంభించారు. అనంతరం అయన మాట్లాడుతూ మండలంలోని ప్రజలకు ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించి అవసరం ఉన్న వారికి మందులు, కళ్ల అద్దాలు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని మండలంలోని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని అయన సూచించారు. రెండో విడత కంటి వెలుగును చక్కగా నిర్వహించేందుకు వైద్యాధికారులు, సూపర్ వైజర్లు, డేటా ఎంట్రీ అపరేటర్లు, ఏఎన్‌ఎంలు, అశా కార్యకర్తలకు ట్రైనింగ్ ఇచ్చినట్లు తెలిపారు. పంచాయతీలు, రైతు వేదికలు, కమ్యూనిటీ భవనాలను కంటి వెలుగు శిబిరాల కోసం వాడుతున్నారు. సోమవారం నుంచి శుక్రవారం వరకు కంటి వెలుగు శిబిరాలు పని చేస్తాయన్నారు. ప్రజలు ఈ సమయంలో శిబిరాలకు వెళ్లి కంటి పరీక్షలు చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో గ్రామస్థులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

## మైనార్టీ కార్పొరేషన్ లోన్ కోసం ఇంటర్వ్యూ


*తుర్కపల్లి ప్రభాతవార్త:*



తుర్కపల్లి మండలానికి మైనారిటీ కార్పొరేషన్ సంబంధించి రూ.1లక్ష యూనిట్ ఒకటి కేటాయించుటకు ఎంపీడీవో కార్యాలయంలో గురువారం ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో నూనె ఉమాదేవి, ఎంపీఓ వెంకటేశ్వర్లు, సీనియర్ అసిస్టెంట్ ప్రవీణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## సిసి రోడ్లకు అధిక ప్రాధాన్యత

*డిండి, జనవరి 19 ప్రభాతవార్త*



డిండి పట్టణంలో అంతర్గతరోడ్ల నిర్మాణానికి(సి సి రోడ్లు )అధిక ప్రాధాన్యతనిస్తున్నట్లు డిండి గ్రామ సర్పంచ్ మేకల సాయమ్మకాశన్న అన్నారు. పట్టణంలోని 10,13వ వార్డులలో 15లక్షలతో ఎమ్మెల్యే గారి నిధులతో చేపడుతున్న సీసీ రోడ్డు నిర్మాణపనులను ప్రారంబించారు. డిండి పట్టణాన్ని ఆదర్శ గ్రామ పంచాయతీగా మారుస్తానన్నారు. గ్రామ పంచాయతీ అభివృద్ధికి బిఆర్ఎస్ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో డిండి మత్స్య శాఖ చైర్మన్ మేకల కాశన్న,డిండి బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు గిరామోని శ్రీనివాస్, డిండి మండల పార్టీ ఉపాధ్యక్షులు బాధమోని శ్రీనివాస్ గౌడ్, డిండి మండల పార్టీ సహాయ కార్యదర్శి బలముల తిరుపతయ్య, డిండి మండల బిఆర్ఎస్ మైనారిటీ అధ్యక్షులు ఎం.ఏ.కలీం, డిండి మండల బిఆర్ఎస్‌వి అధ్యక్షులు గుర్రం సురేష్, వార్డ్ మెంబర్లు ఎం.డి.నిరంజన్, గడ్డమిది సాయి, భూషిపాక బాలయ్య బిఆర్ఎస్ నాయకులు పొలం ఈశ్వర్, వంగాల శేఖర్ రెడ్డి, నూకం సాయి, చింతపల్లి నరేష్, కటికర్ల కరుణాకర్,మేకల శివ పాల్గొన్నారు.

## అనాథ శవానికి పోలీసుల అంత్యక్రియలు

*కట్టంగూర్, జనవరి 19 ప్రభాతవార్త*

తెలిసినవారికి సాయం చేయడం మంచితనం..తెలియని వారికి సాయం చేయడం మానవత్వం.. మరి మరణించినది ఎవరైనా మనవాళ్లే అనుకొని అంతిమ సంస్కారం ఆత్మీయంగా చేయడం కచ్చితంగా కరుణా తత్వం. అలాంటి కరుణనే చూపించి దేహం విడిచిన జీవిని అక్కున చేర్చుకుని ఆ అనాథ శవానికి అంత్యక్రియలు నిర్వహించారు కట్టంగూర్ పోలీసులు, నకిరేకల్ మున్సిపాలిటీ సిబ్బంది. వివరాల్లోకి వెళితే కట్టంగూర్ పోలీసులు అందించిన వివరాల ప్రకారం కామారెడ్డి పట్టణం షబ్బీరాబ్ వీధికి చెందిన రాకేష్ (28) ఈ నెల నెల 18న తన స్నేహితుడైన వలిశెట్టి సాయిసందీప్తో కలిసి ద్విచక్ర వాహనంపై హైదరాబాద్ నుండి విజయవాడకు బయల్దేరారు. కట్టంగూర్ గ్రామ శివారులో జరిగిన రోడ్డు ప్రమాదంలో రాకేష్ అక్కడికక్కడే మృతిచెందాడు. మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం నకిరేకల్ ప్రభుత్వం దవాఖానకు తరలించారు. మృతుడికి కుటుంబ సభ్యులు, బంధువులు లేకపోవడంతో మూడు రోజులుగా మార్చురీ గదిలో ఉంచారు. గురువారం కట్టంగూర్ ఎస్ఐ దాచేపల్లి విజయకుమార్ ఆదేశాలమేరకు గురువారం కట్టంగూర్ పోలీసులు నకిరేకల్ మున్సిపాలిటీ సిబ్బంది సహకారంతో నకిరేకల్ స్మశాన వాటికలో అంతక్రియలు నిర్వహించి మానవత్వం చాటుకున్నారు.

## వలస కార్మికుల పిల్లలకు విద్యబోధించాలి

**ఎఎంఓ రాంచందర్‌నాయక్**



*కట్టంగూర్, జనవరి 19 ప్రభాతవార్త*

ఇటుకబట్టీలలో పనిచేస్తున్న వలస కార్మికుల పిల్లలకు ప్రత్యేకంగా ఒక విద్యావాలంటీర్‌ను నియమించి వారికి విద్యాబోధనను అందించాలని జిల్లా అకాడమిక్ మానిటరింగ్ అధికారి రాంచందర్‌నాయక్ పేర్కొన్నారు. గురువారం ఆయన రాంనగర్‌లోని వర్క్‌సైడ్ స్కూల్‌ను సందర్శించారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇతర రాష్ట్రాల నుంచి వచ్చి ఇటుక బట్టీలలో పనిచేస్తున్న వలస కార్మికుల పిల్లలకు విద్యాబోధన అందించాలని, చిన్నపిల్లల చేత పనిచేయించడం ఎంతో నేరమన్నారు. ఈ సందర్భంగా ఆయన వెంట సిఆర్‌పిలు అంబర్ల సత్యనారాయణ, పోలగోని రవికుమార్, పోలగోని లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.

## కంటి వెలుగు కార్యక్రమం ప్రారంభం

*డిండి, జనవరి 19 ప్రభాతవార్త*



మండల కేంద్రంలోని ఉపాధి హామీ కార్యాలయం భవనం వద్ద ఏర్పాటు చేసిన రెండో విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని గురువారం రోజున ఎంపీపీ మాధవరం సునీత జనార్దన్‌రావు ఆధ్వర్యంలో ప్రారంభించారు సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ కంటి సంబంధ వ్యాధులు ఉన్నవారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మండల వ్యాప్తంగా సుమారు వంద రోజులపాటు ఈ కార్యక్రమం కొనసాగుతుందని షెడ్యూల్ ప్రకారం ఆయా గ్రామాల్లో కంటి వెలుగు శిబిరాలు ఏర్పాటు చేస్తామని, అవసరమైన వారికి కంటి అద్దాలను ఇవ్వడంతోపాటు శస్త్ర చికిత్సలకు రిఫర్ చేస్తారని ఈ సందర్భంగా తెలిపారు. కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ మేకల సాయమ్మ కాశన్న, ఎంపీటీసీలు ఏటి రాధిక కృష్ణ, బుషిపాక వెంకటయ్య, ఎస్సై సురేష్, ఏడిఏ బీరప్ప, ఎంపీడీవో గిరిబాబు, ఇన్చార్జి ఎంపిఓ శ్రావణ్ కుమార్, మండల వైద్యాధికారి శైలి, వైద్య సిబ్బంది ఆశా కార్యకర్తలు అంగన్వాడి టీచర్స్ తదితరులు పాల్గొన్నారు.

## ఓపెన్ ఐస్ సొసైటి ఆధ్వర్యంలో పేద కుటుంబానికి చేయూత



*హుజూర్‌నగర్ జనవరి 19 ప్రభాతవార్త*

మున్సిపాల్టీపరిధిలోని గోవిందపురంకు చెందిన చింతమళ్ల నారమ్మ ఇటీవల కాలంలో మృతి చెందటంతో వారి కుటుంబానికి ఓపెన్ ఐస్ సొసైటి తరపున 50 కేజీల బియ్యంను అందజేయడం జరిగింది. గోవిందపురం గ్రామానికి చెందిన సందీప్, రాంశెట్టి శ్రీనివాస్‌లు నారమ్మ కుటుంబానికి చేయూతనివ్వాలని ఓపెన్ ఐస్ సొసైటిని ఆశ్రయిచండంతో వెంటనే స్పందించి సొసైటి సభ్యులు సులువ శ్రీను, రవీందర్, చందు, లక్ష్మణ్, శివ, రమేష్, సందీప్‌లు కలిసి అందించారు.

## నారమ్మ కుటుంబానికి ఆర్థిక సహాయం

*హుజూర్‌నగర్‌టౌన్ జనవరి 19 ప్రభాతవార్త*



పట్టణంలోని గోవిందపురం 8వ వార్డుకు చెందిన చింతమళ్ల నారమ్మ ఇటీవల అనారోగ్యంతో చనిపోయారు. గురువారం నారమ్మ కుటుంబానికి మున్సిపల్ చైర్‌పర్సన్ గెల్లి అర్చన రవి, వార్డు కౌన్సిలర్ చిలకబత్తిని సౌజన్యలుకలిరూ.8 వేలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో చిలకబత్తిని ధనుంజయ్, పాలడుగు నాగరాజు,బండి భాస్కర్, ఆసోదు శ్రీను, దార్ల వెంకటేశ్వర్లు, చుట్టుగుళ్ల నాగయ్య, ఉండేటి బెనర్జీ, బాపనపల్లి వేణు,పి.వెంకటేశ్వర్లు, చెన్నకేశవులు, బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎక్సైజ్‌స్టేషన్‌లో వాహనాల వేలం



*హుజూర్‌నగర్‌టౌన్ జనవరి 19 ప్రభాతవార్త*

హుజూర్‌నగర్ ఎక్సైజ్ స్టేషన్ నందు పలు కేసులలో సీజ్ చేయబడిన వాహనాలను జిల్లా ఎక్సైజ్ అధికారిణి కె.అనిత ఆధ్వర్యంలో గురువారం వేలం నిర్వహించారు. ఈ వేలం ద్వారా సుమారు రూ.9 లక్షల 35వేలు ఆదాయం ప్రభుత్వ ఖజానాకు చెల్లించినట్లు తెలిపారు. మొత్తం కంటే వేలంలో సుమారు 300 శాతం ఆదాయం లభించింద ని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిటిఎఫ్ శ్రీనివాసరెడ్డి, సిఐ నాగార్జునరెడ్డి, ఎస్ఐలు సతీష్‌రెడ్డి, వెంకన్న, దివ్య, సిబ్బంది నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# పండుగలా వాసవి వనితా క్లబ్‌ల ప్రమాణ స్వీకారం మహోత్సవం

## - పేదలకు నిత్యావసర సరుకుల పంపిణీతో సేవలకు శ్రీకారం



నేరేడుచర్లటౌన్ జనవరి 19 ప్రభాతవార్త

నేరేడుచర్ల వాసవి వనితాక్లబ్‌ల ప్రమాణ స్వీకారోత్సవం పండుగ వాతావరణంలో అత్యంత వైభవంగా జరిగింది. 2023-24 సంవత్సరానికి గాను వాసవి క్లబ్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా కొత్త లక్ష్మణ్, వీరవెల్లి శ్రీలత, గజ్జల కోటేశ్వరరావు, పొలిశెట్టి సంధ్య, కోశాధికారులుగా భాగ్యలక్ష్మి, పొలిశెట్టి అశోక్‌లు ఎంపిక కాగా గురువారం స్థానిక ఎస్ఆర్‌కె అపార్ట్‌మెంట్‌లో ప్రమాణ స్వీకారోత్సవం ఏర్పాటు చేశారు. వాసవిక్లబ్ డిస్ట్రిక్ట్ క్యాబినెట్ ట్రెజరర్‌రాచకొండ విజయలక్ష్మి, ఇంటర్నేషనల్ ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ గరిణె అరుణకుమారి, క్లబ్ అధ్యక్షులు మురారిశెట్టి రమేష్, కందిబండ నర్మదలు అధ్యక్షతన సమావేశం జరిగింది. ముఖ్య అతిధిగా ఇంటర్నేషనల్ వైస్ ప్రెసిడెంట్ తోట శ్యాం ప్రసాద్ హాజరయ్యారు. ఈ కార్య క్రమంలో వాసవిక్లబ్ డిస్ట్రిక్ట్ సెక్రటరీ వీరవెల్లి సతీష్‌కుమార్, జోన్ చైర్మన్ భువనగిరి లావణ్య, రీజియన్ చైర్మన్ రాయపూడి భవాని, ఆర్యవైశ్య సంఘం మండల, పట్టణ అధ్యక్షులు రాచకొండ రామ్మోహన్‌రావు, పాల్వాయి రమేష్, వైస్ ఎంపిపి తాళ్లూరి లక్ష్మీనారాయణ, సోమప్ప ఆలయ కమిటి చైర్మన్ రాచకొండ శ్రీనివాసరావు, ఆర్యవైశ్య సంఘం పట్టణ అధ్యక్షురాలు కందిబండ వాసంతి, కోటగిరి రామకృష్ణ, గోళ్లసుధాకర్, కందిబండ శ్రీనివాసరావు, వరగాని అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

# కంటి వెలుగు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి




నేరేడుచర్లటౌన్ జనవరి 19 ప్రభాతవార్త

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొని చేపట్టిన కంటి వెలుగు కార్యక్రమంను అందరు సద్వినియోగం చేసుకోవాలని హుజూర్‌నగర్ ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి అన్నారు. గురువారం నేరేడుచర్ల మున్సిపాల్టీపరిధిలోని 5వ వార్డు మార్కెట్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. కంటి వెలుగు కార్యక్రమంలో ఏర్పాటు చేసిన పరీక్ష కేంద్రాలలో ప్రతిరోజు 150 మందికి కంటి పరీక్షలు నిర్వహిస్తారని, ఈ విధంగా 100 రోజులపాటు కార్య క్రమం కొనసాగుతుందన్నారు. పరీక్షలు నిర్వహించిన అనంతరం అవసరమైనవారికి అద్దాలు పంపిణీ చేస్తారన్నారు. శస్త్రచికిత్స అవసరమైనవారికి సూర్యాపేట లేదా హైద్రాబాద్ పంపించి ఉచితంగా ఆపరేషన్లు చేయిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ చందమళ్ల జయబాబు, డిసిసిబి డైరెక్టర్‌దొండపాటి అప్పిరెడ్డి, టిఆర్ఎస్ మండల అధ్యక్షులు అరిబండి సురేష్‌బాబు, ప్రత్యేక అధికారి శ్రీధర్, వైద్యాధికారలు నాగిని, సీతామహాలక్ష్మి, తహసిల్దార్ సరిత, ఎంపిడివో శంకరయ్య, కమీషనర్ వెంకటేశ్వర్లు, కౌన్సిలర్లు సాయి, సులోచన, సరిత, నాగవేణి, భాషా, లలిత, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసి, బిఆర్ఎస్ నాయకులుపాల్గొన్నారు.

# కంటి వెలుగు పరీక్షకేంద్రం ప్రారంభం



నేరేడుచర్లరూరల్ జనవరి 19 ప్రభాతవార్త

నేరేడుచర్ల మండలంలోని పెంచికల్‌దిన్న గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రెండవ విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని ఎంపిపి లక్కుమళ్ల జ్యోతిభిక్షం, జడ్పిటిసి రాపోలు నర్సయ్య, సర్పంచ్ సుంకర వాణి శ్రీరామ్మూర్తి, ఎంపిటిసి ఎల్లబోయిన లింగయ్యలు గురువారం ప్రారంభం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లా కేంద్రం నుండి వచ్చిన ప్రత్యేక కంటి వైద్య నిపుణులు కంటి పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి శస్త్ర చికిత్సలు చేయనున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రజలందరు ఉపయోగించుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయితీ అధికారి ఎన్.యాదయ్య, ఎంపిడివో శంకరయ్య, ఏపివో విజయకుమారి, వైద్యాధికారి సీతామహాలక్ష్మి, కార్యదర్శి శ్రీనివాసరావు, సర్పంచ్‌లు పల్లెపంగు నాగరాజు, గంట మల్లారెడ్డి, వాడపల్లి రమణ తదితరులు పాల్గొన్నారు.

# ఆయుష్మాన్ భారత్ పథకంపై ప్రజలకు అవగాహన

నేరేడుచర్లరూరల్ జనవరి 19 ప్రభాతవార్త

నేరేడుచర్ల మండలంలో కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఆయుషా మ్న్ భారత్ పథకంపై ప్రజలకు నేరేడుచర్ల మండల బిజెపి పార్టీ అధ్యక్షుడు పార్దనబోయన విజయ్‌కుమార్ బృందం అవగాహన కలిగించారు. అనారోగ్యానికి గురైన వారికి రూ.5 వేల నుండి రూ.5 లక్షల వరకు కేంద్ర ప్రభుత్వం విడుదల చేస్తుందని అన్నారు. తమ పేర్లను నమోదు చేసుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు పగిడి శ్రీనివాస్, గొడ్డేటి పవన్, చింతలచెరువు సతీష్, పుల్లెంల సైదులు తదితరులు పాల్గొన్నారు. సంపూర్ణ అంధత్వ నిర్మూలన కొరకే కంటి వెలుగుపథకం

# నేడు మండల సర్వసభ్య సమావేశం

చింతలపాలెం జనవరి 19 ప్రభాతవార్త

మండల ప్రజాపరిషత్ కార్యాలయం నందు నేడు ఉదయం 11 గంటలకు ఎంపిపి కొత్తమద్ది వెంకటరెడ్డి అధ్యక్షతనమండల సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నట్లు గురువారం ఎంపిడివో గ్యామానాయక్ ఒక ప్రకటనలో తెలిపారు. ఇటి సమావేశానికి మండలంలోని సమస్త సర్పంచులు, మండల, గ్రామస్థాయి అధికారులు సకాలంలో హాజరై సమావేశంను విజయవంతం చేయాలన్నారు.

# సిఎం రిలీఫ్‌ఫండ్ పేదలకు ఒక వరం



చింతలపాలెం జనవరి 19 ప్రభాతవార్త

సిఎం రిలీఫ్‌ఫండ్ పేద ప్రజలకు ఒక వరం అని వైస్ ఎంపిపి పొల్నేడి శ్రీనివాసరావు అన్నారు. గురువారం మండలపరిధిలోని గుడిమల్కాపురం గ్రామానికి చెందిన దేవిరెడ్డి సైదిరెడ్డికి ఎమె మ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి సహకారంతో మంజూరైన రూ.14,500ల చెక్కును వారికి అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు సుబ్బారావు, గోపయ్య, శ్రీనివాసరావు, కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కంటి వెలుగు పథకానికి శ్రీకారం

చింతలపాలెం జనవరి 19 ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్రంలో సంపూర్ణ అంధత్వ నిర్మూలన కొరకే ముఖ్యమంత్రి కెసిఆర్ కంటి వెలుగుపథకం ప్రవేశపెట్టినట్లు ఎంపిపి కొత్తమద్ది వెంకటరెడ్డి అన్నారు. గురువారం చింతలపాలెం, కిష్టాపురం గ్రామాలలో రెండవ విడత కంటి వెలుగు వైద్య శిబిరాలను రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజలందరికీ కంటి పరీక్షలు, ఉచితంగా కళ్లద్దాలు, మందులను పరీక్షలు నిర్వహించి వైద్యులు అందజేస్తారన్నారు. అదేవిధంగా తీవ్రమైన వ్యాధుల నివారణపై ప్రజలకు అవగాహన కల్పిస్తారన్నారు. కంటి వెలుగు కార్యక్రమంలో కంటి చూపు సమస్యలతో బాధపడుతున్న ప్రజలకు వైద్యసేవలను ఉచితంగా అందించాలనే ఉద్దేశ్యంతో రాష్ట్ర ప్రభుత్వం ఈ కంటి వెలుగు పథకానికి శ్రీకారం చుట్టిందన్నారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమపథకాలలో కంటి వెలుగుపథకం ఒకటని, ఈ అద్భుతమైన పథకాన్ని ప్రజలందరు సద్వినియోగపరుచుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జడ్‌పిటిసి చింతారెడ్డి చంద్రకళ, స్పెషల్ ఆఫీసర్ ఏడిఏ సంధ్యారాణి, ఎంపిడివో గ్యామానాయక్, వైస్ ఎంపిపి పొల్నేడి శ్రీనివాసరావు, సర్పంచ్‌లు షేక్ బురాన్‌బి, షేక్ అయేషా, వైద్యులు సతీష్‌రెడ్డి, డిప్యూటి తహసిల్దార్ వాజిద్ అలీ, ఎస్ఐ కృష్ణారెడ్డి, గ్రామపెదలు, నాయకులు వెంకటరెడ్డి, మోహన్‌రెడ్డి, పప్పుజాన్, సత్యం, పంచాయితీ కార్యదర్శులు, ఏఎన్ఎంలు, ఆశాకార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అందరికి ఆదర్శం కంటి వెలుగు పథకం

నూతనకల్, జనవరి 19 ప్రభాతవార్త



కంటి వెలుగు లాంటి పథకం దేశంలో ఎక్కడ కూడా లేదని ఎంపీపీ భూరెడ్డి కళావతి సంజీవరెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రం తోపాటు మండల పరిధిలోని మిర్యాల గ్రామంలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించిన అనంతరం మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రబుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రెండో విడత కంటి వెలుగు దేశానికి వెలుగు నింపుతుందని దీన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. భౌతికంగా చూపు కోల్పోయిన వారికి తిరిగి చూపు ప్రసాదించే లక్ష్యంగా చేపట్టిన కంటి వెలుగు కార్యక్రమం అద్భుతమన్నారు. దేశంలో ఇలాంటి పథకం ఎక్కడా లేదన్నారు. పేద ప్రజల వద్దకే వెళ్లి ప్రబుత్వం చూపు లేని వారికి పరీక్షలు చేసి వారికి చూపు ఇవ్వాలని ఆలోచనతో పథకం ప్రారంభించారన్నారు. అవసరమైన వారికి ఉచితంగా కళ్లద్దాలు తోపాటు మందులు ఇస్తారని తెలిపారు. ఈశిబిరంలో పలువురికి కంటి పరీక్షలు చేసి కళ్లద్దాలను పంపిణీ చేశారు. టీం స్పెషల్ ఆఫీసర్స్ డిఆర్‌డిఏ కిరణ్ కుమార్ జడ్పీ సీఈవో సురేష్ కుమార్ జడ్పిటిసి కందాల దామోదర్ రెడ్డి పిఏసిఎస్ చైర్మన్ కనకటి వెంకన్న వైస్ ఎంపీపీ జక్కి పరమేష్ సర్పంచులు కనకటి సునీత తీగల కరుణ శ్రీ గిరిధర్ రెడ్డి స్థానిక ఎంపీటీసీ టు పన్నాల రమ మల్లారెడ్డి ఎమ్మార్వో జమీరుద్దీన్ ఎంపీడీవో ఇందిరా వైద్యాధికారి ఆశ్రిత తారమ్మ మాణిక్యమ్మ జ్యోతి పుష్ప. తో పాటు వైద్య సిబ్బంది, ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

# మిత్రుడి కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత

నూతనకల్, జనవరి 19 ప్రభాతవార్త

మండల కేంద్రానికి చెందిన పిట్టల ఉప్పలయ్య తండ్రి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా 1996-97 బ్యాచ్ మిత్రులు ఆ కుటుంబానికి గురువారం పరామర్శించి ఆర్థిక సహాయం కింద 25 వేల రూపాయలను ఆ కుటుంబానికి అందజేశారు అందజేసిన వారిలో కళ్లెం కృష్ణారెడ్డి, ఇమ్మారెడ్డి దామోదర్ రెడ్డి, బూడిద శ్రీనివాస్, సామా ఉపేందర్ రెడ్డి, ఇమ్మారెడ్డి, ముత్యంరెడ్డి, జూలూరి కేశవాచారి తదితరులు ఉన్నారు.

# కంటివెలుగు దేశానికి ఆదర్శం



*తిప్పర్తి ,19జనవరి,ప్రభాతవార్త:*

తెలంగాణముఖ్యమంత్రి కెసిఆర్ ప్రతిస్టాత్మకంగా ప్రారంభించిన కంటివెలుగు కార్యక్రమం దేశంలోనే అన్ని రాష్ట్రాలకు ఆదర్శంగా నిలుస్తుందని నల్లగొండ శాసన సభ్యులు కంచర్ల భూపాల్‌రెడ్డి అన్నారు.గురువారం తిప్పర్తి మండల కేంద్రంలోని రైతు వేదిక సెంటర్‌లో కంటివెలుగు కార్యక్రమాన్ని ఎంపిపి నాగులవంచ విజయలక్ష్మి లింగారావు,గ్రంధాలయ చైర్మన్ రేగెట్టె మల్లిఖార్జున్‌రెడ్డి,డిసిసిబి డైరెక్టర్ పాశం సంపత్‌రెడ్డితో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా కంటి పరీక్షలు చేస్తున్నవైద్య సిబ్బందిని అభినందించారు. దేశంలో ఏ రాష్ట్రంలో అమలు చేయని సంక్షేమ పథకాలు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తుందని అన్నారు.100రోజులు కంటి పరీక్షలు నిర్వహిస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ కృష్ణయ్య, ఎంపిడివో మహేందర్‌రెడ్డి, మండల వైద్యాధికారి ప్రదీప్, స్థానిక సర్పంచ్ రొట్టెల రమేష్, సిహెచ్ఓ సోమయ్య, అనిల్‌కుమార్, పిఏసిఎస్ చైర్మన్ కందుల రేణుక లక్ష్మయ్య, మండల కోఆప్షన్ నెంబర్ మహ్మద్ సోహెల్, సత్యనారాయణ , జాకటి మోష, గుండెబోయిన నాగరాజు, రమాచంద్రు, గ్రామస్తులు , వైద్య సిబ్బంది , తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ కంటి వెలుగు దేశానికే వెలుగు

*తుంగతుర్తి, జనవరి 19 ప్రభాతవార్త*

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రెండో విడత కంటి వెలుగు దేశానికి వెలుగని దీన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని జిల్లా పరిషత్ చైర్పర్సన్ గుజ్జ దీపిక యుగంధర్ రావు అన్నారు. గురువారం మండల పరిధిలోని తూర్పుగూడెం గ్రామంలో రెండో విడత కంటి వెలుగు శిబిరాన్ని ప్రారంభించి మాట్లాడారు. తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రారంభించిన కంటి వెలుగు కార్యక్రమం పేదల బతుకుల్లో ఆశా కిరణంగా మారిందన్నారు. భౌతికంగా చూపు కోల్పోయిన వారికి తిరిగి చూపు ప్రసాదించే లక్ష్యంగా చేపట్టిన కంటి వెలుగు కార్యక్రమం అద్భుతమని అన్నారు. దేశంలో ఇలాంటి పథకం ఎక్కడా లేదన్నారు. పేద ప్రజల వద్దకే వెళ్లి ప్రభుత్వం చూపు లేని వారికి పరీక్షలు చేసి వారికి చూపు ఇవ్వాలని ఆలోచనతో పథకం ప్రారంభించారని అన్నారు. ఇప్పటికే రాష్ట్రంలో ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలు దేశానికే తలమానికంగా ఉన్నాయని అన్నారు. అవసరమైన వారికి ఉచితంగా కళ్లద్దాలు పంపిణీ చేయడంతో పాటు అవసరమైతే కూడా ప్రభుత్వమే ఖర్చులు భరించి అవసరం ఉన్నవారికి ఆపరేషన్లు చేయనున్నట్లు తెలిపారు. ఈ మేరకు శిబిరంలో పలువురికి కంటి పరీక్షలు చేసి కళ్లద్దాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ రాంప్రసాద్, ఎంపీడీవో భీంసింగ్ నాయక్, ఎంపీపీ గుండగాని కవిత రాములు గౌడ్, ఉమ్మడి జిల్లా డీసీసీబీ డైరెక్టర్ గుడిపాటి సైదులు, మండల పార్టీ అధ్యక్షులు తాటికొండ సీతయ్య, డాక్టర్ నాగు నాయక్, సర్పంచ్ పూలమ్మ, ఎంపీటీసీ చెరుకు సృజన పరమేష్ తో పాటు వైద్య సిబ్బంది, ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

# కంటివెలుగు పథకం దేశానికి ఆదర్శం

## ..ఎమ్మెల్యే రవీంద్రకుమార్



*కొండమల్లేపల్లి,19జనవరి,ప్రభాతవార్త:*

కంటివెలుగు కార్యక్రమం దేశానికి ఆదర్శంగా నిలుస్తుందని దేవరకొండ శాసన సభ్యులు , బిఆర్ఎస్ పార్టీ నల్లగొండ జిల్లా అధ్యక్షులు రమావత్ రవీద్రకుమార్ అన్నారు. గురువారం కొండమల్లేపల్లి మండల కేంద్రంలో తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న రెండవ విడత కంటివెలుగు కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న రెండవ విడత కంటివెలుగు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. గ్రామాలలో ఉన్న ప్రతి ఒక్కరికీ కంటి పరీక్షలు నిర్వహించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని,సిఎం కెసిఆర్ ముందుచూపుతో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారని అన్నారు. ప్రతి ఒక్కరికి కంటి పరీక్షలు చేసి కళ్లఅద్దాలు,అవసరమైనవారికి శస్త్రచికిత్సలు , మందులను అందజేస్తారని అన్నారు.ప్రతి ఒక్కరికి పరీక్షలు జరిగేలా అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డివో గోపిరాం, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు కుంభం శ్రీనివాస్ గౌడ్, రైతుబంధు అధ్యక్షుడు కేసాని లింగారెడ్డి,జెడ్‌పిటిసి సలహాదారుడు పసునూరి యుగంధర్‌రెడ్డి, ఎంపిపి దూదిపాల రేఖరెడ్డి, బిఆర్ఎస్ పాఈర్ట మండల అధ్యక్షుడు రమావత్ దస్రు నాయక్, ఉప సర్పంచ్ గుంథం సురేష్, నేనావత్ భద్రు, పాండు, ఎంపిడివో బాలరాజురెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# కంటివెలుగును ప్రారంభించిన ఎమ్మెల్యే రవీంద్రకుమార్



*దేవరకొండ, 19జనవరి, ప్రభాతవార్త:*

పేదల కండ్లలో ఆనందం నింపడంకోసమే కంటివెలుగు కార్యక్రమంఅని దేవరకొండ ఎమ్మెల్యే , టిఆర్ఎస్ పాఈర్ట నల్లగొండ జిల్లా అధ్యక్షులు రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. గురువారం తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న రెండవ విడత కంటివెలుగు కార్యక్రమాన్ని పట్టణంలోని 1వ వార్డులో ఆయన ప్రారంభించారు.ముఖ్యమంత్రి కెసిఆర్ ముందుచూపుతో కంటివెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించారని, పేద ప్రజలు కంటి సమస్యతో బాధపడవద్దనే లక్ష్యంతో కంటి పరీక్షలు నిర్వహించి అద్దాలతోపాటు మందులు ఉచితంగా పంపిణి చేస్తున్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ అల్లంపల్లి నరసింహ, ఆర్‌డివో గోపిరాం, రైతు బంధు అధ్యక్షులు శిరందాసు కృష్ణయ్య, వైస్ చైర్మన్ రహత్‌అలీ,వాడిత్య దేవేందర్, స్తానిక కౌన్సిలర్ పుల్లబోయిన సైదులు, వేముల రాజు, జయప్రకాష్ నారాయణ, బొడ్డుపల్లి కృష్ష, పల్లెపు అశోక్,వైద్యఆరోగ్య శాఖ అధికారులు శ్రీనివాస్, కృష్ణమూర్తి,కమీషనర్ వెంకటయ్య, ఏఈ రాజు, లింగయ్య , రమావత్ కృష్ణయ్య, తదితరులు పాల్గొన్నారు.

# గీతాకార్మికుని ఆర్థిక సాయం

*కోనరావుపేట,ప్రభాతవార్త*

కోనరావుపేట మండలం వట్టిమల్ల గ్రామానికి చెందిన చెట్టు పై నుంచి పడి గాయలపాలైనా బాధితునికి నగదును అందజేసినట్లు గౌడ సంఘం మండలాధ్యక్షుడు అబ్బసాని శంకర్‌గౌడ్ తెలిపారు.గురువారం గ్రామానికి చెందిన పాలకుర్తి శంకర్‌గౌడ్ అనే గీతాకార్మికుడి ఇటీవల చెట్టు పైనుంచి పడి గాయాలపాలయ్యాడని తెలిపారు. జిల్లా అధ్యక్షుడు చిదుగు గోవర్ధన్‌గౌడ్ రూ.5 వేలు ఆర్థిక సాయం అందించడంతో,వాటిని బాధితునికి అందజేసినట్లు తెలిపారు. ఆయన వెంట నాయకులు తీగల రవీందర్‌గౌడ్, వెంగలి వెంకన్న,ముష్కం అంజూగౌడ్,దొంతరవేణి శ్రీనివాస్‌గౌడ్, పెరుమండ్ల రమేష్‌గౌడ్, ఉపసర్పంచ్ పుంగమ గౌడ్, నర్సయ్యగౌడ్, శ్రీనివాస్‌గౌడ్‌లు ఉన్నారు.

# కంటివెలుగు ప్రారంభం

## . ఎంపిపి బాలాజి నాయక్



*అడవిదేవులపల్లి,19జనవరి, ప్రభాతవార్త:*

పేదల కళ్లల్లో ఆనందం నింపి సంపూర్ణ అంధత్వ నిర్మూలనకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కంటివెలుగు కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని ఎంపిపి ధనావత్ బాలాజి నాయక్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని స్తానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న రెండవ విడత కంటివెలుగు కార్యక్రమాన్ని అడవిదేవుపల్లి గ్రామ సర్పంచ్ కొత్త మర్రెడ్డి ఆధ్వర్యంలో జరుగగా ముఖ్య అతిధిగా జెడ్‌పిటిసి కుర్ర సేవ్యా పాల్గొని వైస్ ఎంపిపి కూరాకుల మల్లేశ్వరి గోపినాథ్‌తో కలిసిప్రారంభోత్సవం చేశారు. అనంతరం ప్రజలకు కంటి పరీక్షలను వైద్యుల బృందం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిపి మాట్లాడుతూ కంటిచూపు సమస్యతో బాదపడుతున్న ప్రజలకు వైద్య సేవలు అందించాలన్న ఉద్దేశంతో ప్రభుత్వం ఈ వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందన్నారు.సిఎం కెసిఆర్ ప్రజలందరికి కంటివెలుగు కార్యక్రమాన్ని మొదటి విడద ప్రారంభించి, కంటిఅద్దాలను అందించారని , రెండోవిడత కార్యక్రమాన్ని రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టారని,అవసరమైనవారికి కంటి ఆపరేషన్లు సైతం చేయించేందుకు ప్రభుత్వం సిద్దంగా ఉందని అన్నారు ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజి ఎంపిపి కూరాకుల మంగమ్మ, మండల పరిషత్ ప్రత్యేక అధికారి ద్వారిక్, ఎంపిడివో మసూద్ షరీఫ్, ఇన్చార్జ్ తహసీల్దార్ రఘు, ఐసిడిఎస్ సూపర్వైజర్ నాగమణి, డాక్టర్ ఉపేందర్, అజహర్ అహ్మద్,నిపున్, సిహెచ్ఓ ఎండి ప్రసాద్, సర్పంచులు కుర్ర ఫకీర్, కొమ్ముల కొండల్, బాలునాయక్, ఉపసర్పంచ్ కేశబోయిన కొండల్, బండి వెంకటేశ్వర్లు, ఎన్‌ఎంలు, ఆశావర్కర్లు , తదితరులు పాల్గొన్నారు.

# అప్పుల బాధతో రైతు ఆత్మహత్య

*రామడుగు ప్రభాతవార్త:*

వ్యవసాయ భూమి పైప్‌లైన్ కోసం తెచ్చిన 10 లక్షల అప్పు తీర్చలెమోనని మనోవేదనకు గురైన రైతు ఆత్మహత్యకు పాల్పడిన విషాద సంఘటన మండల పరిధిలోని షానగర్ గ్రామంలో గురువారం చోటు చేసుకుంది. స్థానిక ఎస్సై కె. అంజయ్య తెలిపిన వివరాల ప్రకారం షానగర్ గ్రామానికి చెందిన మినుకుల సత్తయ్య (57) గ్రామ శివారులో తనకున్న మూడెకరల వ్యవసాయ భూమిలో ఇటీవలే భూమిని చదును చేసి పైపులైను వేసేందుకు సుమారు పది లక్షల రూపాయలు పలువురి వద్ద అప్పుగా తీసుకున్నాడు. గడిచిన ఏడాది సరైన పంట దిగుబడి రాకపోవడంతో అప్పులు తీర్చడానికి కష్టంగా ఉందని తీవ్ర మనోవేదనకు లోనయ్యాడు. ఈ నేపథ్యంలో అప్పులు తీర్చకపోతే గ్రామంలో పరువు పోతుందని కలత చెందిన సత్తయ్య గురువారం వ్యవసాయ బావి దగ్గర ఉదయం వేప చెట్టుకు ఉరి వేసుకుని చనిపోయినట్లు పేర్కొన్నారు. మృతుని కొడుకు సంపత్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు శవ పంచనామ అనంతరం పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

# కంటి వెలుగు శిబిరాన్ని ప్రారంభించిన ఎంపిపి

*సైదాపూర్, ప్రభాతవార్త :*

మండలం లోని రాంచంద్రా పూర్ గ్రామంలో రెండవ విడత కంటి వెలుగు శిబిరాన్ని ఎంపిపి సారబుడ్ల ప్రభా కర్‌రెడ్డి ప్రారం భించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి కెసిఆర్ పేద ప్రజల సంక్షేమం కోసం ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెడుతున్నారని అన్నారు. పేద ప్రజల కోసమే కంటి వెలుగు కార్యక్రమాన్ని చేపట్టి దృష్టిలోపం ఉన్న వారికి ఉచితంగా మందులు, శస్త్ర చికిత్సలు, కళ్ళద్దాలను అందజేస్తున్నారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రేగుల సుమలత, తహశీల్దార్ సదానందం, ఎంపిడివో పద్మావతి, కార్యదర్శి అనిల్‌కుమార్, వైద్యులు కృష్ణారావు, రాంప్రసాద్, ఎఎన్ఎం జుబేద, సిబ్బంది సమ్మయ్య, సారయ్య, రాణి, అంజలి, రజిత, లక్ష్మీ, స్వరూప తదితరులు పాల్గొన్నారు.

# కంటి వెలుగు పథకం దేశానికే ఆదర్శం

-- కంటి వెలుగు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి

-- ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి

జమ్మికుంట, (ప్రభాత వార్త):

కంటి వెలుగు పథకం దేశానికే ఆదర్శమని ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సిఎం కేసీఆర్ ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న రెండవ దఫా కంటి వెలుగు కార్యక్రమాన్ని గురువారం జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని ధర్మారం ప్రభుత్వ పాఠశాలలో జమ్మికుంట పట్టణంలోని బాలికల ఉన్నత పాఠశాలలో ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి ముఖ్య అతిధిగా హాజరై జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర్ రావుతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి మాట్లాడుతూ....ప్రతి వార్డులలో గ్రామాల్లో ఉన్న ప్రతి ఒక్కరికి కంటి పరీక్ష



జరిగేలా అధికారులు బాధ్యత తీసుకోవాలని ఆయన అన్నారు. సిఎం కేసీఆర్ ఎంతో ముందు చూపుతో పెట్టిన ఈ కంటి వెలుగు కార్యక్రమాన్ని అందరం కలిసి విజయవంతం చేద్దామని అన్నారు. కంటి చూపు సమస్యతో బాధపడే వారి బాధలు తీర్చేందుకు సిఎం కేసీఆర్ ఎంతో ముందు చూపుతో కంటి వెలుగు అనే ఈ గొప్ప కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారన్నారు. మొదటి కంటి వెలుగు కార్యక్రమం చాలా విజయవంతం అయిందన్నారు. పట్టణంలోని ఉన్న ప్రతి ఒక్కరికి పరీక్ష జరిగేలా అధికారులు బాధ్యత తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రాజేశ్వర్ రావు, వైస్ చైర్పర్సన్ దేశిని స్వప్న కోటి, ఎంపిపి దొడ్డె మమత, జమ్మికుంట పిఏసిఎస్ చైర్మన్ పొనగంటి సంపత్, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు పొనగంటి మల్లయ్య, పొన్నెని సత్యనారాయణ రావు, తహశీల్దార్ బండి రాజేశ్వరి, కమీషనర్ సమ్మయ్య, మేనేజర్ భూపాల్ రెడ్డి, మున్సిపల్ వార్డు కౌన్సిలర్లు డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ చందు, మెడికల్ ఆఫీసర్స్ డాక్టర్ సన జవేరియా, డాక్టర్ అనిల్ కుమార్, డాక్టర్ సంధ్యారాణి, కమ్యూనిటి హెల్త్ ఆఫీసర్ సాజిద్, డిస్ట్రిక్ట్ హెల్త్ ఎడ్యుకేటర్, పంజాల ప్రతాప్ గౌడ్, వైద్య సిబ్బంది, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## పోలీసులకు 25 స్టాపర్స్ అందజేత

కోనరావుపేట,(ప్రభాతవార్త)



కోనరావుపేట పోలీస్‌స్టేషన్‌కు 25 స్టాపర్స్‌ను కరీంనగర్ డెయిరీ చైర్మన్ రాజేశ్వరరావు అందజేసినట్లు ఏఎస్సై శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. గురువారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల నివారణ చర్యల్లో భాగంగా మండలానికి రూ.5 లక్షల విలువగల స్టాపర్స్‌ను రాజేశ్వరరావు విరాళంగా అందజేశారన్నారు. ఇక్కడ మల్కపేట డెయిరీ ఇంచార్జీ ఎల్లయ్యగౌడ్, కానిస్టేబుల్ నాగరాజులు ఉన్నారు.

## వెంకట్రావుపేటలో పోస్టల్ స్కీం పై అవగహన

కోనరావుపేట,(ప్రభాతవార్త)



కోనరావుపేట మండలం వెంకట్రావుపేట గ్రామంలో పోస్టల్ స్కీంల పై అవగహన కల్పించినట్లు సర్పంచ్ మంతెన సంతోష్ తెలిపారు. గురువారం గ్రామంలో పోస్టల్ శాఖ అధ్వర్యంలో నిర్వహించిన అవగన సదస్సును ఆయన ప్రారంభించి,మాట్లాడారు. పోస్టల్ శాఖ గ్రామాల ప్రజల ముంగిటా పలు సేవలను నిలిపిందన్నారు.దానిని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఇంటింటికి అన్ని రకాల పూర్తి సేవలందించేందుకు పోస్టల్ శాఖ అన్ని ఏర్పాట్లు చేసిందన్నారు. అనంతరం పోస్టల్ శాఖలో వినియోగించుకునే సేవల పై కరపత్రం విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పోస్టల్ అధికారి దయానంద్,రావుల భూంరెడ్డి,ఏబీపీఎంలు, స్థానికులు పాల్గొన్నారు.

## వార్త క్యాలెండర్‌ను ఆవిష్కరించిన ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి

-- నిజాలను నిర్భయంగా రాస్తున్న వార్త...

-- ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిగా నిలుస్తున్నది వార్త ప్రతిక

-- ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి

జమ్మికుంట, (ప్రభాత వార్త):



సమాజ స్థితిగతులను అధ్యయనం చేసి సమస్యలను వెలికి తీసి నిజాలను నిర్భయంగా రాస్తూ ప్రజల పక్షాన నిలబడుతూ, అవినీతిపై సమర శంఖం పూరిస్తూ ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధిలా వార్త పత్రిక పనిచేస్తున్నదని ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి అన్నారు. గురువారం జమ్మికుంట పట్టణంలో వార్త దినపత్రిక క్యాలెండర్ ను ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి, జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర్ రావుతో కలిసి ప్రారంభించారు. ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి, జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర్ రావులు మాట్లాడుతూ..... సమాజంలోని ప్రజా సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందిస్తూ ప్రజల పక్షాన నిలుస్తూ ప్రభుత్వానికి మధ్య వారధిగా వార్త పత్రిక పనిచేస్తుందని నిజాలను నిర్భయంగా రాస్తూ ఎక్కువ ప్రజాదరణ పొందిందని అన్నారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర్ రావు, వైస్ చైర్పర్సన్ దేశిని స్వప్న కోటి, ఎంపిపి దొడ్డె మమత, జమ్మికుంట పిఏసిఎస్ చైర్మన్ పొనగంటి సంపత్, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు పొనగంటి మల్లయ్య, జమ్మికుంట మండల తహశీల్దార్ బండి రాజేశ్వరి, మున్సిపల్ కమీషనర్ సమ్మయ్య, హెల్త్ ఎడ్యుకేటర్ పంజాల ప్రతాప్ గౌడ్, కౌన్సిలర్లు పాతకాల రమేష్, దేశిని రాధ సదానందం, పొనగంటి విజయలక్ష్మి, మల్లయ్య, పొనగంటి సారంగం, మద్ది లావణ్య సంపత్, దెయ్యాల శ్రీనివాస్, గాజుల భాస్కర్, టిఆర్ఎస్ నాయకులు మొలుగూరి దిలీప్, భోగం వెంకటేష్, పర్లపల్లి రమేష్, జమ్మికుంట వార్త ఆర్‌సి ఇంచార్జీ బొనగాని యాదగిరి, వార్త రూరల్ విలేకరి పెరమాండ్ల సదానందం తదితరులు పాల్గొన్నారు.

## కంటి వెలుగు శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

మల్యాల, (ప్రభాత వార్త):

దేశంలో ఎక్కడా లేని విధంగా చేపట్టిన తెలంగాణ రాష్ట్రంలో రెండో విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని మల్యాల జడ్‌పిటిసి రామ్మోహన్ రావు ప్రత్యేక అధికారి సురేష్ కుమార్, సర్పంచ్ సుదర్శన్ అన్నారు. గురువారం మండలంలోని మేడంపల్లి, గొర్రె గుండం గ్రామాలలో కంటి పరీక్ష కేంద్రాలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ సుజాత, ఎంపిడివో శైలజ, బిఆర్ఎస్ అధ్యక్షులు శ్రీనివాస్, సర్పంచ్‌లు మహేశ్వరి, సుంకె లచ్చన్న, ఉప సర్పంచ్ అన్నపు తిరుపతి, వైద్యాధికారి రవిశంకర్ లు పాల్గొన్నారు.

## ప్రజల కంటికి వెలుగునిద్దాం

తిమ్మాపూర్, (ప్రభాత వార్త):



కంటి సమస్యతో బాధపడుతున్న ప్రజల ఇబ్బందులు తొలగించేందుకే సిఎం కేసీఆర్ రెండో విడత కంటి వెలుగు కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని ఎంపిపి కేతిరెడ్డి వనిత, జడ్‌పిటిసి సీతావో ప్రియాంక కర్ణన్ అన్నారు. తిమ్మాపూర్ పిహెచ్‌సిలో, రామకృష్ణ కాలనీలో నిర్వహించే కంటి వెలుగు వైద్య శిబిరాలను గురువారం ప్రారంభించారు. శిబిరాలను 18 ఏండ్లు నిండిన అందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పంచాయతీ కార్యదర్శులు వైద్య ఆరోగ్య సిబ్బంది, స్వయం సహాయక సంఘాల మహిళలు, అంగన్‌వాడీ టీచర్లు, వివోలు, ప్రజా ప్రతినిధులు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. శిబిరాలకు ప్రజలు ఎక్కువగా వచ్చేలా చూడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల స్పెషల్ ఆఫీసర్ జయశంకర్, వైస్ ఎంపిపి వీరారెడ్డి, సర్పంచులు దుండ్ర నీలమ్మ అంజయ్య, మీసాల అంజయ్య, ఎంపిటిసిలు మమత, సుజాత, పద్మ, ఎంపిడివో రవీందర్ రెడ్డి, ఎంపివో కిరణ్ కుమార్, మెడికల్ ఆఫీసర్ ప్రణవ్, కంటి వెలుగు డాక్టర్ రవళి, ప్రియాంక, పంచాయతీ కార్యదర్శులు మహేందర్ రావు, పద్మ, ఉప సర్పంచులు, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

## రెండవ విడత కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలి

జమ్మికుంట రూరల్, (ప్రభాత వార్త):

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సిఎం కేసీఆర్ ఎంతో ప్రతిష్టాత్మకంగా



ప్రవేశపెట్టిన రెండవ విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జమ్మికుంట ఎంపిపి దొడ్డె మమత ప్రసాద్ అన్నారు. కంటి వెలుగు రెండో విడత కార్యక్రమం గురువారం వావిలాల గ్రామంలో ఎంపిపి దొడ్డె మమత ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ఎంపిపి దొడ్డె మమత ప్రసాద్ హాజరై మాట్లాడుతూ.... 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు పరీక్షలు చేయించుకోవాలని అన్నారు. కంటి సమస్యలు ఉన్నట్లయితే అద్దాలు అవసరం ఉన్నవారికి ఉచితంగా ఇస్తారని, శస్త్ర చికిత్సలు అవసరం ఉన్న వారికి చేస్తారని తెలిపారు. అదే విధంగా భారతదేశంలో ఎక్కడ లేని విధంగా మన తెలంగాణ రాష్ట్రంలోనే మన సిఎం ఇంత గొప్ప కార్యక్రమాన్ని చేపట్టడం గర్వించదగ్గ విషయం అన్నారు. ఈ కార్యక్రమాన్ని అందరూ సద్వినియోగం చేసుకుని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట ఎంపిపి దొడ్డె మమత ప్రసాద్, గ్రామ సర్పంచ్ జక్కెన శ్రీలత సత్యం, ఎంపిటిసి మర్రి మల్లేశం, ఎంపిడివో కల్పన, ప్రత్యేక అధికారి నవీన్ కుమార్, ఎంపివో సతీష్ కుమార్, వైద్యాధికారి సైనా, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు మరమ్మత్తు పనులు ప్రారంభం

తిమ్మాపూర్, (ప్రభాత వార్త):



మండలంలోని మన్నెంపల్లి నుంచి ఇందిరానగర్ వెళ్ళే రోడ్డు ఇటీవల వర్షాలకు గుంతలమయమైంది. దీంతో రెండు గ్రామాలకు రాకపోకలు సాగించే ప్రజలు, వాహనదారులు ఇబ్బంది పడుతున్నారు. సమస్యను ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ దృష్టికి తీసుకెళ్లగా మరమ్మత్తులకు నిధులు మంజూరు చేశారు. దీంతో మరమ్మత్తు పనులను సర్పంచ్ మేడి అంజయ్య, ఉప సర్పంచ్ పొన్నం అనిల్ గౌడ్ గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... మన్నెంపల్లి గ్రామస్థుల సమస్య పరిష్కరించేందుకు ఎమ్మెల్యే చొరవతో రోడ్డు మరమ్మత్తు పనులు ప్రారంభించినట్లు తెలిపారు. ప్రత్యేకంగా నిధులు మంజూరు చేయించిన ఎమ్మెల్యేకు గ్రామస్థుల తరపున కృతజ్ఞతలు తెలిపారు. త్వరగా పనులు పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు.

## పేదలకు వరం కళ్యాణ లక్ష్మి పథకం

జమ్మికుంట, (ప్రభాత వార్త):

కళ్యాణ లక్ష్మి పథకం పేదలకు వరం అని ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి అన్నారు. జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని హౌసింగ్ బోర్డు కాలనీ 6వ వార్డుకు చెందిన ఎండి. ఆలీమా - దాన సాహెబ్ కి షాదీ ముబారక్, కళ్యాణ లక్ష్మి చెక్కును ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి అందజేశారు. అదే విధంగా జమ్మికుంట బాలికల ఉన్నత పాఠశాలలో లబ్ధిదారులకు షాదీ ముబారక్, కళ్యాణ లక్ష్మి చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర్ రావు, మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ దేశిని స్వప్న కోటి, ఎంపిపి దొడ్డె మమత ప్రసాద్, 6వ వార్డు కౌన్సిలర్ శ్రీపతి నరేష్, మున్సిపల్ కమీషనర్ సమ్మయ్య, తహశీల్దార్ బండి రాజేశ్వరి, పిఏసిఎస్ చైర్మన్ పొనగంటి సంపత్, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పొనగంటి మల్లయ్య, కౌన్సిలర్లు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కంటి వెలుగు పథకం దేశానికి ఆదర్శంగా నిలుస్తుంది

*కోదాడ రూరల్, జనవరి 19 ప్రభాతవార్త*

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న రెండవ విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ అన్నారు. గురువారం పట్టణంలోని కొమరబండ, లక్ష్మీ పురం కాలనీ, 19వ వార్డులో తెలంగాణ ప్రభుత వ్ం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న రెండవ విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. గ్రామాల్లో ఉన్న ప్రతి ఒక్కరికీ కంటి పరీక్షలు జరిగేలా అధికారులు భాద్యత తీసుకోవాలన్నారు. ముఖ్యమంత్రి కెసిఆర్ ఎంతో ముందు చూపుతో ప్రవేశపెట్టిన ఈ కంటి వెలుగు కార్యక్రమాన్ని విజయవంతం చేయా లన్నారు. గ్రామాల్లో కంటి చూపు సమస్యతో భాదపడే వారి భాదలు తీర్చేందుకు సీఎం కెసిఆర్ ఎంతో ముందు చూపుతో కంటి వెలుగు అనే కార్యక్రమాన్ని చేపట్టారన్నారు. కంటి వెలుగు నిర్వహించేందుకు గ్రామాల్లో కావాల్సిన



సౌకర్యాలను దగ్గరుండి కల్పించాలన్నారు. ఈ సందర్భంగా ప్రజలకు కంటి పరీక్షలు నిర్వహించి కళ్లద్దాలు, మందులు, అవసరమైన వారికి ఆపరేషన్లు చేయనున్నట్లు తెలిపారు. ఈ కార ్యక్రమంలో ఆర్డీవో కిషోర్‌కుమార్, డిఎస్పీ వెంక టేశ్వరరెడ్డి, మున్సిపల్ కమీషనర్ మహేశ్వర్‌రెడ్డి, డిప్యూటీ డీఎంహెచ్‌వో డాక్టర్ నిరంజన్, కంటి వెలుగు ప్రత్యేక అధికారి రామారావునాయక్, డాక్టర్లు కళ్యాణ్ చక్రవర్తి, వీరేంద్రనాథ్, శైలజ, మార్కెట్ కమిటీ చైర్మన్ బుర్రా సుధారాణి పుల్లారెడ్డి, వెంపటి పద ్మ మధుసూదన్, చందు నాగేశ్వర రావు, రోజా రమణి, మామిడి పద్మావతి, అల్వాల అపర్ణ, కందుల చంద్ర శేఖర్, కోట మధు, ఖదీర్‌పాషా, సాధిక్, మేదర లలిత, కొల్లా లక్ష్మీప్రసన్న కోటిరెడ్డి, రాయపూడి వెంకట నారాయణ, సంపెట ఉపేందర్, మెడికల్ సిబ్బంది, క్యాంపు సూపర్‌వైజర్ కెజ్జమ్మ, ఎఎన్ ఎం రాధాకుమారి, వీరలక్ష్మి, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు. అదే విధంగా అడ్లూరు గ్రామంలో కంటి వెలుగు కార్యక్రమాన్ని ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి కవితారెడ్డి, ఎంపీడీవో విజయలక్ష్మి, ఎంపీవో నాగేశ్వరరావు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# అందత్వ రహిత తెలంగాణ సాధనే ప్రభుత్వ లక్ష్యం: ఎమ్మెల్సీ కోటిరెడ్డి

*త్రిపురారం, జనవరి 19 ప్రభాతవార్త*

కంటి సమస్యలను అధిగమించేందుకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటివెలుగు కార్యక్రమాన్ని వినియోగించుకొని అందత్వ రహిత తెలంగాణ సాధన దిశగా పయణించాలని ఎమ్మెల్సీ మంకెన కోటిరెడ్డి అన్నారు. కంటివెలుగు 2వ విడత కార్యక్రమాన్ని మండల ఽంద్రంలోని రైతువేదిక వద్ద ట్రైకార్ చైర్మన్ ఇస్లావత్ రాంచందర్‌నాయక్‌తో కలిసి గురువారం ప్రారం భించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ 18ఏళ్లు పైబడిన వారందరు వంద రోజుల పని దినాల్లో నిర్వహించే కంటివెలుగు శిబిరాల్లో ఉచితంగా నిర్వహించే కంటిపరీక్షలతో పాటు అద్దాలు పొందాలన్నారు. త్రిపురారం పిహెచ్‌సి పరిధిలో 2 కంటి వెలుగు పరీక్ష కేంద్రాల్లో 360మంది పరీక్షలు నిర్వహించగా 42 మందికి అద్దాలు అందజేయడంతో పాటు 36మంది శస్త్ర చికిత్సకు, 25మందికి అవసరమైన అద్దాలకు



ప్రతిపాదించినట్లు తెలిపారు. మండలంలోని పెద్దదేవులపల్లి, రాగడపల్లో కంటి వెలుగు 2వ విడత కార్య క్రమాన్ని ఎంపిపి అనుముల పాండమ్మ, జడ్‌పిటిసి ధనావత్ భారతి, ఎఎంసి చైర్మన్ మర్ల చంద్రారెడ్డితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి డాక్టర్ అర్.శంకర్ మాట్లాడుతూ పెద్దదేవులపల్లిలో గ్రామ పంచా యతీ, రాగడపలోని ప్రాథ మిక పాఠశాలతో పాటు మండల కేంద్రంలోని రైతువేదికలో కంటి వెలుగు కార్య క్రమానికి ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వైద్య బృందం నిర్వహించే పరీక్షల్లో కంటి సమస్యలను దృష్టికి తీసు కోవాలన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ కెసి ప్రమీల, ఎంపిడిఓ అలివేలు మంగమ్మ, వైస్‌ఎంపిపి అవిరెండ్ల మట్టయ్య, వైద్యులు సురేష్ కుమార్, ప్రియాంక, ముబాసీరొద్దీన్‌తో పాటు టీమ్ లీడర్లు తావునాయక్, లక్ష్మి నారాయణ, సర్పంచులు అనుముల శ్రీనివాస రెడ్డి, రేవూరి వెన్నెల, ఠాకూర్ బాలరాణిబాయి, నాయకులు భాస్కర్‌నాయక్, శ్రీనివాస్‌రెడ్డి, అనంతరెడ్డి, మాదా ధనలక్ష్మి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల అభివృద్దే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం : ఎమ్మెల్యే పైళ్ల

*బీబీనగర్, జనవరి 19 ప్రభాతవార్త*



గ్రామాల అభివృద్దే ప్రభుత్వ లక్ష్యమని భువనగిరి ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి అన్నారు. బీబీనగర్ గ్రామ పంచాయతీలో ఏర్పాటు చేసిన రెండో విడత కంటి వెలుగు శిభిరాన్ని ఆయన గురువారం ప్రారంభించారు. అన తంరం గ్రామంలో పర్యటిస్తూ ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఎన్‌ఆర్‌ఇజిఎస్ పథకం కింద రూ.60 లక్షలతో చేపట్టిన సిసి రోడ్డు నిర్మాణ పనులకు ఆయన శంఖుస్థాపన చేశారు. అనంతరం కొండమడుగు గ్రామంలోని పర్యటించి హెచ్‌ఎండిఎ నిధులు రూ.38.50 లక్షలతో చేపట్టిన సిసి రోడ్డు పనులను, అండర్‌గ్రౌండ్ డ్రైనేజి పనులకు శంఖు స్థాపన, ఎస్‌డిఎఫ్ నిధులతో అభివృద్ది కార్యక్రమాలను ఆయన ప్రారంభించారు. అనంతరం క్రీడా ప్రాంగణంలో విద్యార్థులతో కలిసి సరదాగా వాలీబాల్ ఆడారు. ఈ కార్యక్రమాల్లో ఆయన మాట్లాడుతూ కంటి వెలుగు ఒక అద్భుత కార్యక్రమం అన్నారు. సిఎం కేసిఆర్ నాయకత్వంలో ప్రజల ఆరోగ్య దృష్ట్యా ప్రవేశపెట్టిన కంటి వెలుగు కార్యక్రమం దేశానికే ఆదర్శంగా నిలిచిందన్నారు. రాష్ట్రం ఏర్పడిన తర్వాతనే గ్రామాల్లో మౌళిక వసతులు మెరుగుపడ్డాయన్నారు. గతంలో పరిపాలించిన ప్రభుత్వాలు గ్రామాల అభివృద్దిని విస్మరించాయన్నారు. రాష్ట్రంలో అమలు అవుతున్న పథకాలు దేశానికి ఆదర్శంగా నిలుస్తున్నాయన్నారు. ఈ కార్యక్రమాల్లో ఎంపిపి యర్కల సుధాకర్‌గౌడ్, జిల్లా స్త్రీ, శిశు సంక్షేమ స్థాయి చైర్మన్ గోళి ప్రణిత పింగల్‌రెడ్డి, మండల రైతు సమన్వయ సమితి కో-ఆర్డినేటర్ బొక్క జైపాల్ రెడ్డి, వైస్ ఎంపిపి వాకిటి గణేష్‌రెడ్డి, సింగిల్‌విండో చైర్మన్ మెట్టు శ్రీనివాస్‌రెడ్డి, బీబీనగర్ సర్పంచు మల్లగారి భాగ్యలక్ష్మీ శ్రీనివాస్‌గుప్తా, కొండమడుగు సర్పంచు కడెం లతా రాజేష్‌బాబు, మండల కో-ఆప్షన్ సభ్యులు ఎండి.అక్బర్, ఉప సర్పంచు దస్తగిరి, రంగా కృష్ణవేణి గోపాల గౌడ్, కార్యదర్శి కేతావత్ అలివేలు, వార్డు సభ్యులు తదితరులున్నారు.

# విద్య వైద్యానికి అధిక ప్రాధాన్యత

**- ఎమ్మెల్యే కిశోర్**

*తిరుమలగిరి జనవరి 19 ప్రభాతవార్త*

రాష్ట్ర ప్రభుత్వం విద్య, వైద ్యరంగానికి అధిక ప్రాధాన్యత ఇస్తుందని తుంగతుర్తి ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ అన్నారు. గురువారం మండలంలోని తొండ గ్రామంలో కంటి వెలుగు రెండవ విడత కార్యక్రమాన్ని ఆయన ప్రారం భించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 18 సంవత్సరాల నుండి 60 సంవత్సరాలు పైబడిన వారందరికీ ఎన్ని రోజులైనా ఉచితంగా వైద్యపరీక్షలు నిర్వహించి అవసరం ఉన్నవారికి శస్త్ర చికిత్సలు ప్రభుత్వం ఉచితంగా చేస్తుంద ని చెప్పారు. కరోనా వలన వైద్యరంగం వెనుకబడిందని, ప్రజలకు వైద్య సౌకర్యం కల్పించడానికి హైద్రాబాద్‌చుట్టూ నాలుగు ప్రాంతాలలో ప్రభుత్వ ఆస్పత్రులను నిరి ్మసు ్తందని చెప్పారు. అలాగే వరంగల్‌లో కూడా పెద్ద ఆస్పత్రి నిర్మాణం జరుగుతుందన్నారు. ప్రభుత్వం ప్రతి ఒక్కరి హెల్ ్త ప్రొఫైల్ తీసుకు వచ్చిందని ఆయన తెలిపారు. అదేగాకుండా పాఠశాలల అభివృద్ది కోసం మన ఊరు, మన బడి కార్యక్రమం ద్వారా సమస్యలు పరిష్కరిస్తున్నామని తె లిపారు. రైతులకు పెట్టుబడి సాయం కోసం ప్రతి కారుకు రూ.5వేల చొప్పున ఇస్తూ రైతుకు రైతు బీమా సౌకర్యం కల్పించిందని చెప్పారు. ఈ ప్రభుత్వం ప్రజల కోసమే, ప్రజలకు సంక్షేమ పథకాలు కల్పిస్తుందన్నారు. ఈ కార్యక్ర మంలో సూర్యాపేట జిల్లా అదనపు కలెక్టర్ మోహన్‌రావు, డాక్టర్ మల్లెల వందన, ఎంపిపి నెమరుగొముల స్నేహ లత, మున్సిపల్ చైర్‌పర్సన్ పోతరాజు రజిని రాజశేఖర్, జడ్‌పిటిసి దూపటి అంజలి, వైస్ చైర్మన్ రఘునందన్‌రెడ్డి, పిఏసిఎస్ చైర్మన్ పాలపు చంద్రశేఖర్, తొండ గ్రామసర్పంచ్ నెమరు గొముల వెంకట శాతవాహనరావు, తహసి ల్దార్ రమణారెడ్డి, ఎంపిడివో ఉమేష్‌చారి, సిహెచ్‌ఓ బిచు ్చనాయక్, వైద్య సిబ్బంది, ఆశావర్కర్లు తదితరులు పాల్గొ న్నారు




# దేశంలోనే ఆదర్శవంతమైన పథకం కంటి వెలుగు




*తుర్కపల్లి ప్రభాతవార్త:*

తెలంగాణ రాష్ట్రంలో సంపూర్ణ అందత్వ నిర్మూలన కోసం ముఖ్యమంత్రి కేసీఆర్ కంటి వెలుగు పథకాన్ని ప్రారంభించినట్లు దేశంలోనే ఆదర్శవంతమైన పథకమని ప్రభుత్వ విఫ్, ఆలేరు ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్‌రెడ్డి, కలెక్టర్ ప్రమేలసత్పతిలు అన్నారు. గురువారం తుర్కపల్లి మండలం ములకలపల్లి గ్రామంలో రెండో విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రాష్ట్రంలో పౌరులందరికీ కంటి పరీక్షలు, ఉచితంగా అద్దాలను, మందులను అందజేస్తారని, తీవ్రమైన వ్యాధుల నివరణపై ప్రజలకు అవగాహన కల్పిస్తారని అన్నారు. కంటి వెలుగు కార్యక్రమంలో భాగంగా కంటిచూపు సమస్యలతో బాధపడుతున్న ప్రజలకు వైద్య సేవలు అందించాలన్న ఉద్దేశంతో ప్రభుత్వం ఈ వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని అన్నారు. ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ గుణాంకాల ప్రకారం రాష్ట్రంలో 25% మంది ప్రజలు కంటి సమస్యలతో బాధ పడుతున్నారని, శుక్లాలు 43%, బాల్యం అందత్వం నాలుగు శాతం, నెలలు నిండని శిశువులకు నాలుగు శాతం, డయాబెటిస్ రేటినోపతి ఏడు శాతం, చూపు మందగించడం మూడు శాతం, నీటి కాసులు ఏడు శాతంతో బాధపడుతున్నారని, దేశంలో ఎక్కడిలేని విధంగా అనేక సంక్షేమ పథకాల్లో భాగంగా కంటి వెలుగు పథకం ఒకటని, ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకుని సంపూర్ణ అందత్వ నిర్యూలన రాష్ట్రంగా తీర్చిదిద్దాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ భూక్యా సుశీల రవీందర్‌నాయక్, జెడ్పివైస్ చైర్మన్ బిక్కు నాయక్, మండల స్పెషల్ ఆఫీసర్ జి.శ్యాంసుందర్, ఎంపీడీవో నూనె ఉమాదేవి, పిహెచ్సి డాక్టర్ సుధీర్‌రెడ్డి, సర్పంచ్ ఇమ్మడి మల్లప్ప, కంటి వెలుగు ప్రోగ్రాం ఆఫీసర్ వినోద్, పిఎసిఎస్ చైర్మన్ సింగిరెడ్డి నరసింహారెడ్డి, టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు పిన్నపురెడ్డి నరేందర్‌రెడ్డి, వైస్ ఎంపీపీ మహాదేవుని శ్రీనివాస్, ఎంపీటీసీ పలుగుల నవీన్ కుమార్, సర్పంచులు పోగుల ఆంజనేయులు, వెన్నుకుచ్చి రామ్మోహన్ శర్మ, కో ఆప్షన్ సభ్యుడు రహమత్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, పిఎసిఎస్ డైరెక్టర్లు ఆరోగ్య కేంద్రం సిబ్బంది, ప్రజాప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.